


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 10 నవంబర్ 2023 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 20

| పేజీలు 8+12 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, అశ్వయుజ మాసం బహుళ ద్వాదశి ఉ.11.21, హస్త రా.12.04 వర్జ్యం. ఉ7.20 నుంచి ఉ.8.46
రాహుకాలం ఉ.10.30 నుంచి మ.12.00 వరకు, దుర్ముహూర్తం ఉ.8.22 నుంచి 9.07 వరకు తిరిగి మ.12.06 నుంచి 12.51 వరకు

## పేదలకు 4 కోట్ల ఇళ్లు నిర్మించా

# నాకు ఇల్లు లేదు



- మీ వో టు ఢిల్లీలో మోడీకి బలం చేకూరుస్తుంది
- ప్రతి ఒక్కరి వోటుకు 'త్రిశక్తి' బలం ఉంది
- బీజేపీ ప్రభుత్వం రూ. 2.75 కోట్ల ప్రజల సొమ్మును ఆదా చేసింది
- మధ్య ప్రదేశ్ సత్నాలో మోడీ ప్రచారం

మధ్య ప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పాటుకు భారతీయ జనతా పార్టీ (బిజెపి)కి దోహదం చేసేందుకు రాష్ట్రంలో ప్రతి ఒక్కరి వోటుకు 'త్రిశక్తి' బలం ఉందని, అది కేంద్రంలో ప్రధానిని శక్తిమంతం చేస్తుందని, రాష్ట్రంలో అధికారంలోకి రాకుండా 'అవినీతి' కాంగ్రెస్ అడ్డుకుంటుందని ప్రధాని నరేంద్ర మోడీ గురువారం అన్నారు. ఎన్నికల నేపథ్యంలో సత్నాలో ఒక ర్యాలీలో మోడీ ప్రసంగిస్తూ, నిరుపేదల కోసం తన ప్రభుత్వం నాలుగు కోట్ల పక్కా ఇళ్లు నిర్మించిందని, కానీ, 'నా కోసం కనీసం ఒక్క ఇంటినీ నిర్మించలేదు' అని వెల్లడించారు.

6లో



6లో

# కెసిఆర్ అప్పు రూ.17.27 కోట్లు

- కుటుంబ ఋణం 7.23 కోట్లు
- సొంత కారు, బైక్ లేదని పేర్కొన్న ముఖ్యమంత్రి
- రిటర్నింగ్ అధికారికి ఎన్నికల అఫిడవిట్ సమర్పణ
- సెంటు భూమి కూడా లేదంటూ స్పష్టీకరణ
- కుటుంబ ఆస్తిగా 62 ఎకరాలు ఉందంటూ పేర్కొన్న సీఎం

## కాంగ్రెస్ ,బిజెపి దొందూ దొందే

### ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు గర్జన

7లో

- ఆ పార్టీలను బంగాళాఖాతంలో పడేయాలి
- ధరణి పథకంపై కాంగ్రెస్ దొంగ మాటలు
- ఢిల్లీ పార్టీలు మనకొద్దు
- అసలు సిసలైన తెలంగాణ పార్టీ బిఆర్ఎస్
- కామారెడ్డిలో విజయభేరి మోగిద్దాం
- ఆ రెండు పార్టీల కపట వాగ్దానాలను నమ్మకండి
- ఓటు వేసే ముందు ఆలోచించండి
- ఉద్యమ సమయంలో కాంగ్రెస్ వాళ్లు కన్న తిప్పలు పెట్టిండ్రు
- అది తెలంగాణ ద్రోహుల పార్టీ
- ఢిల్లీ పార్టీలు మనకొద్దు
- గట్టిగా బుద్ది చెప్పాలంటూ పిలుపు
- 50 లక్షల నగదుతో దొరికిండో, వాడు నాపై పోటీ చేస్తాడట చిత్తుగా ఓడించండి



## నాలుగు దశాబ్దాల సెంటిమెంట్

- గజ్వేల్, కామారెడ్డిలలో కేసీఆర్ నామినేషన్లు
- కోనాయిపల్లి వేంకటేశ్వరాలయంలో సీఎం కేసీఆర్ శనివారం ప్రత్యేక పూజలు
- రెండు నామినేషన్ పత్రాలపై అక్కడే సంతకాలు
- అపజయమెరుగని నేత
- కామారెడ్డిలో మొదటిసారి, గజ్వేల్‌లో మూడో సారి పోటీ

3లో



3లో

## మంత్రి హరీష్‌రావు నామినేషన్

- రెండు సెట్ల పత్రాలు దాఖలు
- సిద్దిపేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు
- స్వామివారి సన్నిధిలో నామినేషన్ పత్రాలపై సంతకాలు
- 2014లో అసెంబ్లీ ఎన్నికల్లో 93,328 ఓట్ల మెజారిటీ
- 2018 ఎన్నికల్లో 1,18,699 మెజారిటీతో విజయం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# అభివృద్ధి పరుగులు



2లో

- రూ. 64.54 కోట్లతో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- పులివెందుల మునిసిపాలిటీ పరిధిలో రూ. 39.54 కోట్లతో అభివృద్ధి పనులు
- రూ. 60 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న శ్రీ స్వామి నారాయణ గురుకుల పాఠశాలకు శంకుస్థాపన
- అగ్రికల్చర్, హార్టికల్చర్ ల్యాబ్‌తో పాటు స్టేట్ ఆఫ్ ఆర్ట్ సెంట్రల్ ల్యాబొరేటరీ ప్రారంభం
- నూతనంగా తీర్చిదిద్దిన శిల్పారామం ప్రారంభించిన సీఎం జగన్

అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనంగా తీర్చిదిద్దిన పులివెందుల పట్టణాన్ని దేశానికే ఆదర్శనీయమని సగర్వంగా తెలువుకుంటున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా గురువారం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మొదటి రోజు పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో రూ. 64.54 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పులివెందులలో స్వామి నారాయణ్ గురుకుల పాఠశాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. సీఎం జగన్కు విద్యార్థులు, స్వామి నారాయణ్ సంస్థ ప్రతినిధులు శాస్త్రోక్తంగా స్వాగతం పలికారు. అంతర్జాతీయ పాఠశాల ఏర్పాటుకు 12 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. రూ.60 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణాన్ని స్వామి నారాయణ్ సంస్థ చేపట్టింది. పులివెందుల సమీపంలోని ఏపీ కార్ల్ వద్ద స్వామి నారాయణ్ గురుకుల పాఠశాల ఏర్పాటవుతోంది.

## జనంలో ఉండే ఎమ్మెల్యే కావాలా? జైలుకు పోయే దొంగ కావాలా?



6లో

- కొడంగల్‌లో మంత్రి కేటీఆర్
- ముచ్చటగా మూడోసారి కూడా కేసీఆరే సీఎం
- రేవంత్‌రెడ్డి పైసలను నమ్ముకున్నడు
- రేవంత్‌కి డబ్బులు ఎక్కువై బాగా బలిసికొట్టుకుంటుండు

## అంతా ఇంతే!



అప్పు తీర్చాల్సివస్తే ఫాంహౌస్ అమ్ముతారా సార్

## స్కిల్ కేసులో క్యాష్‌పై దీపావళి తరువాతే తీర్పు

2లో

- సుప్రీం కోర్టు వెల్లడి
- ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబుకు స్వల్ప ఊరట
- అప్పటి వరకు చంద్రబాబును అరెస్ట్ చేయవద్దన్న సుప్రీం కోర్టు
- ఏపీ ఫైబర్ నెట్ కేసులో బెయిల్ పిటిషన్
- 30కి వాయిదావేసిన సుప్రీం కోర్టు



# దొరల గడీలను బద్దలు కొడతాం



3లో

- 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపించాలి
- లేకపోతే వరంగల్ ఏకాశిలా పార్కు వద్ద ముక్కు నేలకు రాస్తావా?
- కేసీఆర్‌కు సవాల్ విసిరిన రేవంత్ రెడ్డి



2లో

## వైసీపీవి ఫేక్ ఎత్తుగడలు.. అప్రమత్తంగా ఉండండి

ఊరికో ప్యాలెస్ ఉన్న అవినీతి అనకొండ, పెత్తందారుడు జగన్ : నారా లోకేశ్



# తెలంగాణలో టీడీపీని ఎందుకు మూసేశారు?

కృష్ణా జిల్లా, సూర్య బ్యూరో ప్రతినిధి : చంద్రబాబు జాతీయ అధ్యక్షుడు కాదని, ఒక జాతికి మాత్రమే అధ్యక్షుడు అంటూ మంత్రి జోగి రమేష్ ఎద్దేవా చేశారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు జాతీయ అధ్యక్షుడు అయితే తెలంగాణలో పార్టీని ఎందుకు మూసేశారు?. అందుకే చంద్రబాబు వాళ్ల జాతికి మాత్రమే అధ్యక్షుడు. చంద్రబాబు అరెస్ట్ తర్వాత ఎవరూ బయటకు రాలేదు. వాళ్ల జాతి తప్ప మరెవరూ బయటికి రాలేదని దుయ్యబట్టారు. జగనన్న ఈ రాష్ట్రానికి ఎందుకు ముఖ్యమంత్రిగా కొనసాగాలనే కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించుకుంటున్నాం. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రానికి ఉండటం చారిత్రాత్మకమైన విషయం.
ముక్త కంఠంతో ఈ రాష్ట్ర ప్రజలంతా కోరుకుంటున్నారని మంత్రి చెప్పారు. సీఎం జగన్ పాలన మాకు కావాలి. మా పిల్లల భవిష్యత్తుకు కావాలి. మా కుటుంబ ఆర్థిక స్థితిగతులు ఎదగడానికి కావాలి. మా ఆరోగ్య పరిరక్షణకు ఔషధంలా పనిచేస్తున్న జగనన్న మాకు కావాలి. రాష్ట్రంలో ఐదు కోట్ల మంది గడపలకు బటన్ నొక్కి డబ్బులు పంపించారు. ఆ డబ్బుతో మా కుటుంబాలు సంతోషంగా ఆర్థికంగా బాగున్నాయని ప్రతి అక్క, చెల్లి అంటున్నారు. 14 ఏళ్లలో చంద్రబాబు చేయలేనిది సీఎం జగన్ నాలుగున్నరేళ్లలో చేసి చూపించారని జోగి రమేష్ పేర్కొన్నారు.

# పులివెందులలో అభివృద్ధి పరుగులు

**● రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ● రూ. 64.54 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు ● పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో రూ.39.54 కోట్లతో అభివృద్ధి చేసిన పలు నిర్మాణాలకు ప్రారంభోత్సవాలు ● రూ. 60 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న శ్రీ స్వామి నారాయణ గురుకుల పాఠశాలకు శంఖుస్థాపన ● అగ్రికల్చర్, హార్టికల్చర్ ల్యాబ్‌తో పాటు స్టేట్ ఆఫ్ ఆర్ట్ సెంట్రల్ ల్యాబొరేటరీ పారంభం ● నూతనంగా తీర్చిదిద్దిన శిల్పారామం ప్రారంభించిన సీఎం జగన్**



పులివెందుల నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : అభివృఎద్ధికి నిలువెత్తు నిదర్శనంగా తీర్చిదిద్దిన పులివెందుల పట్టణాన్ని దేశానికే ఆదర్శనీయమని సగర్వంగా తెలుపుకుంటున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా గురువారం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మొదటి రోజు పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో రూ. 64.54 కోట్లతో పలు అభివృఎద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. దేశంలో అత్యంత ప్రాచుర్యం కలిగిన శ్రీ స్వామినారాయణ అంతర్జాతీయ గురు కుల విద్యాపీఠానికి ఏర్పాటుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భూమి పూజ చేశారు. స్థానిక పులివెందుల పట్టణంలోని ఏపీ కార్లు వద్ద ఎదురుగా ఉన్న 12 ఎకరాల్లో రూ 60 కోట్ల వ్యయంతో శ్రీ స్వామి నారాయణ గురుకుల విద్యాపీఠాన్ని నిర్మించనున్నారు. తొలి విడతలో రూ 26 కోట్లు ఖర్చు చేయనున్నారు. 2025 సం నుంచి అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయని సంస్థ యాజమాన్యం తెలిపింది. జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం పులివెందులలోని పలు అభివృఎద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీ నారాయణస్వామి అంతర్జాతీయ గురుకుల విద్యాపీఠానికి సంబంధించిన స్వామీజీలతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం హైదరాబాదు, జడ్చర్ల నుంచి వచ్చిన గురుకుల పీఠానికి చెందిన విద్యార్థులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంట జిల్లా ఇన్చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష, కడప ఎంపీ అవినాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయరామరాజు జెసి గణేష్ కుమార్, పులివెందుల ఆర్డీవో వెంకటేశం, పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మనోహర్, గురుకుల పాఠశాల స్వామీజీలు, సర్వ శిక్ష అభియాన్ ప్రభాకర్ రెడ్డి, స్టెప్ సీఈవో సాయి గ్రేస్,రైల్వే కొండాపురం ఎంఆర్వో శోభన్ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**పులివెందులలో సీఎం జగన్ పర్యటన**

పులివెందులలో స్వామి నారాయణ్ గురుకుల పాఠశాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. సీఎం జగన్కు విద్యార్థులు, స్వామి నారాయణ్ సంస్థ ప్రతినిధులు శాస్త్రోక్తంగా స్వాగతం పలికారు. అంతర్జాతీయ పాఠశాల ఏర్పాటుకు 12 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. రూ.60 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణాన్ని స్వామి నారాయణ్ సంస్థ చేపట్టింది. పులివెందుల సమీపంలోని ఏపీ కార్ల్ వద్ద స్వామి నారాయణ్ గురుకుల పాఠశాల ఏర్పాటవుతోంది. అలాగే పులివెందులలోని ఆదిత్యా బిర్లా యూనిట్ కు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేరుకొని యూనిట్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అగ్రికల్చర్, హార్టికల్చర్ ల్యాబ్ తో పాటు స్టేట్ ఆఫ్ ఆర్ట్ సెంట్రల్ ల్యాబొరేటరీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. వివాహ వేడుకకు హాజరైన సీఎం : శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానం కుమారుడి వివాహ వేడుకకు సీఎం జగన్ మోహన్ రెడ్డి హాజరయ్యారు. నూతన దంపతులను ఆశీర్వాదించారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో మాజీ ఎంపీపీ గౌస్ మహ్మద్ రఫీ కుటుంబ సభ్యుల వివాహ వేడుకకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హాజరయ్యారు. రాజధాని ఫంక్షన్ హాల్లో జరిగిన వేడుకలో వరుడు మహ్మద్ నిహాజ్, వధువు నూర్ ఈ చ్ఛిలను ముఖ్యమంత్రి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, రాయచోటి ముస్లిం మత పెద్దలను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కలిశారు. సాయంత్రం పాలెడ్డి ఫంక్షన్ హాలు సమీపంలో సీవీ సుబ్బారెడ్డి గృఎహానికి చేరుకుని పరామర్శించారు. అనంతరం భాకరావురం నుంచి ఇడుపులపాయకు పయనమై ఇడుపులపాయలో ప్రజాప్రతినిధులతో కాసేపు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముచ్చటించారు. అనంతరం ఎస్టేట్లోని గెస్ట్ హౌస్కు చేరుకుని రాత్ర అక్కడే బస చేసారు.

## వైసీపీవి ఫేక్ ఎత్తుగడలు.. అప్రమత్తంగా ఉండండి

**టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్**



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : కుల, మత, ప్రాంత విద్వేషాలు రెచ్చగొడుతూ పైశాచిక ఆనందం పొందే సైకో జగన్ కిరాయి మనుషులు టీడీపీ అధినేత చంద్రబాబు పేరుతో ఒక ఫేక్ లెటర్ వదిలారని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. ప్రజా విశ్వాసం కోల్పోయిన వైసీపీ ఫేక్ ఎత్తుగడల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. మరోవైపు ఒక్క యూనిట్ కూడా వాడని ఇంటికి రూ.295 కరెంట్ బిల్లు బాదిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే చెల్లిందని లోకేశ్ ధ్వజమెత్తారు. సొంత పేపర్, ఛానెల్, సిమెంట్, విద్యుత్ కంపెనీలు, ఊరికో ప్యాలెస్ ఉన్న అవినీతి అనకొండ, పెత్తందారుడు జగన్. పేదలకు రూపాయి స్కీమ్ ఇచ్చి వెయ్యి రూపాయలు దోచే స్కామ్ చేస్తున్నారని దుయ్యబట్టారు. జనాన్ని క్యాన్సర్ గడ్డలా జగన్ పట్టి పీడిస్తున్నారని మండిపడ్డారు.

## గడపగడపకూ వైసీపీ అన్నారు.. అవమానంతో వెనుదిరిగారు

**టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : నిన్నటి వరకు మా నమ్మకం నువ్వే జగన్ అని అన్న ప్రజలు ఇవాళ నిన్ను నమ్మం జగన్ అని ప్రజలు అంటున్నారని టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు సీఎం జగన్కు ట్విటర్ వేదికగా గంటా శ్రీనివాసరావు 20 ప్రశ్నలతో కూడిన బహిరంగ లేఖ రాశారు. గడపగడపకూ వైసీపీ అన్నారు. గడపగడపలో అవమానంతో వెనుదిరిగారు. ఇప్పుడు వై ఏపీ నీడ్స్ జగన్ అనే కొత్త పల్లవి అందుకొన్నారు. ప్రజలు ఏపీ హేట్స్ జగన్ అనే స్వరం అందుకున్నారు. వద్దు వద్దు ఈ జగన్.. మళ్లీ మాకొద్దు ఈ జగన్..అనే నినాదంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రాన్ని మీ మూర్ఖపు పాలనతో అధోగతిపాలు చేసి అగమ్యగోచరంలోకి నెట్టేసినందుకా..ఈ రాష్ట్రానికి మీరు అవసరం.? నవరత్నాలు నవమోసాలుగా చేసి ఏ ఒక్క రత్నాన్ని కూడా సక్రమంగా అమలు చేయనందుకా ఈ రాష్ట్రానికి మీరు అవసరం? ఈ 20 ప్రశ్నలకు జగన్ రెడ్డి, మంత్రులు, సలహాదారులు మీలో ఎవరైనా సమాధానం చెప్పగలరా? అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

## ప్రయోగశాలగా విద్యాశాఖ.. అందుకు ఉదాహరణే జీవో 282

**మాజీ మంత్రి జవహర్**

అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : విద్యాశాఖ ప్రయోగశాలగా మారిందని, జీవో నంబర్ 282 దానికి ఉదాహరణ అని మాజీ మంత్రి జవహర్ వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ ఒకసారి మినహాయింపు పేరుతో అడ్డదారులు ఏర్పాటు చేశారని విమర్శించారు. అవగాహన లేని అధికారులతో విద్యాశాఖను నింపాలనుకుంటున్నారని మండిపడ్డారు. డీఈఓ, డీడీ పోస్టు నింపటానికి ప్రమోషన్ పద్ధతి ఉందన్నారు. ఈ జీవోలో సడలింపులే ఎక్కువ అని, రిజర్వేషన్ తుంగలో తొక్కి అన్యాయం చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. అర్హులు లేనపుడు క్యారీఫార్వర్డ్ కావల్సిన పోస్టు ఎలా భర్తీ చేస్తారని ప్రశ్నించారు. పాఠశాలలో ఒక్కరోజు పని చేయని వారితో ఏ విధంగా పాఠశాలలపై పెత్తనం చేయిస్తారని నిలదీశారు. సర్వీస్ రూల్స్ లేవని అడ్డదారులు వెతుకుతున్నారన్నారు. ఇప్పటికే పాఠశాల విద్య ప్రయోగాల పేరుతో పాడైందని, ఈ జీవో పాఠశాలలపై పెత్తనం చేసే ప్రయత్నమేనని జవహర్ విరుచుకుపడ్డారు.

# స్కిల్ కేసులో క్వాష్‌పై దీపావళి తరువాతే తీర్పు

**● సుప్రీం కోర్టు వెల్లడి ● ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబుకు స్వల్ప ఊరట ● అప్పటి వరకు చంద్రబాబును అరెస్ట్ చేయవద్దన్న సుప్రీం కోర్టు ● ఏపీ ఫైబర్ నెట్ కేసులో బెయిల్ పిటిషన్ ● 30కి వాయిదావేసిన సుప్రీం కోర్టు**



న్యూఢిల్లీ : ఆంధ్ర ప్రదేశ్ ఫైబర్ నెట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ (టీడీపీ) అధినేత నారా చంద్రబాబు నాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టులో గురువారం విచారణ జరిగింది. జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేదిలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణను ఈ నెల 30కి వాయిదా వేసింది. ఫైబర్ నెట్ కేసులో ఈ నెల 30 వరకు చంద్రబాబుకు అరెస్ట్ చేయవద్దని బెంచ్ మఆదేశించింది. అదే విధంగా స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో క్వాష్ పిటిషన్‌పై తీర్పును దీపావళి సెలవుల తరువాత వెలువరిస్తామని ధర్మాసనం తెలిపింది. ఆరోగ్య కారణాలతో చంద్రబాబు ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై ఉన్నారని ఆయన తరపు లాయర్‌లు కోర్టుకు తెలిపారు. ఏపీ సీఐడీ పోలీసులు తనపై నమోదు చేసిన ఫైబర్‌నెట్ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ చంద్రబాబు ఎస్ఎల్‌పీ దాఖలు చేశారు. తన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించడాన్ని సవాలు చేస్తూ గత నెల 12న చంద్రబాబు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ కేసు అక్టోబరు 13, 17, 20 తేదీల్లో ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. అయితే, అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17-ఏ కింద గవర్నర్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండా తనపై కేసులు నమోదు చేయడాన్ని కొట్టేయాలనే అభ్యర్థనతో చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్ దీని కంటే ముందే విచారణలో ఉంది.
అయితే, ఆ కేసులో తీర్పు వెలువడిన తరువాత ఫైబర్ నెట్ కేసులో బెయిల్ పిటిషన్‌ను విచారణకు స్వీకరిస్తామని చెప్పి గత నెల 20న సుప్రీం వాయిదా వేసింది. సెక్షన్17-ఏ కేసులో తీర్పు ఈ నెల 7 లోపు వెలువరిస్తామని సూచించి ముందస్తు బెయిల్ కేసు విచారణను 9కి వాయిదా వేసింది ధర్మాసనం. 17-ఏ కేసులో తీర్పు వెలువరించేంత వరకు ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబును అరెస్టు చేయడం గాని, ట్రయల్ కోర్టు ముందు హాజరు పరచడం గాని చేయవద్దని ధర్మాసనం ఆదేశించింది. దీనికి ఏపీ ప్రభుత్వం అంగీకరించింది. అయితే, ధర్మాసనం గతంలో చెప్పినట్లు 17-ఏ కేసులో ఇప్పటి వరకు తీర్పు వెల్లడించలేదు. గురువారం జరిగిన విచారణలో దీపావళి సెలవుల తరువాత తీర్పు వెల్లడిస్తామని జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేదిలతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఫైబర్ నెట్ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది. చంద్రబాబు మధ్యంతర బెయిల్‌పై ఉన్నారు. అనారోగ్య కారణాలతో ఏపీ హైకోర్టు ఈ నెల 28 వరకు బెయిల్ మంజూరు చేసింది. చంద్రబాబుకు హైదరాబాద్ ఏఐజీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. రెండు రోజుల క్రితం ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రిలో కంటికి ఆపరేషన్ కూడా పూర్తి అయింది.

## అందుకే మళ్లీ సీఎంగా వైఎస్ జగనే కావాలి

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు**



పశ్చిమగోదావరి, సూర్య బ్యూరో ప్రతినిధి : సీఎం జగన్ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నారని, అందుకే మళ్లీ సీఎంగా వైఎస్ జగనే కావాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకులో గురువారం ఆయన వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమంలో మాట్లాడుతూ, చంద్రబాబు హయాంలో 17వ స్థానంలో ఉన్న విద్యా వ్యవస్థ.. సీఎం జగన్ పాలనలో 3వ స్థానంలో ఉందని పేర్కొన్నారు. అవినీతి లేని పాలన సీఎం జగన్ అందిస్తున్నారు. కుల,మత, ప్రాంతాలకు అతీతంగా పాలన అందిస్తున్నందుకు మళ్లీ సీఎంగా జగన్ కావాలి. కరోనా కష్టకాలంలో అన్ని రాష్ట్రాలకన్నా మిన్నగా అందరికి మేలు చేశారు. జీడీపీ వృఎద్ధి రేటులో ఏపీని భారతదేశంలోనే నంబర్వన్గా నిలబెట్టారు. గతంలోలా మళ్లీ జన్మభూమి కమిటీలు వచ్చి ప్రజలను దోచుకు తినకుండా ఉండాలంటే మళ్లీ సీఎంగా జగనే కావాలని మంత్రి కారుమూరి పేర్కొన్నారు.

# రెండు పార్టీలు కలిసే ముందుకు

**● టీడీపీ-జనసేన కలిసి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాలు ● రాష్టానికి పట్టిన శని జగన్‌ను వదలించడమే మా మొదటి టార్గెట్ ● 14, 15, 16వ తేదీల్లో నియోజకవర్గాల్లో టీడీపీ-జనసేన ఆత్మీయ సమావేశాలు ● ఈనెల 13న మేనిఫెస్టో కమిటీ సమావేశం ● రాష్ట్రంలో నెలకొన్న కరువుపై త్వరలో ప్రజాక్షేత్రంలోకి ● ఇకనుండి సమన్వయ సమావేశాలు టీడీపీ-జనసేన కార్యాలయాల్లోనే ● టిడిపి-జనసేన జెంసి సమావేశ వివరాలను వెల్లడించిన అచ్చెన్నాయుడు**



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో నియోజకవర్గాల వారీగా ప్రణాళికల తయారీకి నిర్ణయం తీసుకున్నామని టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తెలిపారు. ఉమ్మడిగా పూర్తి స్థాయి మేనిఫెస్టో రూపకల్పనే ప్రధాన ఎజెండాగా విజయవాడలో తెదేపా-జనసేన సమన్వయ కమిటీ రెండోసారి సమావేశమైంది. మేనిఫెస్టో ప్రకటన లోపు ఉమ్మడి కార్యాచరణ దిశగా ప్రజల్లోకి ఐక్యంగా వెళ్లేందుకు ఓ కరపత్రం రూపొందించే అంశంపైనా సమావేశంలో నేతలు చర్చించారు. సమావేశం అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో అచ్చెన్నాయుడు మాట్లాడారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో మూడు రోజుల చొప్పున టీడీపీ - జనసేన ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తాం. నియోజకవర్గాల వారీగా ప్రణాళికల తయారీకి నిర్ణయం తీసుకున్నాం. ఏ నియోజకవర్గంలో ఎప్పుడనేది ఒకట్రెండు రోజుల్లో వెల్లడిస్తాం. ఇప్పటికే భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో ఇంటింటికీ వెళ్తున్నాం. పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్ ఇచ్చిన ఐదారు పాయింట్లను కూడా పరిగణనలోకి తీసుకుంటాం. వాటిని భవిష్యత్తుకు గ్యారంటీలో కలుపుతాం. రెండు పార్టీలు కలిసి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని చేయాలనుకున్నాం. పార్టీకి ముగ్గురు చొప్పున మేనిఫెస్టో కమిటీ ఏర్పాటు చేస్తాం. తెదేపా నుంచి యనమల నాయకత్వంలో ముగ్గురు సభ్యులు ఉంటారు. త్వరలోనే నాదెండ్ల మనోహర్ కూడా ముగ్గురి పేర్లను ప్రకటిస్తారు. నవంబరు 13న మొదటి సమావేశం ఏర్పాటు చేసి చర్చించుకుంటాం. 17 నుంచి టీడీపీ-జనసేన కలిసి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాల్లో పాల్గొంటాయని అచ్చెన్నాయుడు వివరించారు.

**14, 15, 16 తేదీల్లో టీడీపీ-జనసేన ఆత్మీయ సమావేశాలు :**
రాష్ట్రానికి పట్టిన శని జగన్మోహన్ రెడ్డిని వదిలించడమే టీడీపీ-జనసేన మొదటి టార్గెట్ అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. 14, 15, 16 తేదీల్లో అన్ని నియోజకవర్గాల్లో టీడీపీ-జనసేన ఆత్మీయ సమావేశాలు ఉంటాయని, ఏయే తేదీల్లో ఏ నియోజకవర్గాల్లో సమావేశాలు పెట్టాలో త్వరలోనే తెలియజేస్తామని చెప్పారు. విజయవాడలోని నోవాటెల్ లో టీడీపీ జనసేన సమన్వయ కమిటీ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ తో పాటు ఇరుపార్టీల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం భేటీ వివరాలను నారా లోకేష్, జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుల సమక్షంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు మీడియాకు వివరించారు.
ఈనెల 13న టీడీపీ-జనసేన మేనిఫెస్టో కమిటీ సమావేశం ఉంటుందన్నారు. జనసేన ఇచ్చిన ఐదారు అంశాలను చేర్చి 17 నుండి టీడీపీ-జనసేన కలసి ఉమ్మడిగా భవిష్యత్ గ్యారంటీ ప్రచారం నిర్వహిస్తాయని తెలిపారు. గత నెల 23న టీడీపీ - జనసేన సమన్వయ సమావేశం రాజమహేంద్రవరంలో నిర్వహించాం..ఇది రెండో సమావేశం. దాదాపు మూడు గంటలపాటు అన్ని విషయాలపై చర్చించాం. హోటల్ లో జరిగే చివరి సమావేశం ఇదే. ఇక నుండి ప్రతి 15 రోజులకొక సమావేశం జరుగుతుంది. వచ్చే సమావేశాన్ని జనసేన కార్యాలయంలో, తర్వాత టీడీపీ కార్యాలయంలో నిర్వహిస్తాం. మొదటి నిర్ణయం రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు టీడీపీ - జనసేన కలిసి పనిచేయాలని నిర్ణయించాం. చంద్రబాబునాయుడుకు పూర్తిస్థాయి బెయిల్ వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే బహిరంగసభల్లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి ప్రసంగిస్తారు. రెండు పార్టీల్లోని అన్ని అనుబంధ విభాగాలు కలిసి ఎక్కడున్నా కలిసి పనిచేస్తాయి. ఉమ్మడి జిల్లాను యూనిట్ గా తీసుకుని ఇటీవల సమావేశాలు నిర్వహించాం. ఇప్పటికే భవిష్యత్ గ్యారంటీ పేరుతో టీడీపీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ మేనిఫెస్టోలో చేర్చాలని కొన్ని అంశాలను ఇచ్చారు..వీటిని కూడా భవిష్యత్ గ్యారంటీలో చేర్చుతాం. రెండు పార్టీల నుండి ముగ్గరు చొప్పున తీసుకుని మేనిఫెస్టో కమిటీని ఏర్పాటు చేస్తాం. టీడీపీ నుండి యనమల రామకృఎష్ణుడు నాయకత్వంలో ముగ్గురు సభ్యులు ఉంటారు. రెండు పార్టీల మేనిఫెస్టో కమిటీలు ఈ నెల 13న మొదటి సమావేశమవుతాయి. 17 నుండి టీడీపీ జనసేన భవిష్యత్ గ్యారంటీ ద్వారా ప్రతి ఇంటికీ వెళ్తాయి. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు చాలా ఉన్నాయి. ఏపీ చరిత్రలో ఏనాడూ రాని కరువు వచ్చింది. వర్షపాతం తక్కువగా ఉండటం వల్ల తీవ్రమైన కరువు వచ్చింది. కానీ జగన్ మాత్రం కరువు లేదు, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదని చెప్తున్నారు. దీనిపై ఉమ్మడి కార్యాచరణ రూపొందించి, రైతులు పక్షాణ గట్టిగా పోరాడతాం. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి పరిహారం అందేవరకూ రెండు పార్టీలు పోరాడతాయి. బీమాను ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. బీమా కంపెనీలకు డబ్బులు కట్టకపోవడంతో రైతులకు బీమా రాలేదు. అందువల్ల ప్రభుత్వమే బీమా పరిహారం అందించాలి. రాష్ట్రంలో రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీసుతున్నారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలు, నిత్యవసర సరుకుల ధరలు, ఇసుకలో అక్రమాలను గుర్తించాం. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సంక్షేమాన్ని ఇవ్వడం లేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలపై దమనకాండ సాగుతోంది. చెప్పడానికి వీలులేని విధంగా పరిస్థితుల్లో దాడులు చేస్తున్నారు. అన్ని వర్గాలను చైతన్యం చేసేందుకు సమావేశాలు నిర్వహిస్తాం. ఇందులో మొదటగా బీసీ రౌండ్ టేబుల్ సమావేశాలు పార్లమెంట్ వారీగా నిర్వహిస్తాం. ఈ సమావేశంల పార్టీల సమావేశంలా కాకుండా బీసీ సంఘాలు, సంఘాల పెద్దలను పిలిచి సమస్యలపై చర్చించాలని నిర్ణయం తీసుకున్నాం. ఓటర్ లిస్టులో ఇబ్బందులు ఉన్నాయి. దీనిపైనా రెండు పార్టీలు కలసి పని చేస్తాయి.గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు టీడీపీ- జనసేన శ్రేణులపై పెట్టిన అక్రమ కేసులపై త్వరలో న్యాయ పోరాటం చేస్తాం. కేసుల వివరాలన్నీ సేకరించి న్యాయస్థానాల్లో ప్రభుత్వంపై న్యాయ పోరాటం చేస్తాం.
స్థానిక సంస్థలు దేశానికే పట్టుకొమ్మలు. కానీ వాటిని నిర్వీర్యం చేశారు. పంచాయతీలకు కేంద్రం ఇచ్చిన వేల కోట్ల నిధులను దోపిడీ దొంగల్లా మారి తినేస్తున్నారు. దానిపైనా మా పోరాటం ఉంటుంది. స్థానిక సంస్థలను ఏ విధంగా బలోపేతం చేయాలో కూడా నిర్ణయం తీసుకుని ముందుకు వెళ్తాం. దిశా యాప్ ఒక బోగస్ యాప్. సీఎంగా ఉండి జగన్ గుడ్డిగా అబద్దాలు చెప్తున్నారు. దిశ చట్టం లేకుండానే యాప్ పెట్టి బలవంతంగా పీకమీద కత్తి పెట్టియాప్ డౌన్లోడ్ చేసుకోవాలని ఒత్తిడి తెస్తున్నారు. లోకేష్ యువగళం పాదయాత్రలో యువత నుండి బాగా స్పందన వచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చాక యువత నిర్వీర్యమైంది. నాలుగున్నరేళ్లుగా ఉద్యోగాలు లేక, నోటిఫికేషన్లు లేక యవత అల్లాడిపోతోంది..దీనిపైనా త్వరలో కార్యక్రమం నిర్వహిస్తాం. ప్రజా సమస్యలపై ఇక కలిసే పోరాటం చేస్తాం. ఎటువంటి చిన్న సమస్యా లేకుండా రెండు పార్టీలు ముందుకు వెళ్తాయి. 18, 19 తేదీల్లో రోడ్ల దుస్థితిపై క్షేత్రస్థాయిలో ఆందోళన చేపడతాం. మేనిఫెస్టో కమిటీ సమావేశమై ఏయే అంశాలు చేర్చాలో నిర్ణయించి, తర్వాత ఉమ్మడి మేనిఫెస్టోతో ముందుకెళ్తాం.
రాష్ట్రానికి పట్టిన శని జగన్ ను వదిలించడమే టీడీపీ-జనసేన తొలి టార్గెట్. ఈ సమావేశంలో సీట్ల కేటాయింపుపై ఎటువంటి చర్చ జరగలేదు. ఇక నుండి ఏ కార్యక్రమం జరిగినా టీడీపీ-జనసేన కలిసే వెళ్తాయని అచ్చెన్నాయుడు వివరించారు.

# జననేతకే మళ్లీ జనం పట్టం

**అనకాపల్లిలో వైఎస్సార్సీపీ నేతలు**



అనకాపల్లి, సూర్య బ్యూరో ప్రతినిధి : గత ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలకు ఎలాంటి ప్రాధాన్యం లేదని, సీఎం జగన్ పాలనలో ఆయా వర్గాలకు పెద్ద పీట వేశారని వైఎస్సార్సీపీ కీలక నేతలు అన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా గురువారం అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో బహిరంగ సభలో ప్రసంగించారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ వైఎస్సార్సీపీ సామాజిక చైతన్యయాత్ర సభలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. మళ్ళీ వైఎస్ జగన్ను ముఖ్యమంత్రిని చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. దివంగత నేత వైఎస్ పేదల కోసం రెండు అడుగులు ముందుకు వేస్తే వైఎస్ జగన్ పది అడుగులు ముందుకు వేశారు. టీడీపీ పాలనలో బడుగు బలహీనవర్గాలకు ఎలాంటి గుర్తింపు లేదు. సీఎం జగన్ పాలనలో మాత్రం బడుగు బలహీవర్గాలకు పెద్ద పీట వేశారన్నారు. ఎంపీ సత్యవతి మాట్లాడుతూ బడుగు బలహీవర్గాలకు సుమారు లక్ష 50 కోట్ల రూపాయల్ని వాళ్ల వాళ్ల ఖాతాల్లో నేరుగా జమ చేసింది ఈ ప్రభుత్వం. సీఎం జగన్ విజనరీ నాయకుడు. సచివాలయం, వలంటీర్ వ్యవస్థల ద్వారా నాలుగు లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చారు. 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా పేదవాళ్ల జీవితాలకు అండగా నిలిచారు. తండ్రి బాటలోనే పయనిస్తూ పాలన చేస్తున్నారు. ప్రజల హృఎదయాల్లో సీఎం జగన్ ఉన్నారు. భారీగా జనం హాజరు కాగా డిప్యూటీ సీఎంలు బూడి ముత్యాల నాయుడు, రాజన్న దొర, మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఎంపీ సత్యవతి, జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఎమ్మెల్యేలు ధర్మ శ్రీ, అదీప్ రాజు, ఉమా శంకర్ గణేష్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఘన స్వాగతం



కడప నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం ఉదయం కడప విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి ఘన స్వాగతం లభించింది. ఈ నెల 9,10 తేదీలలో రాయచోటి, పులివెందుల, ఇడుపులపాయ లలో పలు కార్యక్రమాల్లో పాల్గొనే నిమిత్తం గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో బయలు దేరిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉదయం 11:20 గంటలకు కడప విమానాశ్రయం చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, జిల్లా ఇన్చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, డిఐజి యస్. సెంథిల్ కుమార్, ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, జేసీ గణేష్ కుమార్, నగరపాలక సంస్థ కార్పోరేషన్ కమీషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, కడప ఆర్డీవో మధుసూదన్ లు ముఖ్యమంత్రికి పుష్ప గుచ్ఛం అందజేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి స్వాగతం పలికారు.



## బీసీ కులాల్లో నాయకత్వం పెరగాలి

### తమ హక్కుల కోసం రాజీలేని పోరాటం చేయాలి : ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: బీసీ కులాల్లో నాయకత్వ లక్షణాలు పెరగాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ ఎన్ మారేష్ సభ అధ్యక్షతన బీసీ కుల సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆర్ కృష్ణయ్య హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కులాల్లో నాయకత్వ లక్షణాలు పెరగాలని బీసీ లంతా తమ హక్కుల కోసం రాజీలేని పోరాటం చేయాలని పిలువుని చ్చారు పార్లమెంట్లో బీసీ బిల్లు సాధించేవరకు ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని పిలువునిచ్చారు రాబోయే శీతాకాల సమావేశాల్లో పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని పేర్కొన్నారు భారతదేశంలోని 29 రాష్ట్రాల్లో బీసీలకు న్యాయం జరుగుతున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శం అని పేర్కొన్నారు చేపడుతున్న రెండో రాష్ట్రంగా దేశ స్థాయిలో ఆంధ్ర ప్రదేశ్ నిలవబోతుందని తెలియజేశారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల్లో ఉన్నటువంటి పేదరికం నిర్మూలించబడాలంటే ఆంధ్రప్రదేశ్ కు జగన్ నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం కావాలంటే ఆంధ్రప్రదేశ్కు వైయస్ జగన్ నాయకత్వం అవసరమని గడిచిన నాలుగు సంవత్సరాలుగా జరిగిన సంక్షేమం ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల్లో ఆత్మస్థైర్యం పెరిగిందని తెలియజేశారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు ఆర్థికంగా నిలదొక్కుంటుంటే ప్రతిపక్షాలు తట్టుకోలేకపోతున్నాయని కడుపు మంటతో వారి రాజకీయ ఉనికి కోసం విషం కక్కుతున్నారు. ప్రతిపక్షాలకు పేద ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు ఏనాడో తెగిపోయాయని తెలియజేశారు ఈ సమావేశంలో తిరువూరు నియోజకవర్గానికి కమిటీని ఎన్నిక చేసి నియామక పత్రాలు అందజేయడం జరిగింది.

# దొరల గడీలను బద్దలు కొడతాం

● 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపించాలి ● లేకపోతే వరంగల్ ఏకాశిలా పార్కు వద్ద ముక్కు నేలకు రాస్తావా? ● కేసీఆర్‌కు సవాల్ విసిరిన రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: కేసీఆర్‌కు సవాల్ విసురుతున్నా 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపిస్తే.. లేకపోతే వరంగల్ ఏకాశిలా పార్కు వద్ద ముక్కు నేలకు రాస్తావా? రేవంత్ రెడ్డి వస్తే తెలంగాణను అమ్ముకుంటాడని కేసీఆర్ అంటుండు.. కేసీఆర్ 2009లో నువ్వు సికింద్రాబాద్ ఎంపీ సీట్లు అమ్ముకున్నావ్. రాజ్యసభ సీట్లు కూడా అమ్ముకున్న దుర్మార్గుడివి నువ్వు. కోకాపేట భూములు అమ్ముకున్నది నువ్వు. నమ్మకం అంటే కాంగ్రెస్.. అమ్మకం అంటే బీఆర్ఎస్. మీ దగ్గర దోచుకున్న సొమ్ముతో ఎర్రబెల్లి అమెరికాలో పెట్టుబడులు పెడుతుండు. చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా పాలకుర్తిలో కాంగ్రెస్‌ను గెలిపించండి. ఈ ఎన్నికలు కేసీఆర్ నలుగురు కుటుంబ సభ్యులకు... నాలుగు కోట్ల ప్రజలకు మధ్య జరుగుతున్న యుద్ధం. దొరల తెలంగాణ కావాలో.. ప్రజల తెలంగాణ కావాలో నిర్ణయించుకోండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలకుర్తి గడ్డకు ఒక చరిత్ర ఉందని.. పోరాట పటిమ ఉందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలకుర్తిలో ఏర్పాటు చేసిన సభలో రేవంత్ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ను చూస్తుంటే దొరల గడీలను బద్దలు కొట్టడం ఖాయమనిపిస్తోందన్నారు. ఒకనాడు డీలర్‌గా ఉన్న ఎర్రబెల్లి దయాకర్ రావు ఇప్పుడు డాలర్ దయాకర్ రావు అయ్యారని వ్యాఖ్యలు చేశారు. ఎర్రబెల్లి దయాకర్ రావు దందాలు చేస్తే... ఝాన్సీ రెడ్డి కుటుంబం పేదలకు సేవలు చేశారని తెలిపారు. ప్రజలకు సేవ చేసేందుకు కాలేజీలు, ఆసుపత్రుల కోసం 80 ఎకరాల భూమి కొంటే దయాకర్ రావు లిటిగేషన్లు పెట్టి ఇబ్బందులు పెట్టారని మండిపడ్డారు. ఝాన్సీ రెడ్డికి పౌరసత్వం రాకుండా అడ్డుకున్నారన్నారు. దయాకర్ రావు నమ్మక ద్రోహి... మిత్ర ద్రోహి అంటూ విరుచుకుపడ్డారు. శత్రువులతో చేతులు కలిపి, కుట్రలు చేసి తనను జైలుకు పంపారని.. కాంగ్రెస్ కార్యకర్తలపై దయాకర్ రావు పెట్టిన అక్రమ కేసులను ఒక్క కలం పోటుతో తొలగిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో పాలకుర్తిలో ఈ దొరను... తెలంగాణలో ఆ దొరను ప్రజలు ఈ బొంద పెట్టడం ఖాయమని టీపీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. తాను జైలుకెళ్లడానికి ఎర్రబెల్లి దయాకర్ రావే కారణమనిమండిపడ్డారు. కాంగ్రెస్ నేతల ఇళ్లు, కార్యాలయాలపై ఐటీ దాడుల నేపథ్యంలో రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. ఐటీ దాడులకు కాంగ్రెస్ భయపడేది లేదన్నారు. పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఐటీ అధికారులు పెద్దఎత్తున దాడులు చేస్తూ భయపెట్టాలని చూస్తున్నారన్నారు. ఇది బీఆర్ఎస్, బీజేపీ కలిసి చేస్తున్న రాజకీయ కుట్రగా అభివర్ణించారు. ఇలాంటి రాజకీయ బెదిరింపులకు కాంగ్రెస్ నాయకులు భయపడబోరని తెలిపారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రాష్ట్ర కాంగ్రెస్ అంతా అండగా ఉంటుందన్నారు. ఓటమి భయంతోనే బీఆర్ఎస్, బీజేపీ కలిసి కుట్ర రాజకీయాలు చేస్తున్నాయన్నారు. ఒక్క కాంగ్రెస్ నాయకులను ఐటీ టార్గెట్‌గా చేసుకొని దాడులు చేస్తోందన్నారు. గత వారం రోజుల నుంచి కాంగ్రెస్ నాయకుల ఇళ్లల్లో మాత్రమే ఐటీ దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తోందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి చేస్తున్న కుట్ర రాజకీయాలను ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికలలో ఈ రెండు పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# ఐదోసారి ఎన్నికల బరిలో కేటీఆర్

● సిరిసిల్లలో నామినేషన్ దాఖలు చేసిన మంత్రి ● నామినేషన్ దాఖలు కంటే ముందు ప్రగతి భవన్లో ప్రత్యేక పూజలు ● వరుసగా పెరుగుతూ వస్తున్న మెజార్టీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్ : సిరిసిల్ల నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి గురువారం నాడు సమర్పించారు. సిరిసిల్ల నుంచి కేటీఆర్ ఐదోసారి బరిలో నిలుస్తున్నారు. నామినేషన్ దాఖలు కంటే ముందు కేటీఆర్ ప్రగతి భవన్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కేటీఆర్ విజయాన్ని వారు ఆకాంక్షించారు. సిరిసిల్లలో తన నామినేషన్ ను దాఖలు చేసిన అనంతరం కల్వకుంట్ల తారక రామారావు ఆర్మూర్లో నిర్వహించిన రోడ్షోలో పాల్గొన్నారు. అనంతరం గురువారం సాయంత్రం కొడంగల్లో నిర్వహించిన రోడ్షోలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. ఉద్యమ సారథి మరియు ముఖ్యమంత్రి కేసీఆర్ కు చేదోడువాదోడుగా ఉన్నారు. 2006 నుంచి తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధాన భూమిక పోషించారు. మొదటిసారి 2009 అసెంబ్లీ ఎన్నికల్లో సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీచేశారు. సమీప ప్రత్యర్థి కేకే మహేందర్రెడ్డిపై 171 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. తెలంగాణ కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, తిరిగి 2010 ఉప ఎన్నికల్లో బరిలో నిలిచారు. సమీప ప్రత్యర్థి కేకే మహేందర్ రెడ్డిపై 68,219 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2014 జనరల్ ఎన్నికల్లో 53,004 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తిరిగి 2018 ఎన్నికల్లో సమీప కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్రెడ్డిపై 89,009 ఓట్ల భారీ మెజార్టీతో గెలిచి రికార్డు సృష్టించారు.

# నాలుగు దశాబ్దాల సెంటిమెంట్

● గజ్వేల్, కామారెడ్డిలలో కేసీఆర్ నామినేషన్లు ● కోనాయిపల్లి వేంకటేశ్వరాలయంలో సీఎం కేసీఆర్ శనివారం ప్రత్యేక పూజలు ● రెండు నామినేషన్ పత్రాలపై అక్కడే సంతకాలు ● అపజయమెరుగని నేత ● కామారెడ్డిలో మొదటిసారి, గజ్వేల్‌లో మూడో సారి పోటీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఈ సారి రెండు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నారు. గజ్వేల్, కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్న కేసీఆర్ రెండు చోట్ల ఒకే రోజు నామినేషన్ దాఖలు చేసారు. గురువారం మంచి ముహూర్తం కావటం, శుక్రవారంతో నామినేషన్ల సమయం ముగుస్తుండటంతో పెద్ద సంఖ్యలో నేతలు తరలి వచ్చారు. ఇక, కామారెడ్డిలో కేసీఆర్ పైన రేవంత్ పోటీ చేస్తుండటంతో పోరు ఆసక్తి కరంగా మారుతోంది.

**గజ్వేల్‌లో :** గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మూడోసారి పోటీ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ తన నామినేషన్ ను గురువారం దాఖలు చేసారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. తన ఫామ్ హౌస్ ఉన్న ఎర్రవల్లి నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో గజ్వేల్కు వెళ్లారు. నామినేషన్ దాఖలు అనంతరం గజ్వేల్ నుంచి హెలికాప్టర్లో కామారెడ్డికి వెళ్లిన కేసీఆర్ తన రెండో నియోజకవర్గంగా అక్కడ నామినేషన్ వేశారు. అనంతరం కామారెడ్డిలో నిర్వహి చిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. కేసీఆర్ ప్రసంగంపై ఆసక్తి గా ప్రజలు ఎదురు చూశారు. కామారెడ్డి నుంచి తాను ఎందుకు పోటీ చేస్తున్నానో చెప్పటం తో పాటుగా స్థానికులకు సీఎం కేసీఆర్ కీలక హామీలు ఇవ్వడం జరిగింది

**సెంటిమెంట్ :** ఎన్నికల సమయంలో కేసీఆర్ తన సెంటిమెంట్ ను కొనసాగిస్తున్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లి వేంకటేశ్వరాలయంలో సీఎం కేసీఆర్ శనివారం ప్రత్యేక పూజలు చేసారు. నామినేషన్ వేసే ముందు ప్రతిసారి సీఎం కేసీఆర్ కోనాయిపల్లి స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఆలయంలో తొలుత ధ్వజస్తంభానికి మొక్కి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. కేసీఆర్, మంత్రి హరీశ్రావు నామినేషన్ పత్రాలను స్వామి వారి సన్నిధిలో పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు పూజలు నిర్వహించి నామినేషన్ పత్రాలను అందించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం సీఎం కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి శాసనసభకు వేసే(రెండు సెట్లు) నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు.కోనాయిపల్లి వెంకన్నకు పూజలు చేసిన ప్రతిసారి సీఎం కేసీఆర్కు విజయం వరించింది. 1985లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటి నుంచి 1989, 1994, 1999, 2001, 2004, 2009, 2014, 2018లో జరిగిన ఎన్నికల సమయంలో ఈ ఆలయంలో నామినేషన్ పత్రాలకు పూజలు చేసి, నామినేషన్ వేశారు. అన్ని సందర్భాల్లోనూ విజయం సాధించారు. 2001లో టీడీపీకి, శాసనసభ డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి, ఆపై ఈ ఆలయంలోనే పూజలు చేసి టీఆర్ఎస్ పార్టీని సీఎం కేసీఆర్ ప్రకటించారు. అటు మంత్రి కేటీఆర్ తో సహా పలువురు మంత్రులు..కాంగ్రెస్, బీజేపీ ముఖ్యులు సైతం గురువారం రోజున పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు.

# అట్టహాసంగా మంత్రి హరీష్‌రావు నామినేషన్

● రెండు సెట్ల పత్రాలు దాఖలు ● సిద్దిపేట వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు ● సిద్దిపేట ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు ● స్వామివారి సన్నిధిలో నామినేషన్ పత్రాలపై సంతకాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్ : రాష్ట్ర మంత్రి, సీనియర్ లెజిస్లేటర్ తన్నీరు హరీశ్ రావు గురువారం సిద్దిపేటలో భారీ జన సందోహం మధ్య తన నామినేషన్ ను దాఖలు చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో రెండు సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పిం చారు. అంతకుముందు సిద్దిపేట వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో మంత్రి హరీశ్ రావు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి సన్నిధిలో నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. అనంతరం పట్టణంలో ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆర్వో కార్యాలయానికి బయల్దేరారు. పలువురు బిఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మంత్రి హరీష్ రావు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. భారీ ర్యాలీలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలను సైతం నిర్వహించారు. అట్టహాసంగా సాగిన ఈ కార్యక్రమంలో పార్టీ క్యాడర్ ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొనడం జరిగింది. వాస్తవానికి నియోజ కవర్గానికి తొలుత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రాతినిధ్యం వహించారు. అనంతరం వరుసగా హరీష్‌రావు ఈ నియోజకవర్గం నుంచి గెలుస్తూ వస్తున్నారు.కాగా, మంత్రి హరీశ్ రావు 2004 నుంచి సిద్దిపేటకు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఆ ఏడాది జరిగిన ఉప ఎన్నికల్లో 24,827 మెజార్టీతో విజయం సాధించారు. 2008 ఉప ఎన్నికల్లో 58,935 మెజార్టీతో గెలుపొందారు. అప్పటి నుంచి ప్రతి ఎన్నికల్లో తన మెజారిటీని పెంచుకుంటూ వెళ్తున్నారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 64,014 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా తన పదవికి రాజీనామా చేసిన ఆయన 2010లో జరిగిన ఉప ఎన్నికల్లో 95,858 ఆధిక్యంతో విజయం సాధించారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత 2014లో అసెంబ్లీ ఎన్నికల్లో 93,328 ఓట్ల మెజారిటీ, 2018 ఎన్నికల్లో 1,18,699 మెజార్టీతో విజయం సాధించి ప్రత్యర్థి పార్టీలకు కనీసం డిపాజిట్ కూడా దక్కకుండా చేశారు.


## POST-OFFER ADVERTISEMENT IN ACCORDANCE WITH REGULATION 18(12) OF THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (SUBSTANTIAL ACQUISITION OF SHARES AND TAKEOVERS) REGULATIONS, 2011 (AS AMENDED) FOR THE ATTENTION OF THE PUBLIC SHAREHOLDERS OF

## SUVEN PHARMACEUTICALS LIMITED

Registered Office: 8-2-334, SDE Serene Chambers, 3rd Floor, Road No. 5, Avenue 7, Banjara Hills, Hyderabad, Telangana - 500034; Corporate Identification Number (CIN): L24299TG2018PLC128171
Tel: 040-23549414/23541142; Website: www.suvenpharm.com

**OPEN OFFER FOR ACQUISITION OF UP TO 6,61,86,889 FULLY PAID-UP EQUITY SHARES OF FACE VALUE OF ₹ 1 EACH ("EQUITY SHARES"), REPRESENTING 26.00% OF THE VOTING SHARE CAPITAL OF SUVEN PHARMACEUTICALS LIMITED ("TARGET COMPANY") FROM THE PUBLIC SHAREHOLDERS OF THE TARGET COMPANY BY BERHYANDA LIMITED ("ACQUIRER") ALONG WITH BERHYANDA MIDCO LIMITED ("PAC 1") AND JUSMIRAL MIDCO LIMITED ("PAC 2") (PAC 1 AND PAC 2 TOGETHER, THE "PACS"), IN THEIR CAPACITY AS PERSONS ACTING IN CONCERT WITH THE ACQUIRER FOR THE PURPOSES OF THE OPEN OFFER, PURSUANT TO AND IN COMPLIANCE WITH THE REQUIREMENTS OF THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (SUBSTANTIAL ACQUISITION OF SHARES AND TAKEOVERS) REGULATIONS, 2011, AS AMENDED (THE "SEBI (SAST) REGULATIONS") (THE "OPEN OFFER"/"OFFER").**

This post-offer advertisement ("**Post-Offer Advertisement**") is being issued by Kotak Mahindra Capital Company Limited ("**Manager**"), for and on behalf of the Acquirer and the PACs, in connection with the Open Offer to the Public Shareholders of the Target Company, in accordance with Regulation 18(12) of the SEBI (SAST) Regulations.

This Post-Offer Advertisement should be read in continuation of, and in conjunction with the:

a) public announcement dated 26 December 2022 ("**Public Announcement**" or "**PA**");
b) detailed public statement dated 31 December 2022 which was published on 2 January 2023 in the following newspapers: Financial Express (English), Jansatta (Hindi), Surya (Telugu) and Navshakti (Marathi) ("**Detailed Public Statement**" or "**DPS**");
c) letter of offer dated 10 October 2023 ("**Letter of Offer**" or "**LoF**"); and
d) pre-offer advertisement cum corrigendum dated 18 October 2023 which was published on 19 October 2023 in the following newspapers: Financial Express (English), Jansatta (Hindi), Surya (Telugu) and Navshakti (Marathi).

This Post-Offer Advertisement is being published in all such newspapers in which the Detailed Public Statement was published. Capitalized terms used but not defined in this Post-Offer Advertisement shall have the same meaning assigned to such terms in the Letter of Offer.

The Public Shareholders of the Target Company are requested to kindly note the following information with respect to the Open Offer:

| | | |
|---|---|---|
| 1. | **Name of the Target Company:** | Suven Pharmaceuticals Limited |
| 2. | **Name of the Acquirer and PACs:** | **Acquirer**: Berhyanda Limited<br>**PAC 1**: Berhyanda Midco Limited<br>**PAC 2**: Jusmiral Midco Limited |
| 3. | **Name of the Manager to the Open Offer:** | Kotak Mahindra Capital Company Limited |
| 4. | **Name of the Registrar to the Open Offer:** | KFin Technologies Limited |
| 5. | **Open Offer Details** | |
| | (a) **Date of Opening of the Open Offer:** | 20 October 2023 (Friday) |
| | (b) **Date of Closure of the Open Offer:** | 3 November 2023 (Friday) |
| 6. | **Date of Payment of Consideration:** | 9 November 2023 (Thursday) |

7. **Details of Acquisition**

| Sr. No. | Particulars | Proposed in the Open Offer Document | | Actuals | |
|---|---|---|---|---|---|
| 7.1 | Offer Price (per equity share) | ₹495 | | ₹495 | |
| 7.2 | Aggregate number of shares tendered | 6,61,86,889(1) | | 2,549 | |
| 7.3 | Aggregate number of shares accepted | 6,61,86,889(1) | | 2,549 | |
| 7.4 | Size of the Offer (Number of shares multiplied by Offer Price per share) | ₹ 3276,25,10,055(1) | | ₹12,61,755 | |
| 7.5 | Shareholding of the Acquirer and PACs before agreements / Public Announcement (Number of Equity Shares and % of Voting Share Capital) | **Acquirer**: Nil (0.00%)<br>**PAC 1**: Nil (0.00%)<br>**PAC 2**: Nil (0.00%) | | **Acquirer**: Nil (0.00%)<br>**PAC 1**: Nil (0.00%)<br>**PAC 2**: Nil (0.00%) | |
| 7.6 | Shares acquired by way of agreements | | | | |
| | • Number | Up to 12,75,37,043 | | 12,75,37,043(2) | |
| | • % of the Voting Share Capital | Up to 50.10% | | 50.10%(2) | |
| 7.7 | Shares acquired by way of Open Offer | | | | |
| | • Number | 6,61,86,889(1) | | 2,549 | |
| | • % of the Voting Share Capital | 26.00%(1) | | 0.00% | |
| 7.8 | Shares acquired after Detailed Public Statement<br>• Number of shares acquired<br>• Price of the shares acquired<br>• % of the Voting Share Capital | **Acquirer**: Nil (0.00%)<br>**PAC 1**: Nil (0.00%)<br>**PAC 2**: Nil (0.00%) | | **Acquirer**: Nil (0.00%)(3)<br>**PAC 1**: Nil (0.00%)<br>**PAC 2**: Nil (0.00%) | |
| 7.9 | Post offer shareholding of Acquirer and PACs<br>• Number<br>• % of the Voting Share Capital | **Acquirer**: 19,37,23,932 (76.10%)(1)<br>**PAC 1**: Nil (0.00%)<br>**PAC 2**: Nil (0.00%) | | **Acquirer**: 12,75,39,592 (50.10%)<br>**PAC 1**: Nil (0.00%)<br>**PAC 2**: Nil (0.00%) | |
| 7.10 | Pre and Post offer shareholding of the public | **Pre-offer** | **Post-offer** | **Pre-offer** | **Post-offer** |
| | • Number | 10,18,24,956 | 3,56,38,067(1)(4) | 10,18,24,956 | 10,18,22,407(4) |
| | • % of the Voting Share Capital | 40.00% | 14.00%(1)(4) | 40.00% | 40.00%(4) |

*Notes:*

(1) *Assuming full acceptance under the Open Offer.*

(2) *The Acquirer, pursuant to the Share Purchase Agreement and in accordance with the applicable law including the SEBI (SAST) Regulations including Regulation 22(2) of the SEBI (SAST) Regulations (i.e., the Acquirer has made a cash deposit of INR 3280,00,00,000/- (being in excess of 100% of the Maximum Consideration payable under the Open Offer assuming full acceptance)), has acquired on 29 September 2023, in a single tranche, from the Seller 12,75,37,043 Equity Shares of the Target Company representing 50.10% of the Voting Share Capital and along with the acquisition of 12,75,37,043 Equity Shares of the Target Company representing 50.10% of the Voting Share Capital, the Acquirer nominated certain individuals for appointment as directors (effective from 29 September 2023) on the board of directors of the Target Company (while certain directors of the Target Company who were nominated by the Seller or members of the promoter and promoter group of the Target Company as disclosed in the publicly available shareholding pattern of the Target Company for the quarter ended 30 June 2023, have resigned from the board of directors of the Target Company). Accordingly, the Acquirer has acquired control over the Target Company.*

(3) *Apart from the Equity Shares specified in Sr. nos. 7.6 and 7.7, the Acquirer has not acquired any other Equity Shares. The Acquirer, pursuant to the Share Purchase Agreement, has acquired 12,75,37,043 Equity Shares of the Target Company representing 50.10% of the Voting Share Capital, on 29 September 2023. Further, the Acquirer has acquired 2,549 Equity Shares of the Target Company representing 0.00% of the Voting Share Capital pursuant to the Open Offer.*

(4) *As mentioned in paragraph 4 of Section III(A) (Details of the Open Offer) of the LoF, the Seller (as well as the other members of the promoter and promoter group of the Target Company as disclosed in the publicly available shareholding pattern of the Target Company for the quarter ended 30 June 2023 intend to be reclassified from promoter and promoter group to public subject to the receipt of necessary approvals required in terms of the SEBI (LODR) Regulations and conditions prescribed therein.*

8. The Acquirer, the PACs and their respective directors severally and jointly accept full responsibility for the information contained in this Post-Offer Advertisement (other than such information as has been obtained from public sources or provided by or relating to and confirmed by the Manager, the Target Company and/or the Seller) and also for the obligations under SEBI (SAST) Regulations.
9. A copy of this Post-Offer Advertisement is expected to be available on the websites of SEBI (www.sebi.gov.in), BSE Limited (www.bseindia.com), National Stock Exchange of India Limited (www.nseindia.com) and at the registered office of the Target Company.

| MANAGER TO THE OPEN OFFER | REGISTRAR TO THE OPEN OFFER |
|---|---|
| kotak Investment Banking<br>**Kotak Mahindra Capital Company Limited**<br>27BKC, 1st Floor, Plot No. C-27, 'G' Block,<br>Bandra Kurla Complex,<br>Bandra (East), Mumbai 400 051<br>**Tel No.**: +91 22 4336 0128<br>**Fax No.**: +91 22 6713 2447<br>**Contact Person**: Mr. Ganesh Rane<br>**Email**: suvenpharma.openoffer@kotak.com<br>**SEBI Registration Number**: INM000008704<br>**Validity Period**: Permanent Registration | KFINTECH<br>**KFin Technologies Limited**<br>Selenium, Tower B, Plot No- 31 and 32, Financial District,<br>Nanakramguda, Serilingampally, Hyderabad,<br>Rangareddi 500 032, Telangana, India<br>**Tel No.**: +91 40 6716 2222/18003094001<br>**Fax No.**: + 91 40 2343 1551<br>**Contact Person**: Mr. M Murali Krishna<br>**E-mail**: suvenpharma.openoffer@kfintech.com<br>**Investor Grievance E-mail**: einward.ris@kfintech.com<br>**SEBI Registration Number**: INR000000221<br>**Validity Period**: Permanent Registration |

**Issued by the Manager to the Open Offer**
**For and on behalf of the Acquirer and PACs**
Berhyanda Limited (Acquirer)
Berhyanda Midco Limited (PAC 1)
Jusmiral Midco Limited (PAC 2)

Place: Cyprus
Date: 9 November 2023

Adfactors 423



## MTAR TECHNOLOGIES LIMITED

✓ Total Income of Rs. 167.7 Cr up by 27% YOY
✓ EBIDTA of Rs. 36.1 Cr up by 3% YOY

**EXTRACT OF UN-AUDITED FINANCIALS RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED SEPTEMBER 30, 2023**

(Amount in INR in Crores)

| Sl. No. | Particulars | Standalone | | | Consolidated | | |
|---|---|---|---|---|---|---|---|
| | | Quarter ended 30 Sept 2023 Un-Audited | Half year ended 30 Sept 2023 Un-Audited | Quarter ended 30 Sept 2022 Un-Audited | Quarter ended 30 Sept 2023 Un-Audited | Half year ended 30 Sept 2023 Un-Audited | Quarter ended 30 Sept 2022 Un-Audited |
| 1. | Total Income from Operations | 167.72 | 324.09 | 131.26 | 167.68 | 324.35 | 131.26 |
| 2. | Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items) | 26.13 | 52.78 | 33.43 | 25.69 | 53 | 32.99 |
| 3. | Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items) | 26.13 | 52.78 | 33.43 | 25.69 | 53 | 32.99 |
| 4. | Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items) | 20.83 | 40.64 | 25.18 | 20.46 | 40.8 | 24.68 |
| 5. | Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)] | 20.83 | 40.64 | 25.34 | 20.46 | 40.8 | 24.84 |
| 6. | Equity Share Capital | 30.76 | 30.76 | 30.76 | 30.76 | 30.76 | 30.76 |
| 7. | Earnings Per Share (of Rs. 10 /- each) (not annualised) (amount in INR)- | | | | | | |
| | 1. Basic: | 6.77 | 13.21 | 8.19 | 6.65 | 13.26 | 8.03 |
| | 2. Diluted: | 6.77 | 13.21 | 8.19 | 6.65 | 13.26 | 8.03 |

**Note:** The above is an extract of the detailed format of Quarterly/Annual Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/Annual Financial Results are available on the websites of the Stock Exchange(s) www.nseindia.com and www.bseindia.com and on company website www.mtar.in.

For and on Behalf of Board
Sd/-
**Parvat Srinivas Reddy**
Managing Director
**DIN:** 00359139

**Place :** Hyderabad
**Date :** 08 November 2023

**Registered and Corporate Office:** 18, Technocrats Industrial Estate, Balanagar, Hyderabad 500 037, Telangana, India
**Tel:** +91 40 4455 3333; **E-mail:** shubham.bagadia@mtar.in; **Website:** www.mtar.in; **Corporate Identity Number:** L72200TG1999PLC032836

CONCEPT


### ఆర్మూర్ రోడ్‌షోలో
# ఆపశృతి
### మంత్రి కేటీఆర్‌కు తప్పిన ప్రమాదం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ప్రచారంతో పాటు రోడ్ షో కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన ఆర్మూర్ రోడ్ షోలో పాల్గొన్నారు. కేటీఆర్ ర్యాలీలో ఆపశ్రుతి చోటుచేసుకుంది. రోడ్ షో సందర్భంగా వాహనానికి బ్రేక్ వేయడంతో పైనున్న వాహన రెయిలింగ్ విరిపోయింది. దీంతో వాహనం పైనుంచి కిందికి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జారి పడ్డారు. అయితే అదృష్టవశాత్తు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఈ కార్యక్రమం అనంతరం కొడంగల్ లో రోడ్ షోలో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లారు. తన ఆరోగ్య పరిస్థితి పైన ఎలాంటి ఆందోళన చెందవద్దని కేటీఆర్ తెలిపారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# సంపాదకీయం

editpage@suryaa.com

ఏ విషయంలో నైనా ప్రజలకు ఇతరుల నుంచి అన్యాయం జరిగినప్పుడు, పరిష్కారం కాలేని సమస్య ఎదురైనప్పుడు సాధారణంగా మన పెద్దల దగ్గర పంచాయితీ ద్వారానో, లేక పోలీస్ స్టేషన్ లోనో ( రక్షకభటుల నిలయం లోనో ) భాదితులు తమకు న్యాయం జరిగేందుకు వెళుతూ వుం టారు. అయితే ఆ రెండు దారులలో భాదితులకు న్యాయం జరుగకపోతే చేసేదేమిలేక అనివార్యంగా కోర్ఠులకు ఆశ్రయిస్తూ వుంటారు. అయితే ఎందుకనో కొన్ని కేసుల విషయంలో భాదితుల పక్షాన న్యాయం ఉన్నప్పటికీ కోర్టు తీర్పులు సంవత్సరాల తరబడి వాయిదాలు పడటం మూలాన అంతవరకు విచారణ రూపం లో కోర్టు ఖర్చులు తడిసి మోపెడు అవుతుండటం, న్యాయం జరుగడంలో భరించలేని, ఎనలేని జాప్యం జరుగుతుండటం అనే పరిణామం నిజంగా వారికి అత్యంత బాధాకరమైన విషయం. ఇది ఎలాగంటే ' కోర్టు కు వెళ్లిన ఒకటే కాశీకీ వెళ్లిన ఒకటే ' అనే సామెత ఇప్పటికి దాదావు అందరి మెదళ్లలో నానుతూనే వున్న పచ్చి నిజం కూడా. అయితే బాధితులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా వారికి త్వరగా తీర్పులు

## కోటి విద్యలు కూటి కొరకే........!

వెలువడాలంటే మాత్రం ఫాస్ట్ ట్రాక్ కోర్ఠుల అవసరత ఎంతైన వుంది. ఎందుకంటే బాధితులకు న్యాయస్థానంలో తీర్పు వెలువడేందుకు ఏళ్ల తరబడి కాలం హరించుకుపోతే, అంతలో భాదితుడు కాలం అయిపోతే పరిస్థితి ఏంటి అనేది ఒక అగమ్యగొచరమైన విషయం. కాబట్టి ఈ ప్రశ్నలన్నింటికి సమాధానం ఒక్క ఫాస్ట్ ట్రాక్ కోర్టుల వల్లే సాధ్యం. ఎందుకంటే భాదితులు తమకు త్వరగా న్యాయం జరుగుతుందని గంపెడు ఆశతో ఖర్చులకు వెనుకంజ వేయకుండా కోర్టుల తలుపులు తడుతూ వుంటారు. అయితే తీర్పులు వెలువడటంలో అత్యంత జాప్యం జరిగితే మాత్రం వారి ఆశలు అడియాశలు అవుతాయి, తీర్పు కోసం వారి ఎదురుచూపులు ఒక ఎండమావిలా సైతం మారే అవకాశం వుంది.

ఏదిఏమైన ఈ విషయంలో గౌరవనీయులు అయిన న్యాయస్థానం వారు, మన కేంద్ర ప్రభుత్వం వారు ఒక్కసారి మానవతా ధృఎక్పథం తో, మానవీయ కోణంలో అలోచించి భాదితుల సౌకర్యార్థం, వారికి సత్వరమే న్యాయం జరిగేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మరిన్ని యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేసేలా గట్టి చర్యలు తీసుకుంటే అలాంటి నిర్ణయం భాదితులకు ఒక వరంలా మారడం తథ్యం. ఏమైనా భాదితులకు న్యాయం అనేది అందని ద్రాక్షలా కాకుండా అందే ద్రాక్షలా న్యాయస్థానం యొక్క తీర్పులకు పూర్తిగా, సంపూర్ణంగా వారు సంతృఎప్తి పడేలా, తీర్పులు అనేవి ఎలాంటి కాలయాపనకు తావు లేకుండా వీలయినంత త్వరగా ఫాస్ట్ ట్రాక్ కోర్టుల రూపంలో న్యాయం అనేది త్వరితగతిన వారి దరిచేరేలా, న్యాయస్థానాల పట్ల వారి గౌరవ మర్యాదలు మరింత ఇనుమడించేలా, న్యాయస్థానాలు అంటేనే నీతి, న్యాయానికి, ధర్మానికి పట్టం కట్టేలా వారి మనస్సుల్లో, హృఎదయాల్లో శాశ్వతంగా నాటుకు పోయేలా, నిలిచిపోయేలా న్యాయస్థానం వారు తమ తీర్పులను నభూతో న భవిష్యత్ అన్న విధంగా ఇవ్వగలిగితే నిరాశ, నిష్పృఎహలతో కొట్టుకుపోతున్న భాదితుల జీవితాలు సుఖ, సంతోషాలకు నిలయంగా నిలువడం తథ్యం. ఈ తరహాలో న్యాయస్థానం వారు, కేంద్ర ప్రభుత్వం వారు భాదితులకు అన్ని విదాల న్యాయం జరిగేలా వారికి కొండంత అండగా ఫాస్ట్ ట్రాక్ కోర్టులు నిలబడగలిగితే భాదితులు దృఎష్టిలో న్యాయస్థానాలు మరింత మన్ననలు పొందడం తథ్యం. న్యాయ వ్యవస్థ మరో పది కాలాల పాటు వర్ధిల్లాలి! న్యాయం అనేది భాదితుల పక్షాన నిలిచి వారికి తీర్పులు అనేవి తక్షణం ఉపశమనం కలిగించేలా న్యాయస్థానాలు అమోఘ కృఎషి సల్పగలిగితే అంతకు మించిన ఆనందం, సంతృఎప్తి భాదితులకు మరొకటి ఉండదు కాక ఉండదు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# నితీష్ మాటల్లో భావవ్యక్తీకరణ తప్పిందా?

జి.వెంకటరమణ
శ్రీకాకుళం

- నా మాటలను వెనక్కి తీసుకున్నా అని చెప్పినా వదలని విపక్షం
- అందుకే వ్యవహారంలో బీజేపీ రాజకీయం
- నితీష్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్
- దేశంలో, విదేశాలలోనూ నిరసనల వెల్లువ
- బిహార్లో మహిళకు పగ్గాలప్పగించాలన్న డిమాండ్లు

మన మనసులో ఎలాంటి మంచి భావం ఉన్నా, ఆ భావాన్ని సరిగ్గా వ్యక్తీకరించే మాటలు ప్రయోగించకపోతే అవి విపరీతార్థానికి దారితీసి మనం అల్లరి పాలయ్యే అవకాశం ఉంటుంది. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఇలాంటి చిక్కులోనే ఇరుక్కున్నారు. బీహార్లో క్యాస్ట్ సర్వే, ఎకనామిక్ సర్వే నివేదికలను అసెంబ్లీలో ప్రవేశపెట్టి, వాటిపై చర్చ జరుగుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కొన్ని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో జనాభా పెరుగుదల అదుపులోకి వచ్చిందని, రాష్ట్రంలో సంతానోత్పత్తి (ఫెర్టిలిటీ) రేటు 4. 3% నుంచి 2.9 శాతానికి తగ్గిందని, దీన్ని రెండు శాతానికి తీసుకువస్తామని ఆయన అన్నారు. ఇదే సందర్భంగా మహిళలకు విద్యావకాశాలు మెరుగవడం వల్ల ఇది సాధించడం కుదిరిందని నితీష్ చెప్పారు. అయితే ఇక్కడ ఆయన మాటల్లో మరొక వ్యాఖ్య కూడా చేశారు.

సెక్స్ అనేది కేవలం గర్భధారణకే కాదు, జనాభా పెరుగుదలను నియంత్రించగలమనే జ్ఞానం మహిళలకు ఎడ్యుకేషన్ వల్ల కలుగుతుందని, ఈ విషయంలో పురుషులను నియంత్రించే శక్తి కూడా విద్యావంతులైన మహిళలకు ఉంటుందని ఆయన అన్నారు. ఆయన ఉద్దేశం సరైనదే అయినప్పటికీ మాట్లాడిన మాటలు పెడార్థాలు తీయడానికి అవకాశం ఇచ్చాయి. ఈ మాటల్ని జాతీయ మహిళా కమిషన్ తప్పు పట్టింది. సభలో వెంటనే ప్రతిపక్షంలో ఉన్న కమలనాథులు తీవ్రంగా విరుచుకుపడ్డారు. దీతో తన వ్యాఖ్యలు మహిళలను బాధించి ఉంటే క్షమించాలని కోరారు. .. నేను నా మాటలను వెనక్కి తీసుకున్నా. నా వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారు. స్త్రీ విద్య గురించి నేను మాట్లాడాను. కామెంట్స్ ఎవరినైనా బాధపెట్టి ఉంటే క్షమాపణలు చెబుతున్నా. క్షమించండి అని నితీశ్ అన్నారు. అయినా సరే ఈ మాటను పట్టుకొని నితీష్ కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలన్నంత దూరం బిజెపి నాయకులు వెళ్ళిపోయారు. దీంతో నితీష్ కుమార్ సభలోను, బయట తాను చేసిన వ్యాఖ్యను, మాటలను వెనక్కి తీసుకుంటున్నానని, బేషరతుగా క్షమాపణ వేడుకుంటున్నానని మహిళా లోకానికి విన్నవించుకున్నారు.

మహిళ విద్యావంతురాలు అయితే సంతాన ఉత్పత్తి విషయంలో తనకున్న హక్కులను అధికారాలను తెలుసుకుంటుందని, అలా తెలుసుకున్న మహిళ జనాభా నియంత్రణ విషయంలో కీలకపాత్ర పోషిస్తుందని మాత్రమే తన అభిప్రాయం అని, తన మాటల వల్ల పొరపాటు అర్థాలు ధ్వనించి ఎవరి మనోభావా లయినా దెబ్బతింటే వారు క్షమించాలని నితీష్ కుమార్ బహిరంగంగా క్షమాపణ వేడుకున్నారు. అయితే నితీష్ తాను అన్న మాటల్ని వెనక్కి తీసుకున్నా, ఆ మాటలు వెనక్కి వెళ్ళకుండా ఆపడానికి బిజెపి నాయకులు మాత్రం



సర్వ విధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఏకంగా ప్రధాని నరేంద్ర మోడీ మధ్య ప్రదేశ్ ఎన్నికల సభలో ప్రసంగిస్తూ నితీష్ మాటలను తీవ్రంగా ఖండించారు. మహిళల పట్ల నితీష్ అసభ్యంగా మాట్లాడారని, ఈ విషయంలో సిగ్గుగా నితీష్ వ్యవహారం ఉందని ప్రధాని తీవ్రంగా నితీష్ పై విరుచుకుపడ్డారు. దీంతో దేశమంతా నితీష్ మాటల పైన పెద్ద దుమారం చాలా రేగింది.

నితీష్ కుమార్ శాసనసభలో ఒక సందర్భంలో మాట్లాడిన మాటలను బిజెపి ప్రభుత్వం అదొక జాతీయ సమస్యగా ఇప్పుడు తీర్చిదిద్దడానికి తలమునకలవుతోంది. దీని వెనక నిజంగా నితీష్ మాటలేనా.. ఇంకేమైనా రాజకీయం ఉందా.. అనే మీమాంస కూడా కొనసాగుతోంది. మంగళవారం బీహార్ శాసనసభలో క్యాస్ట్ సర్వే, ఎకనామిక్ సర్వే నివేదికల మీద చర్చ చేస్తూ, ఈ సర్వేల ఆధారంగా రాష్ట్రంలో రిజర్వేషన్ల నిష్పత్తిని 50% నుంచి 65 శాతానికి పెంచాలని నిర్ణయం తీసుకుంటున్నట్టు, దీనికి సంబంధించిన బిల్లును సభలో ప్రవేశపెట్టనున్నట్లు నితీష్ ప్రకటించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశంలో రిజర్వేషన్లు 50% కంటే పెంచడానికి వీలు లేదు. కానీ బీహార్లో 65% వరకు రిజర్వేషన్ల పరిమితిని పెంచుతామన్నారు. దీనితోపాటు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మరో 10 శాతం రిజర్వేషన్ కూడా అమలు చేస్తామన్నారు. అప్పుడు మొత్తం 75 శాతానికి రిజర్వేషన్ నిష్పత్తి చేరుతుంది.

ఇది ఎలా అమలు చేస్తారు.. చట్టపరంగా ఇది ఎలా వీలవుతుంది అనే విషయాలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. కానీ అమలు చేయడానికి సాధ్యాసాధ్యాల మాట ఎలా ఉన్నా, కులపరమైన సంఖ్య ఆధారంగా చట్టసభల్లో, ఉద్యోగాల్లో, విద్యా రంగంలో రిజర్వేషన్లు అమలు చేస్తామని నితీష్ కుమార్ చెప్పడం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీకి కొరకరాని కొయ్యగా మారింది.

సామాజిక న్యాయం విషయంలో నితీష్ కుమార్ తమ కంటే ఎంతో దూరం ముందుకు వెళ్లిపోయినట్టుగా కనిపిస్తున్నాడు. ఇప్పుడు కులాధార జనగణన నివేదిక ప్రాతిపదిక మీద బీహార్లో నితీష్ రిజర్వేషన్ల శాతాన్ని పెంచడానికి అడుగులు ముందుకు వేస్తే అది బిజెపి ప్రభుత్వానికి చాలా గడ్డు సమస్యగా పరిణమిస్తుంది. ఈ నేపథ్యంలో నితీష్ కుమార్ దూకుడును అడ్డుకోవడానికి రాజకీయంగా ఎలాంటి వ్యూహాలు పన్నాలో కొంచెం అయోమయంలో ఉన్న బిజెపి నాయకులకు ఇప్పుడు నితీష్ మహిళలపై చేసిన వ్యాఖ్యలు పెద్ద ఆయుధాలుగా మారాయి. నితీష్ కుమార్పై దేశప్రజలతో పాటు విదేశీయులలో కూడా ఆగ్రహం పెరుగుతోంది. ఆఫ్రికన్-అమెరికన్ నటి, గాయని మేరీ మిల్బెన్.. బీహార్లో నాయకత్వం వహించడానికి ఒక మహిళకు అధికారం ఇవ్వాలని మిల్బెన్ భారతీయ జనతా పార్టీ (బిజెపి)ని అభ్యర్థించారు.

మేరీ మిల్బెన్ ఎక్స్లో పోస్ట్ చేస్తూ.. నితీష్ కుమార్ వ్యాఖ్యల తర్వాత, ధైర్యంగల మహిళ ముందుకు వచ్చి బీహార్ ముఖ్యమంత్రి పదవికి తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించాలని నేను నమ్ముతున్నాను. నేను భారత పౌరురాలిని అయితే.. నేను బీహార్ వెళ్లి ముఖ్యమంత్రి పదవికి పోటీ చేస్తాను. బీహార్లో నాయకత్వానికి భాజపా మహిళకు సాధికారత కల్పించాలి. ప్రతిస్పందనగా మహిళా సాధికారత, అభివృఎద్ధికి ఇది నిజమైన స్ఫూర్తి అవుతుంది. లేదంటే జవాన్ లో షారుక్ హెచ్చరించినట్లు ఓటు వేసి మార్పు తీసుకురా అని రాసుకొచ్చారు.

బీహార్లో జరిపిన క్యాస్ట్ సర్వే దేశమంతా జరపడానికి కాంగ్రెస్ పార్టీ ముందుకు వచ్చింది. ఇప్పుడు ఆ పార్టీ ఈ పార్టీ అని లేదు దేశమంతా కులాధార జనగణన చేసి ఆ నివేదిక ప్రాతిపదికగా రిజర్వేషన్లు అమలు చేయడానికి అందరూ ఉత్సాహం చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో నితీష్ కుమార్ బిజెపి కంటే ఇతర ప్రతిపక్షాల పార్టీల కంటే చాలా ముందు ఉన్నారు. ఈ విషయంలో ఆయన వేగాన్ని అడ్డుకోవడానికి బిజెపికి మంత్రం ఏమీ కనిపించలేదు. అందుకే నితీష్ జనాభా పెరుగుదల ప్రస్తావన వచ్చినప్పుడు ఆ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలను ప్రధాన అస్త్రాలుగా ఇప్పుడు బిజెపి వారు ప్రయోగిస్తున్నారు. ఏది ఏమైనా ఏ సందర్భంలో ఎప్పుడు ఎలా మాట్లాడుతున్నామో.. ఆ మాటలు ఏ అర్థాలు ఇస్తాయో.. అందరూ గుర్తురగాలి. ఒక్క మాట నోరు జారినా దాన్ని పట్టుకొని ఊరేగడానికి ప్రత్యర్థులు ఎదురుచూస్తుంటారన్న ఎరుకతో నాయకులు నిత్యం వ్యవహరించాలి. నితీష్ వ్యాఖ్యల సారం సమస్త రాజకీయ నాయకులకు అందిస్తున్న సందేశం ఇదే.

# సుపరిపాలన కోసం ఓటింగులో పాల్గొనటం తప్పని సరి

డా. యం. సురేష్ బాబు
9989988912

- పట్టణ ఓటర్ల ఉదాసీనతను తిప్పికొట్టే ప్రయత్నం చేయాలి
- పోలింగ్ స్టేషన్లో మెరుగైన వసతులుండాలి
- తెలంగాణలో 9.8 లక్షల మంది కొత్త ఓటర్ల నమోదు
- టర్నౌట్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్ ద్వారా ఓటర్లకు ఈసీ చేయూత
- ఓటరు అక్షరాస్యత ప్రోత్సహించడం కోసం అవగాహన ప్రధానం

పట్టణ ఓటర్ల ఉదాసీనతను తిప్పికొట్టే ప్రయత్నంలో, చెప్పుకోదగ్గ మార్పును రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లు చేసుకోవాలి. మల్టీ నేషనల్ కంపెనీలు, కార్పొరేషన్లు తమ ఉద్యోగులలో ఓటరు భాగస్వామ్యాన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. అవగాహన కార్యక్రమాలు, ఓటర్ చైతన్య యాత్రలు, ప్రజాస్వామ్యంలో ఓటరు పాత్ర అలాగే మెరుగైన సమాజానికి దోహదపడే చర్యలు గురించి కార్పొరేటు ఉద్యోగులకు అవగాహన కల్పించాలి. చిరునామా వివరాలను నవీకరించడం వంటి సాధారణ సమస్యల ను పరిష్కరించడానికి సహాయం అందించి, అలాగే పోలింగ్ స్టేషన్లో మెరుగైన వసతులు ఉండేట్లు చూడాలి. హైదరాబాదులో ఓటు హక్కు ఉన్నవారు తమ ఓటు హక్కు ను వినియోగించుకునేలా ప్రేరేపించడంపై తక్షణ దృఎష్టి కేంద్రీకరించబడినప్పటికీ, ఇతర రాష్ట్రాల ఉద్యోగులు వారి ఓట్లను వారి ప్రస్తుత నివాస స్థలానికి బదిలీ చేయడానికి వీలు కల్పించడం దీర్ఘకాలిక లక్ష్యం. హైదరాబాద్, తరచుగా మినీ ఇండియాగా పిలువబడుతుంది, దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఐటీ ఉద్యోగులు ఉన్నారు. వారిలో చాలా మందికి వారి స్థానిక రాష్ట్రాలలో ఓటు హక్కు ఉంది, స్థానిక ఎన్నికల ప్రక్రియలలో వారి ప్రమేయాన్ని పరిమితం చేస్తుంది. ఓటు వేసే కొద్దిమంది ఎలక్టోరల్ రోల్స్లో తమ పేర్లు లేకపోవడాన్ని కొన్నిసార్లు కనుగొంటారు, మరికొందరు తమ ఓటు యొక్క ప్రాముఖ్యతను ప్రశ్నిస్తారు. ఈ సారి జరుగుతున్న తెలంగాణ ఎన్నికల్లో కొత్తగా మూడు శాతం ఓటర్లు 18 నుంచి 19 వయస్సు వారు. గుర్తించబడని విషయం ఏమిటంటే ఎక్కువగా 9.8 లక్షల మంది కొత్తగా ఓటు నమోదు చేసుకున్నవారు, టర్నౌట్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్ అని పిలువబడే భారత ఎన్నికల సంఘం ప్రారంభించిన ప్రతిష్టాత్మకమైన కొత్త వ్యూహం, ఇది సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్తో ప్రారంభమైన పోల్ వాచ్డాగ్ జోక్యాల శ్రేణిలో తాజాది, 2010లో ఎలక్టోరల్ పార్టిసిపేషన్ కార్యక్రమం ఫలితంగా 2014 లోక్సభ ఎన్నికలలో భారతదేశం ఓటింగ్ రికార్డును సృఎష్టించింది. 2009లో, ఓటింగ్ శాతం 58%గా ఉంది, ఇది 2014లో 66.4%కి పెరిగింది, మరియు 2019లో 67.6%కి పెరిగింది. ఇప్పుడు, ఎలెక్షన్ కమిషన్ దానిని 70% దాటాలని భావిస్తోంది. భారత ఎన్నికల కమిషన్ టర్నౌట్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్ ద్వారా ఓటర్లకు చేయూత నిస్తుంది ఇది 2024 లోక్సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన ఓటర్ ఔట్రీచ్ కార్యక్రమం. నాలుగు కీలక రంగాలపై దృఎష్టి సారించడం ద్వారా ఓటరు ఓటింగ్ శాతాన్ని 70% దాటించడమే దీని లక్ష్యం. ఓటరు నమోదు: లక్షలాది మంది అంతర్గత వలసదారులను శక్తివంతం చేసే ఓటర్ల జాబితా రిమోట్ ఓటింగ్ యొక్క కఠినమైన సవరణ. ఓటరు అవగాహన: ఎలా నమోదు చేసుకోవాలి, ఎలా ధృవీకరించాలి, ఓటు వేయాలి, ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులను ఎలా నివేదించాలి వంటి ఎన్నికల భాగస్వామ్యానికి సంబంధించిన అన్ని అంశాలను కవర్ చేసే సమగ్ర ఓటరు విద్యా ప్రచారం. ఆన్లైన్ నమోదు, పోలింగ్ స్టేషన్ స్థానం, ఓటరు హెల్ప్లైన్ మొదలైన వివిధ సేవలను, ఓటర్లకు సమాచారాన్ని అందించే వినియోగదారు-స్నేహపూర్వక మరియు అందుబాటులో ఉండే ఐసిటి ప్లాట్ఫారమ్.

సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం 2009లో ప్రారంభించబడింది, ఇది భారతదేశంలో ఓటరు అవగాహన వ్యాప్తి చేయడం, ఓటరు అక్షరాస్యత ప్రోత్సహించడం కోసం ఓటరు అవగాహన కోసం ఎన్నికల కేంద్రం యొక్క ప్రధాన కార్యక్రమం. స్వీప్ కార్యక్రమం రాష్ట్రం



లోని సామాజిక-ఆర్థిక, సాంస్కృఎతిక మరియు జనాభా ప్రొఫైల్తో పాటు మునుపటి రౌండ్ల ఎన్నికలలో ఎన్నికల భాగస్వామ్య చరిత్ర వాటి అభ్యాసం ప్రకారం రూపొందించబడిన బహుళ సాధారణ మరియు లక్ష్య జోక్యాలపై ఆధారపడి ఉంటుంది. ఓటర్ హెల్ప్లైన్ యాప్ 2019లో ప్రారంభించబడింది, దేశ వ్యాప్తంగా ఉన్న ఓటర్లకు ఒకే పాయింట్ సర్వీస్ మరియు ఇన్ఫర్మేషన్ డెలివరీని అందించే మొబైల్ అప్లికేషన్. ఓటర్ల జాబితాలో తమ పేరును ధృఎవీకరించడానికి, ఆన్లైన్లో నమోదు చేసుకోవడానికి, దిద్దుబాట్ల కోసం దరఖాస్తు చేసుకోవడానికి, ఓటరు ఐడి కార్డులను డౌన్లోడ్ చేసుకోవడానికి, ఎన్నికల సంబంధిత సమాచారాన్ని పొందడానికి, ఫిర్యాదులను నమోదు చేయడానికి నిజ-సమయ ఓటరు టర్న్ అవుట్ డేటాను పొందడానికి యాప్ ఓటర్లను అనుమతిస్తుంది.

ఎక్కువ మంది ప్రజలు ఓటు వేసినప్పుడు, ఎన్నికల ఫలితాలు మొత్తం జనాభా యొక్క అభీష్టాన్ని బాగా ప్రతిబింబిస్తాయి. ఎన్నికైన ప్రజాప్రతినిధులకు పాలించడానికి బలమైన ఆదేశం ఉంది మరియు ప్రభుత్వ చట్టబద్ధత మెరుగుపడుతుంది. ఎక్కువ మంది ప్రజలు ఓటు వేసినప్పుడు, ఎన్నికైన వ్యక్తులు ఓటర్లకు మరింత జవాబుదారీగా ఉంటారు. జనాభాలో ఎక్కువ భాగం నిమగ్నమై చూస్తున్నారని తెలిసినప్పుడు రాజకీయ నాయకులు తమ నియోజకవర్గాల అవసరాలు ఆందోళనలకు ప్రతిస్పందించే అవకాశం ఉంది. ఎక్కువ మంది ప్రజలు ఓటు వేసినప్పుడు, వివాదాస్పద లేదా వివాదాస్పద ఎన్నికల అవకాశాలను తగ్గించడం ద్వారా రాజకీయ స్థిరత్వం పెరుగుతుంది. ఎన్నికలు నిష్పక్షపాతంగా మరియు సమ్మిళితమైనవిగా పరిగణించబడినప్పుడు, అది నిరసనలు, అశాంతి లేదా ప్రభుత్వ చట్టబద్ధతకు సవాళ్ల సంభావ్యతను తగ్గిస్తుంది. అంతేకాకుండా, ఎక్కువ మంది ప్రజలు ఓటు వేసినప్పుడు, విధానాలు జనాభా యొక్క విస్తృఎత ఏకాభిప్రాయాన్ని ప్రతిబింబించే అవకాశం ఉంది. ఎన్నుకోబడిన వ్యక్తులు విభిన్నమైన ఓటర్లకు విజ్ఞప్తి చేయాలని తెలిసినప్పుడు వివిధ ప్రయోజనాలను సమతుల్యం చేసే విధానాలను అనుసరించే అవకాశం ఉంది.

ఎక్కువ మంది ప్రజలు ఓటు వేసినప్పుడు, పౌర కర్తవ్య భావన పెంపొందుతుంది. ఎన్నికలలో పాల్గొనే వ్యక్తులు కమ్యూనిటీ సంస్థలు స్థానిక ప్రభుత్వ కార్యకలాపాలు వంటి పౌర జీవితంలోని ఇతర అంశాలలో ఎక్కువగా నిమగ్నమై ఉంటారు. ఎక్కువ మంది ప్రజలు ఓటు వేసినప్పుడు, అభ్యర్థులు రాజకీయ పార్టీలు వాస్తవ చర్చలలో పాల్గొనడానికి మరియు స్పష్టమైన విధాన ప్రతిపాదనలను అందించడానికి ఎక్కువ ప్రోత్సాహాన్ని అందిస్తాయి. నాణ్యమైన సమాచారం మరియు బలమైన చర్చలకు ప్రాప్యత కలిగి ఉన్నప్పుడు ఓటర్లు సమాచార నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. భారతదేశం ఓటరు అవగాహన కార్యక్రమాలు సాపేక్షంగా ఆలస్యంగా స్వీకరించినందున, ఈ అవగాహన నిరంతర మరియు తీవ్ర ప్రయత్నాలు చాలా కీలకమైనవి. ఓటరు విద్యా ప్రచారాలు పౌరులకు ఓటు యొక్క ప్రాముఖ్యత, ఎన్నికల ప్రక్రియ పాలనపై వారి ఓట్ల ప్రభావం గురించి తెలియజేయడంపై దృఎష్టి పెట్టాలి. ఈ ప్రచారాలను టీవీ, రేడియో, సోషల్ మీడియా, కమ్యూనిటీ ఔట్రీచ్ ప్రోగ్రామ్లతో సహా వివిధ మాధ్యమాల ద్వారా నిర్వహించవచ్చు.

ఎలక్టోరల్ రోల్స్ యొక్క క్రమబద్ధమైన మరియు కఠినమైన సవరణ, ముఖ్యంగా ఎన్నికల తేదీకి దగ్గరగా ఉండటం చాలా అవసరం. ఓటరు జాబితా నుండి చనిపోయిన, గైర్హాజరైన లేదా నకిలీ పేర్లను తొలగించడం మరియు అర్హులైన పౌరులను జోడించడం ద్వారా ఓటరు బేస్ ఖచ్చితంగా జనాభాను ప్రతిబింబిస్తుందని నిర్ధారిస్తుంది. ఈ ప్రక్రియను క్రమబద్ధీకరించడంలో సాంకేతికత ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

పోలింగ్ స్టేషన్ల భౌతిక సౌలభ్యానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడం, వేచి ఉండే సమయాన్ని తగ్గించడం మరియు ఓటింగ్ ప్రక్రియను పౌరులకు మరింత సౌకర్యవంతంగా చేయడం ద్వారా ఓటింగ్ సౌలభ్యాన్ని మెరుగుపరచండి. సాంకేతికత వినియోగం కూడా ఓటింగ్ ప్రక్రియను క్రమబద్ధీకరించడంలో సహాయపడుతుంది. ఓటర్లను చైతన్యపరిచేందుకు రాజకీయ పార్టీలు బలవంతపు అజెండాలు, అభ్యర్థులను ప్రదర్శించాలి. ఇందులో చర్చలు, టౌన్ హాల్లు మరియు ముఖ్యమైన సమస్యలపై చర్చలు ఉండాలి. చట్టసభ సభ్యులను జవాబుదారీగా ఉంచడంలో అధిక ఓటర్ ఓటింగ్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పండి. వారి ఓట్లు ఎన్నికైన అధికారుల పనితీరును మరియు దేశం యొక్క మొత్తం పాలనను నేరుగా ప్రభావితం చేస్తాయని అర్థం చేసుకోవడానికి పౌరులను ప్రోత్సహించండి.

యువత ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనేలా యువ ఓటర్లను ప్రోత్సహించండి. విద్యార్థులకు వారి ఓటింగ్ హక్కులు మరియు బాధ్యతల గురించి అవగాహన కల్పించడానికి కళాశాలలను నిమగ్నం చేయాలి. కమ్యూనిటీ నాయకులు సంస్థలు వారి కమ్యూనిటీల్లో ఓటర్లను సమీకరించడంలో పాత్ర పోషించేలా ప్రోత్సహించండి. ఓటింగ్ శాతాన్ని పెంచడంలో అట్టడుగు స్థాయి ప్రయత్నాలు ప్రత్యేకించి ప్రభావవంతంగా ఉంటాయి.

ప్రపంచంలోని సగం దేశాలు - భారతదేశంతో సహా - 60%-79% ఓటింగ్ బ్యాండ్ పరిధిలోకి వస్తాయి. భారతదేశం ఒక ప్రముఖ ఆర్థిక, దౌత్య శక్తిగా తనను తాను స్థాపించుకోవడంలో వేగవంతమైన పురోగతిని సాధించిన తరుణంలో, ప్రజాస్వామ్య ఎన్నికలలో 80% పోలింగ్ను చూసే దేశాల శ్రేష్టమైన క్లబ్లోకి రావాలని కోరుకోవాలి.

# ముదిరాజుల చైతన్య ఓటుబ్యాంకుగా మారాలి

డా.పోలం సైదులు ముదిరాజ్,
9441930361.

- సమస్యల పరిష్కారాలకు నిరసన గళాలు ఎలుగెత్తాలి
- తెలంగాణ లో ముదిరాజులు అత్యధిక జనాభా ఉన్నా అన్నింటా వెనుకబాటు
- జనాభా ప్రాతిపదికన స్థానాలను ప్రకటించని పార్టీలు
- నిరాశలో మునిగి తేలుతున్న ముదిరాజులు
- అంతర్గతంగా అదినాయకత్వంతో చర్చించి నిర్ణయాలు చేయాలి

తెలంగాణరాష్ట్రంలో గత నాలుగైదుసంవత్సరాల నుండి సామాజికమాధ్యమాల పుణ్యమా మరియు అక్షరాస్యత కారణంగా కనివిని ఎరగని రీతిలో చాలా మార్పులొచ్చి చైతన్యం పరిగెడుతుందని చెప్పవచ్చు. అందులో భాగంగానే ఈ సాధారణఎన్నికల నేపథ్యంలో ప్రస్తుత అధికారిక పార్టీ తమ అసెంబ్లీ స్థానాలను ప్రకటించడంతో అందులో అతిపెద్ద సామాజికవర్గమైన ముదిరాజులకు ఒక్క సీటుకూడా కేటాయించకపోవడంతో పార్టీలకు, సంఘాలకు అతీతంగా యావత్తు ముదిరాజ్ ప్రజానికం ఎక్కడికక్కడ స్వచ్ఛందంగా మమేకమై తమ నిరసన గళాలను వెలిగెత్తి చూపడం అందరికీ తెలిసిందే. కానీ రాజకీయపార్టీలు ముదిరాజ్ సామాజికవర్గంలోని నాయకులను ఆకర్షించి ఓటుబ్యాంకు రాజకీయాలు చేయడం ఒక్కెత్తైతే రాజకీయాలలోకి వెళ్లాలని ఆకాంక్షతో సరైనకోసం వేచి చూస్తూ వివిధ రాజకీయ పార్టీలలో చేరడం యావత్తు సమాజంచూస్తూనే ఉన్న ది. వారు రాజకీయంగా ఎదగడం తప్పుకాదు కానీ జాతిని వాడుకొని, స్వప్రయోజనాలను ఆశించి ముందుకెళితే జాతికి ద్రోహంచేసిన వారవు తారన్నది సత్యం. ఏ ఒక్క సామాజికవర్గం ఓట్లతో రాజకీయనాయకుడు చలామణి కావడం అసాధ్యం. అందరికీ సామాజికన్యాయం చేస్తూ సమన్వయం చేయాల్సి ఉంటుంది. అలాగే ఒక సామాజికవర్గానికి నాయకత్వం వహించేవారు కులక్షేమం, సంక్షేమం, అభివృద్ధికి పాటుపడుతూ ఆయా సామాజికవర్గానికి ఏ విషయంలోనైనా అన్యాయం జరిగితే తమ హక్కుల సాధనకోసం విభిన్నమార్గాలలో ప్రభుత్వాలపై పోరాటాలుచేస్తూ, రాజకీయనాయకులను తయారుచేసే పరిశ్రమలుగా పనిచేయాల్సిఉంటుంది. అలాంటప్పుడు మాత్రమే ఆయాకులాలకు మేలుజరగడం జరుగుతుంది. ప్రస్తుత తెలంగాణరాష్ట్రంలో ముదిరాజులు అత్యధిక జనాభా కలిగిఉండి సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎంతో వెనుకబాటు తనానికి గురవుతూ, ప్రత్యేకంగా రిజర్వేషన్ విషయంలో ఎన్నో ఏళ్లనుండి అన్యాయానికి గురవుతూ, మత్స్యశాఖలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, కొన్ని గ్రామాలలో ఇప్పటికి సామాజిక బహిష్కరణలకు గురవుతూ, చరిత్ర, సాహిత్యపరంగా కృషిచేయక పోగా కనుమరుగడవడానికి కారకులవుతారని ప్రభుత్వాలపై ముదిరాజులు ఒక అభిప్రాయాన్ని కలిగిఉన్నారు. ఆ క్రమంలో రాష్ట్ర ముదిరాజుసంఘాలన్నీ జాతిని తమ పరిధిమేరకు చైతన్యంచేస్తూ వస్తున్నప్పుడు ప్రస్తుత ఎన్నికలదృఎష్ట్యా ప్రధాన రాజకీయపార్టీలు జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ స్థానాలను ప్రకటిస్తార నుకుంటే ముదిరాజులకు నిరాశే మిగిలింది. ఆ పరిస్థితులలో రాష్ట్ర ముదిరాజు లంతా రాజ్యాధికారంలో ముదిరాజులకు అన్యాయం జరుగుతుందని గ్రహించి, ఎక్కడికక్కడ భారీసంఖ్యలో పాల్గొని సభలు, సమావేశాలు ఏర్పాటుచేసుకొని ముదిరాజుల పౌరుషాన్ని మరియు సమైక్యతను యావత్ తెలంగాణరాష్ట్రానికి తెలియజేయడం జరిగింది. దాని ఫలితంగానే ముదిరాజులలోని రాజకీయనాయ కులు తమని ఆదరిస్తున్న పార్టీలలోచేరి ఎన్నికలబరిలోకి దిగాలనుకోవడం జరిగింది. కానీ భిన్న రాజకీయపార్టీలలో చేరి ముదిరాజులను గందరగోళానికి గురిచేయడంతో యావత్తు ముదిరాజు ప్రజానీకం తమ సామాజికవర్గ నాయకులపై ఒకింత అసహనం వ్యక్తపరుస్తున్నారన్నది వాస్తవం. ఈ విషయంలో ముదిరాజులు తమ ఓటును వినియోగించుకోవడంలో మరొకసారి సరైన సమయంలో ఆలోచిస్తూ, సరైన నిర్ణయాలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. రాష్ట్రంలో దాదావు అన్ని రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించుకొని ఎన్నికల ప్రచారంలో నిమగ్నం అయిపోయాయి. ఇంకొక మాసంలోపే ఫలితాలు సైతం రాబోతున్నాయి. ఇక్కడ ఇంకొక ప్రత్యేకమైన విషయాన్నీ గమనిస్తే ఎన్నికలలో గెలిచి చట్టసభలలో మాట్లాడాలంటే సైతం తమ అధినాయకత్వం సలహా, సూచనల అనుమతులతో కొంత పరిమిత స్థాయిలో మాట్లాడాల్సి ఉంటుంది. ఏదైనా ఒక సామాజికవర్గానికి చెంది, తమ కులానికి ఏమన్నా చేయాలనుకుంటే అంతర్గతంగా అదినాయకత్వంతో చర్చించి, అభివృఎద్ధికై కొన్ని సంచలన నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇలాంటప్పుడు ముదిరాజు నాయకులు బరిలో ఉన్నచోట అతనిని ఒక సామాజికవర్గానికి చెందినవాడిగా ముద్రవేయ కుండా గెలిపించుకోవడానికి కులాలకు, సంఘాలకు, పార్టీలకతీతంగా ఆయా నియోజకవర్గాలలో ముదిరాజు లు అంతర్గతంగా ప్రత్యేక శ్రద్ధవహిస్తూ చట్టసభలలోకి పంపడానికి తీవ్రమైన కృఎషిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఎందుకంటే మన కమ్యూనిటీకి చెందిన నాయకులు చట్టసభలలో ఉంటే ముదిరాజులసమస్యలపై చర్చించడానికి వెసులుబాటు దొరుకుతుంది. అలాగే ముదిరాజు సామాజికవర్గానికి చెందిన ఎవరైనా తమ సమస్యలను నేరుగా చెప్పుకునే అవకాశం సైతం లేకపోలేదు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజు అభ్యర్థులు ఏఏ నియోజకవర్గాలలో ఏ పార్టీల నుండి పోటీ చేస్తున్నారో తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది. ఒక్కచోటనే ఒకరికిమించి పోటీ చేసినప్పుడు అందులో సమర్థుడైన వ్యక్తిని గెలిపించుకోవడానికి ప్రయత్నించాల్సిన అవసరం ఉన్నది. అభ్యర్థులు, వారి పార్టీలు మరియు స్థానాలను పరిశీలిస్తే.... రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షపార్టీగా పేరొంది అధికారద్వేయంతో బరిలోకి నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీలో ముదిరాజులకు నలుగురికి అవకాశం కల్పించారు. అందులో గోషామహల్ నుండి సునీత రావు ముదిరాజ్, మక్తల్ నియోజకవర్గం నుండి వాకిటి శ్రీహరి ముదిరాజ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి కస్తూరి నరేందర్ ముదిరాజ్ పఠాన్ చెరు నియోజకవర్గం నుండి నీలం మధు ముదిరాజ్ బరిలోకి దిగడం జరిగింది.

భారతీయ జనతా పార్టీలో ఆరుగురికి అవకాశం కల్పించారు. అందులో ముఖ్యంగా దాదావు రెండుదశాబ్దాల రాజకీయ అనుభవం కలిగి, ప్రస్తుత రాష్ట్రంలో బీసీ సామాజికవర్గంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈటల రాజేందర్ గారికి హుజురాబాద్ మరియు గజ్వేల్ రెండుస్థానాలలో అవకాశం కల్పించగా, షాద్నగర్ నియోజకవర్గం నుండి అందే బాబయ్య ముదిరాజ్, చంద్రయాన్ గుట్ట నియోజకవర్గం నుండి ఊరడి సత్యనారాయణ ముదిరాజ్, సికింద్రాబాద్ నియోజకవర్గం నుండి మేకల సారంగపాణి ముదిరాజ్ మరియు మెదక్ నియోజకవర్గం నుండి పంజా విజయ్ కుమార్ ముదిరాజ్ గారు పోటీచేయడం జరుగుతుంది.

బహుజన సమాజ్ పార్టీ నుండి ఆరుగురికి అవకాశం కల్పించగా అందులో తాండూర్ నియోజకవర్గం నుండి బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్, వనపర్తి నియోజకవర్గం నుండి నాగమోని చెన్నరాములు ముదిరాజ్, సిరిసిల్ల నియోజకవర్గం నుండి పిట్టల భూమేష్ ముదిరాజ్, వర్ధన్నపేట నియోజకవర్గం నుండి డాక్టర్ గుండాల మదన్ కుమార్ ముదిరాజ్, షాద్నగర్ ముదిరాజ్ నియోజకవర్గం నుండి పసువుల ప్రశాంత్ ముదిరాజ్ మరియు నాగార్జునసాగర్ నియోజకవర్గం నుండి లోకనబోయిన రమణ ముదిరాజ్ ఎన్నికల బరిలో నిలవడం జరిగింది.

వీరే కాకుండా స్వతంత్ర అభ్యర్థులుగా మరికొంతమంది బరిలోకి దిగడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తుంది. కావున ముదిరాజులు ఎవ్వరు ఏ పార్టీ నుండి పోటీ చేసినప్పటికీ ఆయా నియోజకవర్గాలలో ముదిరాజులంతా ఏకమై తమ ఓటుబ్యాంకును అంతర్గతంగా తమ ముదిరాజ్ అభ్యర్థికి మాత్రమే వినియోగించుకునేటట్లు ప్రణాళికలు రచించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రస్తుత సాధారణ ఎన్నికలలో ఏవో కొన్ని పార్టీలు కొంతమంది ముదిరాజులకు అవకాశాన్ని కల్పించినప్పుడు వారిని గెలిపించుకొని చట్టసభలలో మన సమస్యల పరిష్కారాలకు మార్గాలు వేసుకోవాలని ఆశిద్దాం.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబయి: అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాల మధ్య దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం స్వల్ప నష్టాలతో ప్రారంభమయ్యాయి. ఉదయం 9:21 గంటల సమయంలో సెన్సెక్స్ () 96 పాయింట్ల నష్టంతో 64,879 దగ్గర ట్రేడవుతోంది. నిఫ్టీ () 28 పాయింట్లు కుంగి 19,415 వద్ద కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 83.26 దగ్గర ప్రారంభమైంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, ఏషియన్ పెయింట్స్, విప్రో, టాటా స్టీల్, జేఎస్డబ్ల్యూ స్టీల్, ఎంఅండ్ఎం, ఎల్అండ్టీ, హెచ్సీఎల్ టెక్, నెస్లే ఇండియా, మారుతీ షేర్లు లాభాల్లో ఉన్నాయి. టెక్ మహీంద్రా, భారతీ ఎయిర్టెల్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, రిలయన్స్, హెచ్యూఎల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, సన్ఫార్మా, ఐటీసీ, బజాజ్ ఫిన్సర్వ్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి.

అమెరికా మార్కెట్లు బుధవారం మిశ్రమంగా ముగిశాయి. ఐరోపా మార్కెట్లు లాభాల్లో స్థిరపడ్డాయి. నేడు ఆసియా-పసిఫిక్ మార్కెట్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. బుధవారం మూడు నెలల కనిష్ఠానికి చేరిన చమురు ధరలు ఈరోజు మరింత కిందకు వెళ్లాయి. బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 79.80 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు () బుధవారం రూ.84.55 కోట్లు విలువ చేసే భారత ఈక్విటీలను విక్రయించారు. దేశీయ సంస్థాగత మదుపర్లు (ḍ) రూ.524.47 కోట్లు విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు.

### 143 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
### 48 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

నిఫ్టీ 48 పాయింట్లు కోల్పోయి 19,395 వద్ద స్థిరపడింది.
బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్ : మహీంద్రా అండ్ మహీంద్రా (4.09%), పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (1.67%), ఇండస్ ఇండ్ బ్యాంక్ (1.31%), టాటా మోటార్స్ (1.06%), ఎల్ అండ్ టీ (1.00%).
టాప్ లూజర్స్ : హిందుస్థాన్ యూనిలీవర్ (-1.56%), టెక్ మహీంద్రా (-1.49%), ఇన్ఫోసిస్ (-1.22%), రిలయన్స్ (-1.11%), బజాజ్ ఫైనాన్స్ (-1.00%).

# బిజినెస్

## తెలంగాణలో ఓక్స్మిత్ విస్కీ ఆవిష్కరణ




హైదరాబాద్ : ప్రీమియం స్పిరిట్స్ ప్రపంచంలోనే అగ్రశ్రేణి సంస్థ అయిన బీమ్ సంటొరీ సంస్థ తెలంగాణలో కొత్తగా ఓక్స్మిత్ 180 మిల్లీలీటర్ల ప్యాక్లను ఆవిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. ఓక్స్మిత్ఎ పోర్ట్ఫోలియోలో ఇది సరికొత్త ఐకానిక్ ఆవిష్కరణ. 2019 డిసెంబర్ నెలలో భారతదేశంలో ఆవిష్కరించినప్పటి నుంచి ఓక్స్మిత్ఎ దేశంలో విజయవంతంగా తన పయనం కొనసాగిస్తోంది. ఇప్పుడు ఓక్స్మిత్ఎ మరింత సులభంగా అందుబాటులో ఉండేలా 180 మిల్లీలీటర్ల ప్యాకేజిలో తీసుకొచ్చింది. అత్యుత్తమ జపనీస్ కళానైపుణ్యాన్ని సెలబ్రేట్ చేసుకుంటూ, ప్రీమియం ఇండియన్ విస్కీ క్యారెక్టర్ ను చాటుకుంటూ, మరింత ఎక్కువ మందికి అందుబాటులో ఉండే ఆఫర్ ను అందించడమే ఈ విస్తరణ లక్ష్యం.
జెన్-జెడ్, మిలీనియల్స్ యొక్క అభివృద్ధి చెందుతున్న ప్రాధాన్యతలు, ఆకస్మిక సామాజిక సందర్భాలకు గుర్తింపుగా, విస్తృత విస్తరణ ప్రణాళికలతో ఈ వినూత్న ప్యాక్లను తెలంగాణ మార్కెట్లో ప్రవేశపెట్టడానికి సిద్ధంగా ఉంది. భారతీయ విస్కీ కథనాన్ని పునర్నిర్వచించడమే ఈ ప్రయోగం లక్ష్యం, ఇది మరింత పోర్టబుల్గా ఉండి, సాధారణ వేడుకలకు సరిగ్గా సరిపోతుంది.

## ఢిల్లీలో వివో అతిపెద్ద కస్టమర్ సెంటర్




న్యూఢిల్లీ - విశ్వసనీయమైన ప్రపంచ స్మార్ట్ఫోన్ బ్రాండ్ వివో లీనమయ్యే రిటైల్ అనుభవాన్ని అందించాలనే దృఢ నిబద్ధతతో ఈరోజు ఢిల్లీలో తన మొదటి మరియు అతిపెద్ద అనుభవపూర్వక స్టోర్ను ప్రారంభించింది. వివో ఇండియా దేశం అంతటా 200 కంటే ఎక్కువ స్టోర్లతో విశేషమైన ఉనికిని చాటుకుంటూ, గుజరాత్కు చెందిన ప్రముఖ రిటైల్ మొబైల్ ఫోన్ చైన్ అయిన కోర్ మొబైల్తో వ్యూహాత్మకంగా భాగస్వామ్యం కలిగి ఉంది.
రెండు అంతస్తుల్లో విస్తరించి ఉన్న ఈ ఇంటిగ్రేటెడ్ సేల్స్ అండ్ సర్వీస్ స్టోర్ 2800 చదరపు అడుగుల కంటే ఎక్కువ రిటైల్ ప్రాంతాన్ని కలిగి ఉంది, ఇది ఆల్ ఇన్ వన్ అనుభవాన్ని అందిస్తుంది. ఇది సేవా కేంద్రం కోసం ప్రత్యేక స్థలం మరియు ఉత్పత్తి అనుభవాలు, వినియోగదారు నిశ్చితార్థం, ప్రీమియం సేవలు, ఉపకరణాలు, ఐఓటి, ఎక్స్ సిరీస్ గేమింగ్, తక్కువ-కాంతి ఫోటోగ్రఫీ, డార్క్ జోన్ మరియు పోర్ట్రెయిట్ ఫోటోగ్రఫీ కోసం కార్యాచరణ జోన్లను కలిగి ఉంటుంది. ఉత్పత్తి కీలక ఫీచర్లను పరీక్షించడానికి ఎక్స్ మరియు వి సిరీస్ ఉత్పత్తి లాంచ్ల సమయంలో వినియోగదారులకు ప్రత్యేక వరాష్లలో పాల్గొనే అవకాశం కూడా ఉంటుంది.

## నయారా ఎనర్జీ 'సబ్ కి జీత్ గ్యారెంటీడ్'




ముంబై : ప్రముఖ డౌన్స్ట్రీమ్ ఎనర్జీ కంపెనీ అయిన నయారా ఎనర్జీ తమ వినియోగదారులకు ప్రత్యేకమైన మరియు రివార్డింగ్ అనుభవాన్ని అందించాలనే లక్ష్యంతో తమ వార్షిక ప్రత్యేక పండుగ పథకం 'సబ్ కి జీత్ గ్యారెంటీడ్'ని ఈరోజు ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, ప్రతి కస్టమర్ ప్రత్యేక పండుగ సీజన్ను ఆస్వాదించడమే కాకుండా రూ. 200/- మరియు అంతకంటే ఎక్కువ పెట్రోల్ కొనుగోళ్లపై రూ.1000/- వరకు హామీ ఇవ్వబడిన ఇంధన వోచర్లను కూడా అందుకుంటారు. ఇంధన వోచర్లతో పాటు, కస్టమర్లు స్మార్ట్ఫోన్లుల, 2 వీలర్ల నుండి కార్ల వరకు అనేక రకాల వస్తువులతో సహా ఆకర్షణీయమైన బహుమతులను గెలుచుకునే అవకాశం కూడా ఉంటుంది. పండుగ సీజన్ అంతటా , నయారా ఎనర్జీ తమ వినియోగదారులకు సమృద్ధిగా ఆనందం మరియు వేడుకలను అందించడానికి అంకితం చేయబడింది. 'సబ్ కి జీత్ గ్యారెంటీడ్' పథకంతో మా ప్రధాన లక్ష్యం వేడుకలతో అంతర్గతంగా ముడిపడి ఉన్న ఆనందం మరియు ఉత్సాహాన్ని పెంచడం. ఈ కార్యక్రమం , మా వినియోగదారులకు అసాధారణమైన పండుగల సీజన్ను అందించడంలో మా అచంచలమైన నిబద్ధతను నొక్కి చెబుతుంది అని నయారా ఎనర్జీ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మధుర్ తనేజా అన్నారు.

## మహీంద్రా లాజిస్టిక్స్ ఓఎన్డిసి నెట్వర్క్ సేవలు

భారతదేశం, నవంబర్ 9, 2023: భారతదేశంలోని ప్రముఖ ఇంటిగ్రేటెడ్ థర్డ్-పార్టీ లాజిస్టిక్స్ సర్వీస్ ప్రొవైడర్లలో ఒకటైన మహీంద్రా లాజిస్టిక్స్ లిమిటెడ్, ఓఎన్డిసి నెట్వర్క్ సేవలను ప్రారంభించింది మరియు దాని కార్యకలాపాలను ప్రారంభించింది. మహీంద్రా లాజిస్టిక్స్ ఓఎన్డిసి అమ్మకందారులందరికీ అదే రోజు మరుసటి రోజు ఇంట్రా-సిటీ పిక్-అప్ మరియు డెలివరీ సేవలను అందిస్తుంది. సంస్థ దీనిని ఇంటర్-సిటీ ఎక్స్ప్రెస్ పార్శిల్, ఫుల్ ట్రక్ లోడ్ మరియు మొబిలిటీ సేవలతో సహా పూర్తి స్థాయి సేవలకు విస్తరిస్తుంది. ్రా నెట్వర్క్లోని విక్రేతలు 19,000 పిన్ కోడ్లలో ఇంట్రా-సిటీ మరియు ఇంటర్-సిటీ డెలివరీని ఎనేబుల్ చేసే మహీంద్రా లాజిస్టిక్స్ యొక్క మొత్తం శ్రేణి సేవలకు ప్రాప్యతను కలిగి ఉంటారు. మహీంద్రా లాజిస్టిక్స్ లిమిటెడ్, ఎండి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, . రాంపప్రీణ్ స్వామినాథన్ మాట్లాడుతూ, ఓఎన్డిసి అనేది స్థానిక వాణిజ్యాన్ని సాధికారత మరియు ప్రజాస్వామ్యం చేయడానికి ఒక మార్గం బ్రేకింగ్ ప్రయత్న కార్యక్రమం. సమర్థవంతమైన లాజిస్టిక్స్ పూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడంలో కీలకమైనది. ఓఎన్డిసి నెట్వర్క్లో చేరినందుకు సంతోషిస్తున్నాము. మేము వాణిజ్యాన్ని వేగవంతం చేయాలనే ఓఎన్డిసి ని పంచుకుంటాము మరియు అనేక రకాల సేవలలో వారితో భాగస్వామిగా ఉన్నందుకు సంతోషిస్తున్నాము. మేము వినియోగదారులకు హైపర్-లోకల్ మరియు ఇంటర్-సిటీ ట్రాన్స్పోర్ట్ మరియు మొబిలిటీ సొల్యూషన్స్ మరియు టెక్నాలజీ ఇంటిగ్రేషన్ని అందిస్తాము. వారి అంతిమ కస్టమర్లతో. ప్లాట్ఫారమ్పై వినూత్న లాజిస్టిక్స్ సొల్యూషన్లను అందించడం ద్వారా వాణిజ్యాన్ని వేగవంతం చేయాలనే మా లక్ష్యం చివరికి వ్యాపారాలు మరియు వినియోగదారులకు రెండింటికీ ప్రయోజనం చేకూరుస్తుంది.

## త్రైమాసికంలో అత్యధిక ఆదాయం అందుకున్న రేమండ్

ముంబై : రేమండ్ త్రైమాసిక పనితీరుపై బలమైన త్రైమాసికంతో దాని వృద్ధి వేగాన్ని ధృవీకరిస్తూనే ఉంది వరుసగా 9వ త్రైమాసికం, ఇది రాబడి మరియు ఈబిటిఐడిఏ పరంగా అత్యధిక పనితీరును నమోదు చేసింది. లైఫ్ స్టైల్, రియల్ ఎస్టేట్ మరియు ఇంజినీరింగ్ వ్యాపారాల యొక్క ప్రతి మూడు నిలువులలో వృద్ధి కోసం దృష్టి కేంద్రీకరించబడిన విధానం, పంపిణీ మార్గాలను బలోపేతం చేయడం మరియు లైఫ్స్టైల్ వ్యాపారంలో ఎగుమతి ఆర్డర్లపై పెట్టుబడి పెట్టడం వంటి కీలకమైన డ్రైవర్ల అమలుతో సహాయపడింది. పండుగలు మరియు పెళ్లిళ్ల సీజన్లో ఆలస్యం కారణంగా వినియోగదారుల వ్యయ చక్రంలో వాయిదా వేసినప్పటికీ, ఆదాయం త్రైమాసికంలో 6% వృద్ధి చెంది, 16.5% ఆరోగ్యకరమైన ఈబిటిఐడిఏ మార్జిన్తో ఛ 2,321 కోట్లకు చేరుకుంది. ఉమ్మడి అభివృద్ధి నమూనా ఆధారంగా రెండు నివాస ప్రాజెక్టులను అభివృద్ధి చేయడం. మొత్తంగా, ముంబైలోని అత్యంత డిమాండ్ ఉన్న నివాస ప్రాంతాలలో ఉన్న రెండు ప్రాజెక్ట నుండి ఆదాయ సంభావ్యత ఛ 3,700 కోట్ల కంటే ఎక్కువగా ఉంటుంది.

## అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్లో బంపర్ హాలిడే షాపింగ్ సీజన్

బెంగళూరు: అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ ప్రోగ్రామ్లో భారతీయ ఎగుమతిదారులు వార్షిక బ్లాక్ ఫ్రైడే మరియు సైబర్ మండే (బిఎఫ్సిఎమ్) సేల్ ఈవెంట్ల సందర్భంగా మిలియన్ల సంఖ్య లో మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు ప్రదర్శించడానికి సిద్ధంగా ఉన్నారని అమెజాన్ ఈరోజు ప్రకటించింది. ఈ సంవత్సరం, వినియోగదారులకు గత సంవత్సరం ఈవెంట్ కంటే షాపింగ్ చేయడానికి ఎక్కువ రోజులు అందుబాటులో ఉంటాయి. భారతీయ ఎగుమతిదారులు అమెజాన్ యొక్క గ్లోబల్ వెబ్సైట్లలో 50,000 కొత్త ఉత్పత్తులను విడుదల చేశారు, ఇవి నవంబర్ 17న ప్రారంభమై నవంబర్ 27న ముగిసే సేల్ లో అందుబాటు లో ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా అమెజాన్ కస్టమర్లు హోమ్ మరియు కిచెన్, టాయ్, దుస్తులు, ఆరోగ్యం మరియు వ్యక్తిగత సంరక్షణ, కార్యాలయ ఉత్పత్తులు, ఆభరణాలు, అందం మరియు ఫర్నిచర్ సహా అనేక రకాల ఉత్పత్తులను భారతదేశవ్యాప్తంగా ఎగుమతి దారుల వద్ద కనుగొని ఆనందించగలరు. బ్లాక్ ఫ్రైడే మరియు సైబర్ మండే కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా హాలిడే సీజన్ ప్రారంభానికి గుర్తుగా జరిగే రెండు ముఖ్యమైన కార్యక్రమాలు మరియు ఈ సమయంలో కస్టమర్లు ఇంట్లో ఉపయోగించడానికి మరియు స్నేహితులు మరియు కుటుంబ సభ్యులకు బహుమతిగా ఇవ్వడానికి వస్తువులను చూస్తున్నారు. అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్తో భారతీయ ఎగుమతిదారులకు బహుళ పీక్ సీజన్లు లభిస్తున్నాయి

## ఓలా పరిమిత కాల దీపావళి ఆఫర్లు



బెంగళూరు : ఓలా ఎలక్ట్రిక్ భారత్ ఈవీ ఫెస్ట్లో భాగంగా ఈరోజు నుండి అద్భుతమైన దీపావళి ఆఫర్లను ప్రకటించింది. ఉచిత ఎక్స్టెండెడ్ బ్యాటరీ వారంటీ, ఎక్స్ఛేంజ్ బోనస్లు, సమగ్ర వారంటీపై భారీ తగ్గింపులు, లాభదాయకమైన ఫైనాన్సింగ్ డీల్స్, మరియు నవంబర్ 10 నుండి అన్ని స్కూటర్లపై అదనపు రూ 2,000 సహా రూ 26,500 వరకు విలువైన ఆఫర్లను కస్టమర్లు ఇప్పుడు పొందవచ్చు. ఎస్1 ప్రో జెన్-2 కొనుగోలు పై కస్టమర్లు ఇప్పుడు రూ7,000 విలువైన ఉచిత ఎక్స్టెండెడ్ బ్యాటరీ వారంటీని పొందవచ్చు. ఎస్1 ఎయిర్ మరియు ఎస్1 ఎక్స్+ కొనుగోలు పై ఎక్స్టెండెడ్ బ్యాటరీ వారంటీ మరియు కాంప్రిహెన్సివ్ ఎక్స్టెండెడ్ వారంటీ పై 50% వరకు తగ్గింపు పొందవచ్చు. ఎస్1 ప్రో జెన్-2ని కొనుగోలు చేసే కస్టమర్లు ఇప్పుడు కేవలం 2,000 చెల్లించడం ద్వారా కాంప్రిహెన్సివ్ ఎక్స్టెండెడ్ వారంటీకి (రూ 9,000 విలువ) అప్గ్రేడ్ చేసుకునే అవకాశం ఉంది.
కొనుగోలుదారులు కొన్ని బ్యాంక్ ల క్రెడిట్ కార్డ్లతో ఈఎంఐ విధానంలో ఓలా ఎలక్ట్రిక్ బైక్ లను కొనుగోలు చేస్తే రూ. 7,500 వరకు తగ్గింపును పొందవచ్చు. అలాగే, జీరో డౌన్ పేమెంట్, నో-కాస్ట్ ఈఎంఐ, జీరో-ప్రాసెసింగ్ ఫీజు, 5.99% తక్కువ వడ్డీ రేటు వంటి ఇతర ఆఫర్స్ కూడా ఉన్నాయి. అయితే, ఈ ఆఫర్లు దీపావళి వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయి.

## ఉత్తరాఖండ్లో క్టల్స్ డేటాసెంటర్లు




హైదరాబాద్, : ఆసియాలోనే అతిపెద్ద రేటెడ్-4 డేటాసెంటర్ కంపెనీ క్టల్స్ డేటాసెంటర్స్ లిమిటెడ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వంతో రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి మరియు క్టల్స్ డేటాసెంటర్స్ వ్యవస్థాపకుడు చైర్మన్ శ్రీధర్ పిన్నపురెడ్డి సమక్షంలో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. గ్రీన్ఫీల్డ్ ఎడ్జ్ డేటాసెంటర్ వచ్చే 8-10 సంవత్సరాలలో రాష్ట్రంలో 10 మెగావాట్ల సామర్థ్యం.
క్టల్స్ డేటాసెంటర్స్ లిమిటెడ్ చైర్మన్ శ్రీధర్ పిన్నపురెడ్డి మాట్లాడుతూ, ఉత్తరాఖండ్ రాష్ట్రం భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక ప్రాంతం, ఇది క్టల్స్ డేటాసెంటర్స్ కొనసాగుతున్న విస్తరణకు వ్యూహాత్మక ప్రదేశం. ఉత్తరాఖండ్ రాష్ట్రానికి గత 15 సంవత్సరాలుగా మిషన్ క్రిటికల్ బిజినెస్లను అందించడంలో మా నిరూపితమైన నైపుణ్యాన్ని తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నాము. క్టల్స్' డేటాసెంటర్ రాష్ట్రం యొక్క పెద్ద డిజిటల్ పర్యావరణ వ్యవస్థలో పొందుపరచబడుతుంది, ఇది మా సౌకర్యం చుట్టూ డేటా, మౌలిక సదుపాయాలు మరియు సాంకేతికతతో నడిచే వ్యాపారాల వృద్ధిని అనుమతిస్తుంది. మా ప్రతిపాదిత డేటాసెంటర్ 2,500 కోట్ల రూపాయల ప్రత్యక్ష మరియు పరోక్ష పెట్టుబడుల ప్రవాహాన్ని సులభతరం చేస్తుందని మరియు దాదాపు 1,000 ఉద్యోగాలను సృష్టిస్తుందని మేము ఆశిస్తున్నామన్నారు.
ఈ సందర్భంగా ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు, పరిశ్రమల పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి మరియు కొత్త ఉద్యోగాలను సృష్టించేందుకు ప్రగతిశీల కంపెనీలను ఆకర్షించడంలో ఉత్తరాఖండ్ విజయవంతమైందని అన్నారు. ఉత్తరాఖండ్లో క్టల్స్ డేటాసెంటర్స్ పెట్టుబడులు మరియు ఉనికి మా డిజిటల్ లక్ష్యాలతో చక్కగా సరిపోతాయి మరియు కంపెనీ ప్రపంచ స్థాయి స్థిరమైన డేటాసెంటర్లకు ప్రసిద్ధి చెందినందున మా ప్రయత్నాలను మరింత పెంచుతుందని తెలిపారు.
శ్రీ పిన్నపురెడ్డి ఇంకా మాట్లాడుతూ, మా ప్రాజెక్టు అన్ని సహాయాన్ని అందించినందుకు ఉత్తరాఖండ్ ప్రభుత్వానికి మేము కృతజ్ఞతలు. ప్రభుత్వం చేపట్టిన భారీ ఐటీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్యక్రమాలు రాష్ట్ర డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఊరటనిస్తాయి. ఈ ప్రాంతం యొక్క డిజిటల్ భవిష్యత్తుతో పాటు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థకు సహకరించడానికి మేము కట్టుబడి ఉన్నాము.

## డైసన్ ఎయిర్ర్యాప్తో పర్ఫెక్ట్ దీపావళి లుక్స్

: దీపావళి సీజన్లో, అనేక పార్టీలు, కార్డ్ రాతలు మరియు వేడుకలు చేసుకోవలసిన కారణంగా హెయిర్ స్టైలింగ్ రోజువారీ వ్యవహారం అవుతుంది. అయినప్పటికీ, తరచూ స్టైలింగ్ చేసుకోవడంతో మన జుట్టు దెబ్బ తింటుంది. అలాగే, ప్రతిసారీ సెలూన్కి వెళ్లడం చాలా సమయం తీసుకోవడంతో పాటు, ఖర్చు కూడా ఎక్కువ అవుతుంది. ఈ సమస్యలకు పరిష్కారాన్ని అందించేందుకు డైసన్ ఎయిర్ర్యాప్ మల్టీ-స్టైలర్ అందుబాటులోకి వచ్చింది. ఇది విపరీతమైన వేడితో జుట్టుకు నష్టం కలుగకుండా, శిరోజాలను బుజ్జగించేందుకు అత్యుత్తమ దీపావళి బహుమతిని అందిస్తోంది. డైసన్ 2023 పండుగ సీజన్ కోసం ప్రత్యేకంగా కొత్త పరిమిత-ఎడిషన్ బ్లూ బ్లష్ కలర్వేని ఆవిష్కరించింది. డైసన్ ఎయిర్ర్యాప్ మల్టీ-స్టైలర్ మీ హెయిర్స్టైల్లను రూపొందించడానికి మెరుగైన కోండా ఎయిర్ఫ్లోను ఉపయోగించుకునే రీ-ఇంజనీరింగ్ జోడింపులను కలిగి ఉంది. దాని వినూత్న సాంకేతికతతో, ఇది జాగ్రత్తగా చుట్టి, వంకరగా ఉంటుంది. ఉత్సవాల సమయంలో మీ జుట్టు పాయలు ప్రకాశవంతంగా ఉండేలా చూసుకుంటాయి. ఇది వారి జుట్టు ఆరోగ్యాన్ని మరియు స్టైల్ను ఆదరించే వారికి సరైన బహుమతిగా చేస్తుంది!



## ఏపీలో 3ఎఫ్ఆయిల్ పామ్ ఇంటిగ్రేటెడ్ గ్రీన్ఫీల్డ్
# ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ కాంప్లెక్స్

భారతదేశంలోని ప్రముఖ ఆయిల్ పామ్ కంపెనీలలో ఒకటైన 3ఎఫ్ ఆయిల్ పామ్, అవగాహన ఒప్పందానికి కొనసాగింపుగా, ఆంధ్రప్రదేశ్లో భారతదేశం యొక్క 1వ ఇంటిగ్రేటెడ్ గ్రీన్ఫీల్డ్ ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ కాంప్లెక్స్కు శంకుస్థాపన చేసినట్లు ఈరోజు ప్రకటించింది. రాష్ట్రంలోని రైతుల సుస్థిర అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ( ప్రభుత్వంతో ఒప్పందం చేసుఏకుంది.
తూర్పుగోదావరి నల్లజర్ల మండలం అయ్యవరం గ్రామంలోని ఈ ఆయిల్పామ్ ప్రాసెసింగ్ కాంప్లెక్స్కు భూమిపూజ శ్రీవారి సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీవ్యవసాయం, సహకారం, మార్కెటింగ్ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి, కాకాణి గోవర్ధన్ రెడ్డి - - పార్లమెంటు సభ్యుడు కోటగిరి శ్రీధర్, ఏలూరు -గోపాలపురం; శాసనసభ సభ్యుడు - తలారి వెంకట్రావు- దెందులూరు శాసనసభ సభ్యుడు . కొఠారి అబ్బయ్య చౌదరి - మరియు 3ఎఫ్ ఆయిల్ పామ్ ఎండి సంజయ్ గోయెంకాచుట్టుపక్కల గ్రామాల నుంచి 500 మందికి పైగా రైతులు హాజరయ్యారు.
3ఎఫ్ ఆయిల్ పామ్ మేనేజింగ్ డైరెక్టర్ సిఈఓసంజయ్ గోయెంకా మాట్లాడుతూ మేము ఒక సంచలనాత్మక ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నాము మరియు దేశంలోని మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ గ్రీన్ఫీల్డ్ ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ కాంప్లెక్స్ను ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేయడం ద్వారా భారతదేశ వ్యవసాయ-వ్యాపార ల్యాండ్స్కేప్ను విప్లవాత్మకంగా మార్చడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పామాయిల్ ఉత్పత్తి మరియు ప్రాసెసింగ్లో భారతదేశం యొక్క స్వయం సమృద్ధికి ఈ వెంచర్ అద్భుతంగా దోహదపడుతుందని మేము నమ్ముతున్నామన్నారు.



### గ్లోబల్ సస్టైనబుల్ సిటీస్ ఛాలెంజ్లో
## రెండు భారతీయ నగరాలు



బెంగళూరు,టట 9-మిలియన్ల డాలర్ల సస్టైనబుల్ సిటీస్ ఛాలెంజ్లో టాప్ 10 నగరాల్లో బెంగళూరు మరియు వారణాసి షార్ట్లిస్ట్ అయినట్లు టయోటా మొబిలిటీ ఫౌండేషన్ ప్రకటించింది. టయోటా మొబిలిటీ ఫౌండేషన్, ఛాలెంజ్ వర్క్స్ మరియు వరల్డ్ రిసోర్సెస్ ఇన్స్టిట్యూట్ మద్దతుతో జూన్ 2023లో ఛాలెంజ్ని ప్రారంభించింది, ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజల జీవితాలను మార్చగల సామర్థ్యంతో మొబిలిటీ ఫోకస్డ్ ఇన్నోవేషన్కు మద్దతు ఇవ్వడం ద్వారా నగరాలు భవిష్యత్తు కోసం సిద్ధం చేయడంలో సహాయపడే లక్ష్యంతో. ప్రవేశ వ్యవధిలో ప్రపంచవ్యాప్తంగా 46 దేశాల్లోని 150 నగరాల నుండి 200 కంటే ఎక్కువ ఎంట్రీలు వచ్చాయి. అవి 1) ఛాలెంజ్ ఫోకస్ 2) ఇన్నోవేషన్ 3) ఇంపాక్ట్ 4) భాగస్వామి సామర్థ్యం అనే నాలుగు కీలక ప్రమాణాలపై అంచనా వేయబడ్డాయి. షార్ట్లిస్ట్లో బ్రెజిల్, కొలంబియా, ఇండియా, ఇటలీ, మలేషియా, మెక్సికో, యునైటెడ్ కింగ్డమ్ మరియు యునైటెడ్ స్టేట్స్లోని నగరాలు ఉన్నాయి. భారతదేశం నుండి 50 కంటే ఎక్కువ ఎంట్రీలతో, షార్ట్లిస్ట్ చేయబడిన రెండు నగరాలు - బెంగళూరు మరియు వారణాసి కెపాసిటీ-బిల్డింగ్ అకాడమీకి ఆహ్వానించబడతాయి, అక్కడ వారు తమ పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి మద్దతు పొందుతారు. వారు వినూత్న నగర జట్ల పెద్ద నెట్వర్క్లో కూడా భాగమవుతారు. పది షార్ట్లిస్ట నుండి మూడు నగరాలు వారి స్వంత సిటీ ఛాలెంజ్లను ప్రారంభించడానికి ఎంపిక చేయబడతాయి మరియు 2024 మధ్యలో, మూడు విజేత నగరాలతో కలిసి పని చేయడానికి ప్రపంచ ఆవిష్కర్తల కోసం కాల్ ప్రారంభించబడుతుంది. ఆవిష్కర్తలు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడి నుండైనా ఉండవచ్చు - స్థానికంగా లేదా ప్రపంచంలో ఎక్కడైనా నివసిస్తున్నారు, కానీ పరిష్కారాలు తప్పనిసరిగా వర్తించేవి మరియు విజేత నగరాలకు అనుగుణంగా ఉండాలి.
ప్రతి నగరం కోసం ఇన్నోవేటర్లు 2024 చివరిలో ఎంపిక చేయబడతారు మరియు వారికి 2024-2026 మధ్య పరిష్కారాలను పరీక్షించడం మరియు పైలట్ రన్ చేయడం కోసం 2-సంవత్సరాల వ్యవధిలో 9 మిలియన్ల వరకు మద్దతు ఇవ్వబడుతుంది. 2026లో, ఆ సమయంలో తదుపరి అమలు కోసం విజేత ఇన్నోవేటర్లను ఎంపిక చేస్తారు.

## టైగర్ 3తో బిస్లరీ ప్రచారం




బ్లాక్బస్టర్ చిత్రం జవాన్తో పరిమిత-ఎడిషన్ ప్యాక్ల అద్భుతమైన విజయాన్ని ఆధారం చేసుకుని, బిస్లెరి తన తాజా భాగస్వామ్యాన్ని ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బాలీవుడ్ చిత్రం 'టైగర్ 3'తో ఆవిష్కరించడం గర్వంగా ఉంది, ఇందులో సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ మరియు కత్రినా కైఫ్ నటించగా, మనీష్ శర్మ దర్శకత్వం వహించారు మరియు ఆదిత్య చోప్రా నిర్మాతగా వ్యవహరించారు. ప్రత్యేకమైన బిస్లెరీ ఎక్ టైగర్ 3 పరిమిత-ఎడిషన్ ప్యాక్లు ఆకర్షణీయమైన ద్వయం సల్మాన్ ఖాన్ మరియు కత్రినా కైఫ్లను ప్రదర్శిస్తాయి. ఇది 250ఎంఎల్, 500ఎంఎల్, 1 లీటర్, 2 లీటర్లు మరియు 5 లీటర్లతో సహా అన్ని ప్రాధాన్యతలను అందించే విభిన్న పరిమాణాలలో అందుబాటులో ఉంటుంది. తుషార్ మల్హోత్రా, బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ మార్కెటింగ్ హెడ్, మాట్లాడుతూ టైగర్ 3తో బిస్లరీ యొక్క పరిమిత ఎడిషన్ భాగస్వామ్యంలో బాలీవుడ్ దిగ్గజాలు సల్మాన్ ఖాన్ మరియు కత్రినా కైఫ్లు ఉన్నారు, ఇది బ్రాండ్ ప్రేమను సృష్టించడానికి మా వినియోగదారులలో ఉత్సాహాన్ని సృష్టించడం మరియు క్షణంలో సంభాషణలను సృష్టించడం మా వ్యూహంలో భాగం. అని వివరించారు. టైగర్ 3తో బిస్లరీ అనుబంధం బాలీవుడ్ సినిమా వైభవానికి గుర్తుగా ఉంది, ఈ చిత్రాన్ని దాని అద్భుతమైన రూపంలో సెలబ్రేట్ చేసుకుంది. ఈ పరిమిత-ఎడిషన్ ప్యాక్లు సాధారణ మరియు ఆధునిక వాణిజ్య ఔట్లెట్లను కలుపుకుని దేశవ్యాప్తంగా ప్రచారం చేయబడతాయి. అలాగే, ఇది బిస్లరీ ఎట్ డోర్స్టెప్ యాప్ ద్వారా ఆన్లైన్లో అందుబాటులో ఉంటుంది.

## హైదరాబాద్ వచ్చేస్తున్న బర్గర్ సింగ్



హైదరాబాద్ : భారతదేశంలోని మూడవ అతిపెద్ద బర్గర్ చైన్ అయిన బర్గర్ సింగ్, విభిన్నమైన సంప్రదాయాలకు ప్రసిద్ధి చెందిన ప్రాంతాన్ని ఆదరిస్తూ, అత్యంత ఉత్సాహంతో హైదరాబాద్లో వ్యూహాత్మక ప్రయాణాన్ని ప్రారంభించింది. బ్రాండ్ ఈ శక్తి వంతమైన మార్కెట్లోకి దాని విస్తరణను ప్రకటించి నందుకు థ్రిల్గా ఉంది, దాని సంతకం భారతీయా కరించిన బర్గర్లను హైదరాబాద్ ప్రేక్షకుల వివేచనకు అందజేస్తుంది. బ్రాండ్ విస్తరణకు బాధ్యత వహించే బర్గర్ సింగ్ సహ వ్యవస్థాపకుడు రాహుల్ సేథ్ మాట్లాడుతూ, భారీ బర్గర్ సింగ్ పాన్-ఇండియా విస్తరణ వ్యూహంలో భాగంగా హైదరాబాద్లో విస్తరించడం మాకు ఒక వ్యూహాత్మక చర్య. మేము ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలతో భాగస్వామిగా ఉండటమే కాకుండా 4వ గిడ్డంగిని ప్రారంభించడంతో పాటు ఈ ప్రాంతంలో గణనీయమైన పెట్టుబడులు పెట్టేందుకు కూడా మేము ఎదురుచూస్తున్నాము. ఈ ఏడాది చివరి నాటికి 50 అవుట్లెట్లను (దక్షిణ భారతదేశంలో 20 ఉత్తర మరియు మధ్య భారతదేశంలో 30) తెరిచే విస్తరణ ప్రణాళికతో మరియు 150 కోట్లఆదాయ అంచనాతో, అత్యుత్తమ నాణ్యత మరియు ఆహ్లాదకరమైన రుచులను అందించడానికి బ్రాండ్ యొక్క నిబద్ధత దాని వినియోగదారులకు, స్పష్టంగా ఉంది.
బర్గర్ సింగ్ వ్యవస్థాపకుడు - సిఈఓ అయిన కబీర్ జీత్ సింగ్, మాట్లాడుతూ , మేము దక్షిణ భారతదేశంలోకి ఆసక్తితో వెంచర్ చేస్తున్నాము, మా ప్రత్యేక శ్రేణి భారతీయాకరించిన బర్గర్లను తాజా ప్రేక్షకులకు అందజేస్తున్నాము. బర్గర్ సింగ్ ఎల్లప్పుడూ లక్ష్యంగా పెట్టుకున్నాడు. వినయ పూర్వకమైన బర్గర్ను వంటల ఆనందంగా ఎలివేట్ చేయండి. ఈ వారసత్వాన్ని కొనసాగించడానికి మరియు ఈ డైనమిక్ ప్రాంతంలో మా పోషకుల హృదయాలను గెలుచుకోవడానికి మేము ఎదురుచూస్తున్నామన్నారు.

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
10 నవంబర్ 2023




# నేనే కనుక భారతీయురాలినై ఉంటేనా ?

- నితీశ్ కుమార్‌పై అమెరికా సింగర్ తీవ్ర వ్యాఖ్యలు
- జనాభా నియంత్రణపై నితీశ్‌కుమార్ వివాదాస్పద వ్యాఖ్యలు
- తానైతే నితీశ్ రాజీనామాకు డిమాండ్ చేసేదానినన్న మిల్బెన్
- బీహార్ వచ్చి సీఎం అభ్యర్థిగా బరిలో నిలిచేదానినని పేర్కొన్న సింగర్

న్యూయార్క్ : జనాభా నియంత్రణపై బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్న వేళ అమెరికా గాయకురాలు, ఆఫ్రికన్-అమెరికన్ నటి మేరీ మిల్బెన్ స్పందించారు. తాను కనుక భారత పౌరురాలిని అయి ఉంటే నితీశ్ రాజీనామాకు డిమాండ్ చేసి ఉండేదానినని పేర్కొన్నారు. బీహార్ చేరుకుని ముఖ్యమంత్రి పదవికి పోటీ చేసి ఉండేదానినని తెలిపారు. ఈ మేరకు తన ఎక్స్ హ్యాండిల్‌లో రాసుకొచ్చారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల అమెరికాలో పర్యటించినప్పుడు ఒక కార్యక్రమంలో ఆయన పాదాలను తాకి అందరి దృష్టిని ఆకర్షించారు మిల్బెన్. ధైర్యవంతురాలైన మహిళ బీహార్ సీఎంగా తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించవలసిన సమయం ఆసన్నమైందని మిల్బెన్ పేర్కొన్నారు.

'బీహార్ ప్రజలారా, భారత ప్రజలారా ! మహిళకు వోటు వేసే శక్తి మీకు ఉంది. మార్పునకు వోటు వేసే శక్తి మీకు ఉంది' అని ఆమె పిలుపు ఇచ్చారు. బీహార్‌లో నాయకత్వానికి ఒక మహిళకు సాధికారత కల్పించాలని బీజేపీని ఆమె కోరారు. 'జవాన్' సినిమాలో షారూఖ్ ఖాన్ చెప్పినట్లు వోటు వేసి మార్పు తీసుకురావాలని మిల్బెన్ సూచించారు.



### పేదలకు 4 కోట్ల ఇళ్లు నిర్మించాం

# నాకు ఇల్లు లేదు

- ప్రధాని మోడీ వెల్లడి
- ప్రతి ఒక్కరి వోటుకు 'త్రిశక్తి' బలం ఉంది
- అది బిజెపిని మళ్లీ అధికారంలోకి తెస్తుంది
- మధ్య ప్రదేశ్ సత్నాలో మోడీ ఎన్నికల ప్రచారం

భోపాల్ : మధ్య ప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పాటుకు భారతీయ జనతా పార్టీ (బిజెపి)కి దోహదం చేసేందుకు రాష్ట్రంలో ప్రతి ఒక్కరి వోటుకు 'త్రిశక్తి' బలం ఉందని, అది కేంద్రంలో ప్రధానిని శక్తిమంతం చేస్తుందని, రాష్ట్రంలో అధికారంలోకి రాకుండా 'అవినీతి' కాంగ్రెస్‌ను అడ్డుకుంటుందని ప్రధాని నరేంద్ర మోడీ గురువారం చెప్పారు. ఈ నెల 17న రాష్ట్రంలో జరగనున్న శాసనసభ ఎన్నికల నేపథ్యంలో సత్నాలో ఒక ర్యాలీలో మోడీ ప్రసంగిస్తూ, నిరుపేదల కోసం తన ప్రభుత్వం నాలుగు కోట్ల పక్కా ఇళ్లు నిర్మించిందని, కానీ, 'నా కోసం కనీసం ఒక్క ఇంటినీ నిర్మించలేదు' అని వెల్లడించారు. 'మీ ఒక్క వోటు మధ్య ప్రదేశ్‌లో తిరిగి ప్రభుత్వం ఏర్పాటుకు బిజెపికి దోహదం చేస్తుంది. మీ వోటు ఢిల్లీలో మోడీకి బలం చేకూరుస్తుంది. అది ఎంపిలో అధికారంలోకి రాకుండా అవినీతి కాంగ్రెస్‌ను వంద మైళ్ల దూరంలో ఉంచుతుంది కూడా. అంటే ఒక వోటు మూడు అద్భుతాలు చేస్తుందన్న మాట. అది త్రిశక్తి వంటిది' అని మోడీ పేర్కొన్నారు. దేశంలో ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందుతున్న, కాంగ్రెస్ సృష్టించిన పది కోట్ల మంది బోగస్ లబ్ధిదారుల పేర్లను తన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రికార్డుల నుంచి తొలగించినట్లు ప్రధాని మోడీ వెల్లడించారు. తన ప్రభుత్వం గట్టి దెబ్బ కొట్టినందుకే కాంగ్రెస్ నేతలు ఇప్పు తనను దుర్భాషలాడుతున్నారని ఆయన ఆరోపించారు. తన ప్రభుత్వం రూ. 2.75 కోట్ల ప్రజల సొమ్మును ఆదా చేసిందని మోడీ తెలియజేశారు. 'మేము పార్లమెంట్ కొత్త భవనం నిర్మించినప్పటికీ, 30 వేల పంచాయతీ భవనాలను కూడా కట్టించాం. బిజెపి డబుల్ ఇంజన్ ప్రభుత్వం కారణంగా నిరుపేదలకు లక్షలాది ఇళ్ల నిర్మాణం జరిగిన రాష్ట్రాలలో మధ్య ప్రదేశ్ ఒకటి కావడం పట్ల ఆనందిస్తున్నాను' అని మోడీ చెప్పారు.

# డిసెంబర్ 4 నుంచి పార్లమెంట్ సెషన్

- పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారు
- 19 రోజులు, 15 సిట్టింగ్‌లు
- పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి వెల్లడి
- 3న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడి



న్యూఢిల్లీ : పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారైంది. డిసెంబర్ 4 నుంచి 22 వరకు మొత్తం 19 రోజులు 15 సిట్టింగ్‌లతో ఈ సమావేశాలు సాగనున్నాయి. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. డిసెంబర్ 3న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఆ మరునాడే పార్లమెంట్ వింటర్ సెషన్ మొదలవుతుంది. క్రిస్మస్ పండుగకు మూడు రోజుల ముందు 22న సమావేశాలు ముగియనున్నాయి. ఈ సమావేశాల్లో ఐపీసీ, సీఆర్‌పీసీ, ఎవిడెన్స్ యాక్ట్‌ల సవరణలకు సంబంధించిన బిల్లులు చర్చకు రానున్నాయి. ఆ బిల్లులకు సంబంధించిన మూడు నివేదికలు ఇప్పటికే కేంద్ర హోమ్ శాఖ స్టాండింగ్ కమిటీకి చేరాయి. అదే విధంగా పార్లమెంట్‌లో పెండింగ్‌లో ఉన్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిషనర్‌ల నియామకానికి సంబంధించిన బిల్లులపై కూడా ఈ సమావేశాల్లో చర్చ జరగనున్నది. వాస్తవానికి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రతి ఏడాది నవంబర్ మూడవ వారంలో ప్రారంభమై క్రిస్మస్ పండుగకు ముందు ముగుస్తాయి. కానీ, ఈసారి ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆలస్యంగా పార్లమెంట్ వింటర్ సెషన్ మొదలవుతున్నది. ఎప్పటి వలె క్రిస్మస్ పండుగకు ముందు సెషన్ ముగియనుంది.

# క్రిమినల్ కేసుల ఎంపీలు, ఎమ్మెల్యేలకు సుప్రీం షాక్

- కేసుల్ని తేల్చేందుకు హైకోర్టుల్లో స్పెషల్ బెంచ్
- కేసుల విచారణ అపరిమిత జాప్యంపై సుప్రీం కోర్టు అసంతృప్తి
- సుమోటో కేసుల నమోదుకు ఆదేశం
- తప్పనిసరైతేనే కేసులు వాయిదా వేయాలి



న్యూఢిల్లీ : వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో దేశంలో క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న ఎంపీలు, ఎమ్మెల్యేలకు సుప్రీం కోర్టు గురువారం భారీ షాక్ ఇచ్చింది. వారిపై నమోదైన క్రిమినల్ కేసుల విచారణ అంతకంతకూ ఆలస్యం కావడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు వాటిని వేగవంతం చేసేందుకు వీలుగా హైకోర్టుల్లో స్పెషల్ బెంచ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చింది. ఎంపీ, ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసుల విచారణను అవి పర్యవేక్షించాలని ఆదేశించింది. ప్రతి హైకోర్టు తమ పరిధిలో ఉన్న క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న ఎంపీలు, ఎమ్మెల్యేలపై విచారణను నిశితంగా పరిశీలించేందుకు వీలుగా ఆ ప్రత్యేక బెంచ్‌లు ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టు హైకోర్టుల చీఫ్ జస్టిస్‌లకు ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న ఎంపీలు, ఎమ్మెల్యేలపై విచారణలు వేగవంతం చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌లో కోర్టు సహాయకుడిగా ఉన్న విజయ్ హన్సారియా, పిటిషనర్ న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ అటువంటి వారు40 శాతం మంది ఉన్నారని తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 227 ప్రకారం జిల్లాల న్యాయవ్యవస్థపై హైకోర్టులకు ఇప్పటికే పర్యవేక్షణ అధికారం ఉన్నందున ప్రతి కేసు స్థితిని సులభంగా పర్యవేక్షించగలదని సీజేఐ డీవై చంద్రచూడ్ తెలిపారు. కనుక తమ పరిధిలో ఉన్న అటువంటి వ్యవహారాలపై సుమోటో కేసులు నమోదు చేయాలని కూడా ఆయన సూచించారు.

ఆ కేసులను విచారించే స్పెషల్ బెంచ్‌లలో ప్రతి హైకోర్టు ప్రత్యేక బెంచ్ ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలో లేదా ప్రధాన న్యాయమూర్తిచే నియుక్తులైన న్యాయమూర్తులను కలిగి ఉండవచ్చని సూచించారు. పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులను సమర్థంగా పరిష్కరించేందుకు ప్రత్యేక నిర్దేశిత కోర్టులకు కేసులను కేటాయించే బాధ్యతను హైకోర్టులు ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తులకు అప్పగించాలని కూడా సీజేఐ ఆదేశించారు. అలా నియమించిన ట్రయల్ కోర్టులు మరణ శిక్ష లేదా యావజ్జీవ కారాగార శిక్షార్హమైన నేరాలకు సంబంధించిన కేసులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఆపై ఐదు సంవత్సరాల జైలుశిక్ష, ఇతర ఆరోపణలకు తక్కువ శిక్ష విధించాలని సూచించారు. అరుదైన లేదా బలవంతపు పరిస్థితుల్లో తప్ప కోర్టులు ఎటువంటి వాయిదాలనూ అనుమతించకూడదని ఆదేశించారు.

# ప్రగతి పథంలో తెలంగాణ

### దారి చూపిన దశాబ్ది సంకలనాన్ని ఆవిష్కరించిన మంత్రి :కేటీఆర్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్, నవంబర్ 9: ఢిల్లీ పెద్దలు, పరాయి రాష్ట్ర గద్దల చేతిలో పావులుగా మారిన రాష్ట్ర కాంగ్రెస్, బిజెపి నాయకులు ఎన్ని పొర్లుదండాలు పెట్టినా, మళ్ళీ తెలంగాణ దే ఘన విజయమని రాష్ట్ర మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. గురువారం ప్రగతి భవన్ లో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ వ్యాసాల సంకలనందారి చూపిన దశాబ్దిపుస్తకాన్ని మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పదేళ్ల రాష్ట్ర ప్రగతి పథం దేశ పాలనా చరిత్ర లో నూతన అధ్యాయమని అన్నారు.సాగు, సంక్షేమ, పారిశ్రామిక రంగాల్లో సీఎం కేసీఆర్ అమలుచేసిన విధానాలు అధ్భుతమైన ఫలితాలనిచ్చాయన్నారు.దేశంలో ఒకటో, రెండో రంగాల్లో మిశ్రమ ఫలితాలకే క్షీర విప్లవం, హరిత విప్లవమని కాంగ్రెస్,బిజెపి సర్కార్ లు డబ్బా కొట్టుకున్నాయని,కానీ అన్ని రంగాల్లో మన తెలంగాణ రాష్ట్రం సాధించిన పదేళ్ల ప్రగతి విప్లవాన్ని బుద్ధి జీవులు ఎంత ప్రజల్లో భావవ్యాప్తి చేయాలో అర్థం చేసుకొని,భాధ్యత తీసుకోవాలని కోరారు. తన వ్యాసాల ద్వారా తెలంగాణ రాష్ట్ర పురోగతిని ఎత్తి పట్టడంతో పాటు, బిజెపి, కాంగ్రెస్ ల అమానవీయ రాజకీయ నైజాన్ని బహిర్గతం చేస్తున్న ఆంజనేయ గౌడ్ కృాఎషి ప్రశంసనీయమన్నారు.ఆలోచన పరులు కీలకమైన ఎన్నికల సంధర్భంగా క్రియాశీల పాత్ర పోషించి,బీఆర్ఎస్ గెలువు లో భావవ్యాప్తి కి సారధ్యం వహించాలని అన్నారు.అనంతరం ఆంజనేయ గౌడ్ సారథ్యంలో పాలమూరు గాయకుడు రేలారే ప్రసాద్ రచించి, ఆలాపించిన గుండెకత్తుకుందమా..గులాబీ జెండా ను పాటను సహితం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ సి రవీందర్ రావు,మాజీ ఎంఎల్ సి కర్నే ప్రభాకర్,తెలంగాణ గాయకుడు రేలారే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహువా మోయిత్రాపై వేటు

### పార్లమెంట్ నుంచి బహిష్కరణ

- 6:4 తీర్పుతో ఎథిక్స్ ప్యానెల్ ఆమోదం
- వ్యాపారవేత్త నుంచి డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు
- 15 మంది ౦౦ కూడిన నైతిక విలువల కమిటీ
- కేంద్రం చర్యలు తీసుకోవాలని నివేదికలో సిఫార్సు



న్యూఢిల్లీ : పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగేందుకు లంచం తీసుకున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రాకు లోక్‌సభ నైతిక విలువల కమిటీ షాక్ ఇచ్చింది. ఆమెను ఎంపీగా కొనసాగించరాదని, సభ్యత్వాన్ని రద్దు చేయాలని కమిటీ సిఫారసు చేసింది. అంతే కాదు. 'మొయిత్రా చర్యలు అత్యంత అభ్యంతరకరం, అనైతికం, హేయం, నేరపూరితం( అని ఘాటైన వ్యాఖ్యలు చేసిన కమిటీ ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. లోక్‌సభలో ప్రశ్నలు అడిగేందుకు పారిశ్రామికవేత్త హీరానందాని నుంచి మొయిత్రా డబ్బులు తీసుకున్నారన్నది ప్రధాన ఆరోపణ. ఈ అంశంపై 15 మంది సభ్యులతో కూడిన నైతిక విలువల కమిటీ విచారణ జరిపింది. మొయిత్రా వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం న్యాయ, సంస్థాగత, కాలపరిమితితో కూడిన దర్యాప్తు చేపట్టాలని నివేదికలో సూచించింది. 500 పేజీలతో కూడిన నివేదికలోని ముఖ్యమైన విషయాలు బుధవారం వెలుగులోకి వచ్చాయి. విడుదలకు ముందు రోజే నివేదిక బయటకు రావడం కలకలం రేగుతోంది. నివేదికను పరిశీలించి ఆమోదించడానికి గురువారం సమావేశం కావాలని లోక్‌సభ నైతిక విలువల కమిటీ నిర్ణయించింది.

మహువా మొయిత్రా అనధికారిక వ్యక్తులతో యూజర్ ఐడిని పంచుకున్నారని, వ్యాపారవేత్త దర్శన్ హీరానందానీ నుంచి నగదుతో పాటు ప్రయోజనాలు పొందారని, ఇది తీవ్రమైన దుష్ప్రవర్తన అని కమిటీ నిర్ధారించింది. 'క్విడ్ ప్రోకో'లో భాగంగా మహువా మొయిత్రా, దర్శన్ హీరానందానీ మధ్య నగదు లావాదేవీలపై భారత ప్రభుత్వం చట్టపరమైన, సంస్థాగత, సమయానుకూల పద్ధతిలో దర్యాప్తు చేయాలి అని నివేదిక సూచించింది. బీజేపీ వినోద్ కుమార్ సోంకర్ అధ్యక్షుడిగా ఉన్న నైతిక విలువల కమిటీ దర్శన్ హీరానందానితో మొయిత్రా వ్యక్తిగత సంబంధాలపై దృష్టి సారించింది. సీబీఐకి ఫిర్యాదు చేసిన జై అనంత్ దేహద్రాయ్ అంశం కూడా ఇందులో ఉంది. విచారణకు మొయిత్రా సహకరించడంలో విఫలమయ్యారని కమిటీ ఆరోపించింది. 'మహువా మొయిత్రా కమిటీ విచారణకు సహకరించలేదు. ప్రతిపక్ష సభ్యులు కూడా కోపంతో ఆరోపణలు చేశారు. మరిన్ని ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా ఉండడానికి సమావేశం నుంచి అకస్మాత్తుగా వాకౌట్ చేశారు' అని సోంకర్ చెప్పారు. కాగా, ఈ నివేదికను పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా లోక్‌సభ స్పీకర్‌కు సమర్పించనున్నారు. దీనిపై లోక్‌సభలో చర్చను చేపట్టిన అనంతరం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. మరొక వైపు, టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా విషయంలో తాను చేసిన అవినీతి ఆరోపణలపై సీబీఐ దర్యాప్తునకు లోక్‌పాల్ ఆదేశించిందని బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే బుధవారం వెల్లడించారు. జాతీయ భద్రతను పణంగా పెట్టిన అవినీతి వ్యవహారంలో మొయిత్రాపై సీబీఐ దర్యాప్తునకు లోక్‌పాల్ ఆదేశించింది అని దూబే ట్వీట్ చేశారు. అయితే, దూబే ప్రకటనపై స్పందించిన మొయిత్రా లోక్‌పాల్ నుంచి ఎటువంటి అధికారిక ప్రకటనా వెలువడలేదని అన్నారు. అంతే కాదు. అదానీ గ్రూప్ బొగ్గు కుంభకోణం ఆరోపణలపై మొదటగా సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# బీజేపీ అభ్యర్థుల నాలుగో జాబితా విడుదల

### కీలక స్థానాల్లో అభ్యర్థులు వీరే

తెలంగగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్, నవంబర్ 9: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల నాలుగో జాబితాను భారతీయ జనతా పార్టీ గురువారం విడుదల చేసింది. ఇప్పటికే మూడు విడతల్లో అభ్యర్థులను బీజేపీ, గురువారం సాయంత్రం నాలుగో జాబితాను విడుదల చేసింది. టికెట్ ఖరారైన అభ్యర్థులకు బీజేపీ కీలక నేతలు ఇప్పటికే ఫోన్ చేసి సమాచారం అందించారు. కంటోన్మెంట్ స్థానం నుంచి కృాఎష్ణప్రసాద్, నాంపల్లి నుంచి రాహుల్ చంద్ర, శేరిలింగంపల్లి నుంచి రవికుమార్ యాదవ్, మేడ్చల్ నుంచి రామచంద్రరావు, పెద్దపల్లి స్థానం నుంచి ప్రదీప్ కుమార్, సంగారెడ్డి స్థానం నుంచి పులిమామిడి రాజుకు టికెట్ కేటాయించినట్లు బీజేపీ ఓ ప్రకటనలతో తెలిపింది. మొత్తం నాలుగు విడతల్లో వంద స్థానాలకు అభ్యర్థులను బీజేపీ ప్రకటించింది. పొత్తులో భాగంగా 8 స్థానాలకు జనసేనకు కేటాయించింది. మరో 11 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.ఇప్పటికే బీజేపీ అభ్యర్థులు తమ తమ నియోజకవర్గాల్లో ప్రచారాన్ని ఉధృాఎతం చేశారు. జాతీయ నాయకులతోపాటు రాష్ట్ర నాయకులు కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ రెండు పార్టీలకు ఇప్పటికే అవకాశం ఇచ్చారని, బీజేపీకి ఈసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. మరోవైపు, నామినేషన్ దాఖలు చేసేందుకు మరొక్కరోజే గడువు ఉండటంతో గురువారం పెద్ద సంఖ్యలో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు కూడా ఇప్పటికే నామినేషన్లు దాఖలు చేశారు. మరి కొద్ది మంది శుక్ర వారం నామినేషన్ లు దాఖలు చేస్తారు.

# కెసిఆర్ అప్పు 17.27 కోట్లు

### కుటుంబ ఋణం 7.23 కోట్లు

- సొంత కారు, బైక్ లేదని పేర్కొన్న ముఖ్యమంత్రి
- రిటర్నింగ్ అధికారికి ఎన్నికల అఫిడవిట్ సమర్పణ
- సెంటు భూమి కూడా లేదంటూ స్పష్టీకరణ
- కుటుంబ ఆస్తిగా 62 ఎకరాలు ఉందంటూ పేర్కొన్న సీఎం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాదు ,నవంబర్ 9: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు బి .ఆర్ .ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గురువారం గజ్వేల్, కామారెడ్డి స్థానాల్లో నామినేషన్లు వేశారు. రెండు అసెంబ్లీ స్థానాల్లో నామినేషన్ పత్రాలను అట్టహాసంగా దాఖలు చేసిన నేపథ్యంలో ఆయన నామినేషన్ పత్రాలతో పాటు ఎన్నికల ఆఫిడవిట్ ను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన తన పేరు మీద 17. 27 కోట్ల రూపాయల అప్పు ఉన్నదని పేర్కొన్నారు. అదేవిధంగా తన కుటుంబం పేరు మీద 7. 23 కోట్ల రూపాయల అప్పు ఉందని ఆయన పేర్కొన్నారు. తన పేరు మీద, తన భార్య శోభ పేరు మీద వివిధ బ్యాంకులలో 17 కోట్ల డిపాజిట్లు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే 17 లక్షల విలువైన 2.8 కిలోల బంగారం ఉన్నదని వివరించారు .తన పేరు మీద సెంటు భూమి కూడా లేదని, బైక్ , కారు సైతం లేదని అన్నారు. తన పేరు మీద మొత్తం 9 పోలీస్ కేసులు నమోదయ్యాయని ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పేర్కొన్నారు.కారు గుర్తుకు ఓటు వేయాలని, కారే గెలుస్తుందని ధీమాగా చెప్పిన సీఎం కేసీఆర్కు సొంతంగా తన పేరిట వాహనాలులు లేవని అఫిడవిట్లో పేర్కొనడం విశేషం.సీఎం కేసీఆర్ తన పేరు మీద ఒక్క సెంటు భూమి కూడా లేదని పేర్కొనడమే కాకుండా,తన భార్య పేరు మీద భూమిని చూపించలేదు. అయితే కుటుంబ ఆస్తిగా మాత్రం 62 ఎకరాలు ఉన్నట్టు పేర్కొన్నారు. అందులో 9 ఎకరాల వ్యవసాయేతర భూమిగా ఉన్నట్టు తెలిపారు.ఇదిలా ఉండగా ఏకాదశి మంచి ముహూర్తం చూసుకుని గజ్వేల్ ఆర్టీవో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను కెసిఆర్ గురువారం అందించారు. ఈ అఫిడవిట్లలో పొందుపరిచిన ఆస్తులు వివరాలు తాజాగా ఆసక్తికరంగా మారాయి.

ప్రస్తుతం ఎన్నికల అఫిడవిట్ లో నమోదు చేసిన కేసులలో తెలంగాణ కోసం పోరాడే సందర్భంలో ధర్నాలు, బంద్లతో పాటు రాస్తారోకోలు నిర్వహించారు. దీని కారణంగా కేసులను పోలీసులు నమోదు చేశారు .వాహనాలు,బంగారు ఆభరణాలు, తన పేరు మీద ఒక్క బైక్, కారు లేదని పేర్కొన్న కేసీఆర్ హార్వెస్టర్లు, ట్రాక్టర్లు, జేసీబీతో పాటూ ఇతర వాహనాలు మొత్తం సంఖ్య 14 దాకా ఉన్నాయని పేర్కొన్నారు. వీటి విలువ రూ. 1.16 కోట్లుగా పొందుపరిచారు.ఇదిలా ఉండగా గురువారం మంచి ముహూర్తం కావటం, శుక్రవారంతో నామినేషన్ల సమయం ముగుస్తుండటంతో పెద్ద సంఖ్యలో అభిమానులు తరలిరాగా, ఒక రోజు ముందుగానే కెసిఆర్ నామినేషన్లు దాఖలు చేశారు.గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి



మూడోసారి పోటీ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ తన నామినేషన్ ను గురువారం దాఖలు చేసారు. ఫామ్ హౌస్ ఉన్న ఎర్రవల్లి నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో గజ్వేల్కు వెళ్లారు . నామినేషన్ దాఖలు అనంతరం గజ్వేల్ నుంచి హెలికాప్టర్లో కామారెడ్డికి వెళ్లిన కేసీఆర్ తన రెండో నియోజకవర్గంగా అక్కడ నామినేషన్ వేశారు.

అనంతరం కామారెడ్డిలో నిర్వహి చిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి తొలుత సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లి వేంకటేశ్వరాలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేసారు. నామినేషన్ వేసే ముందు ప్రతిసారి సీఎం కేసీఆర్ కోనాయిపల్లి స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఆలయంలో తొలుత ధ్వజస్తంభానికి మొక్కి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. కేసీఆర్, మంత్రి హరీశ్రావు నామినేషన్ పత్రాలను స్వామి వారి సన్నిధిలో పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### జనంలో ఉండే ఎమ్మెల్యే కావాల్నా?

# జైలుకు పోయే దొంగ కావాల్నా..?

### కొడంగల్‌లో మంత్రి కేటీఆర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(నవంబర్09)ఃజనంలో ఉండే ఎమ్మెల్యే కావాల్నా.. జైలుకు పోయే దొంగ కావాల్నా అని కొడంగల్ ప్రజలను మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అడిగారు. మీకు ఏం కావాలి? ఎవరు కావాలి? అనేది డిసైడ్ చేసుకోవాలని కొడంగల్ ఆడబిడ్డలు, అన్నదమ్ముల్ని కోరారు. కొడంగల్ రోడ్ షోలో కేటీఆర్ మాట్లాడుతూ.. గత 55 ఏండ్లు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చినా కొడంగల్‌లో ఎన్నడూ జరగని అభివృద్ధిని.. ఈ ఐదేండ్లలో పట్నం నరేందర్ రెడ్డి చేసి చూపెట్టారని తెలిపారు. కొడంగల్‌కు డిగ్రీ కాలేజీకి తీసుకొచ్చింది నరేందర్ రెడ్డి. దౌల్తాబాద్‌కు జూనియర్ కాలేజీ తెచ్చింది నరేందర్ రెడ్డి. కొడంగల్‌లో, కోస్గిలో, మద్దూర్‌లో 50 పడకల ఆస్పత్రి, ఇంకొక 50 పడకల ఆస్పత్రి, 30 పడకల ఆస్పత్రి తెచ్చింది నరేందర్ రెడ్డి' అని అన్నారు.

#### ముచ్చటగా మూడోసారి కూడా కేసీఆరే సీఎం..

రేవంత్ రెడ్డి ఎగురుడు, దుంకుడుకు ఎక్కువ రోజులు పట్టదని.. తొందరలోనే మళ్లీ చిప్పకూడు తింటాడని కేటీఆర్ జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రి అవుతా అని ఆయన కలలు కంటున్నాడని అన్నారు. పిల్ల దొరికిందో లేదో ముహూర్తం పెట్టుకున్నట్టు.. ఇంకా పిల్ల దొరక్కుండానే డిసెంబర్ 9 అని ముహూర్తం పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు.డిసెంబర్ తొమ్మిదో.. పదో ముచ్చటగా మూడోసారి కూడా కేసీఆరే ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు.

#### రేవంత్ రెడ్డి పైసలను నమ్ముకున్నడు..

రేవంత్ రెడ్డి చిల్లరగాడు.. 20 ఏండ్ల కింద సున్నాలు వేసుకునేటోడు. వాడు కూడా పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. గోడల మీద సున్నాలు వేసుకునేటోడికి ఇవాళ వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. 'బ్లాక్‌మెయిల్ చేయాలి, రియల్ ఎస్టేట్ దందాలు చేయాలి. వాళ్లను బెదిరించాలి. వీడిని బెది రించాలి. సెటిల్‌మెంట్లు చేయాలి. ఏదో ఒకటి చేసి నాలుగు పైసలు సంపాదించాలి.' అనేది రేవంత్ నైజమని వివరించారు. రేవంత్ రెడ్డి నమ్ముకున్నది ప్రజలను అని.. దాంతోనే సర్పంచ్‌లను కొంటు న్నడు.. ఎంపీటీసీలను కొంటున్నడు.. లీడర్లను కొంటున్నడని తెలిపారు. రేవంత్ రెడ్డి.. నువ్వు లీడర్లను కొంటున్నావ్ కావచ్చు కానీ.. కొడంగల్ ప్రజలను కొనలేవని స్పష్టం చేశారు. నీకు అంత సినిమా లేవన్నారు.

#### రేవంత్ రెడ్డికి డబ్బులు ఎక్కువై.. బాగా బలిసికొట్టుకుండు..



కొడంగల్ ప్రజలను కొంటానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడని.. వాళ్లను అంగడి సరుకు అనుకుంటున్నాడని కేటీఆర్ తెలిపారు. ' కాంగ్రెసోళ్లు సాటుకు వస్తరు. రాత్రి 10 తర్వాత వచ్చి మామా అంటరు. అల్లుడు అంటరు. బావ అంటరు.. బామ్మర్ది అంటరు. బాబాయ్ అంటరు. ముదిరాజ్ సోదరుల దగ్గరికి పోతరు. అన్న.. నాకే ఓటేస్తా అని ప్రమాణం చేయమని అడుగుతరు. చేతుల ఇన్ని పైసలు పెడతరు. గౌడ సోదరుల దగ్గరికి పోయి.. అన్న ఎల్లమ్మ మీద ప్రమాణం చేయి అని అంటరు. తాండల్లో గిరిజన అన్మదమ్ముల దగ్గరికి వచ్చి నాకే ఓటెయ్యి అని సేవాలాల్ మీద ప్రమాణం చేయంటరు. ' అని అన్నారు. అలాంటప్పుడు మోసాన్ని మోసంతోనే జయించాలని.. ముళ్లును ముళ్లుతోనే తీయాలని హితవు పలికారు. రేవంత్ రెడ్డికి డబ్బులు ఎక్కువై.. బాగా బలిసికొట్టుకుండు అని.. అందుకే కాంగ్రెసోళ్లు పైసలిస్తే బరాబర్ తీసుకోవాలని సూచించారు. 'వాళ్ల దగ్గర పైసలు తీసుకున్న తర్వాత ప్రమాణం చేయమంటే.. చెయ్యి చాపి.. కండ్లు మూసుకుని మనసులో తుపాల్ తుపాల్ తుపాల్ అని అనుకోవాలి. బయటకు యాక్టింగ్ చేయాలి.' అన్నారు. బయటకు యాక్టింగ్ చేసి కారు గుర్తుకే ఓటు గుద్దాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి మహేందర్ రెడ్డి,ఎమ్మెల్యే,బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం



# పాదయాత్రకు బ్రహ్మరథం

కావలి, సూర్య బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన సామాజిక సాధికార యాత్రలో భాగంగా గురువారం ప్రకాశం జిల్లా కావలిలో నిర్వహించిన పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన మంచిని వివరించే క్రమంలో చేపట్టిన పాదయాత్రకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పట్టణంలోని జెండా సెంటర్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర పోస్టాఫీస్ సెంటర్ వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర సాగింది. దక్షిణ కోస్తా జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయి రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సాగిన పాదయాత్రలో మంత్రి సీదిరి అప్పలరాజు, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు, ఎమ్మెల్సీలు పోతుల సునీత, జూపూడి ప్రభాకర్ రావు ఇతర ప్రముఖులు చురుకగా పాల్గొని వైకాపా రానున్న ఎన్నికల్లో మరోమారు వైకాపా అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం వివిధ వర్గాలకు ప్రభావితం చేసే లాయర్లు, డాక్టర్లు, వ్యాపారవేత్తలు, మహిళా సంఘాల సభ్యులు, ఇతర ప్రముఖులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో విజయసాయి రెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతిని జగన్ ప్రభుత్వం తీసకొచ్చిన సంస్కరణలు, రూపొందించిన సంక్షేమ పథకాలపై ప్రజలకు చైతన్యం చేయాలని కోరారు. అనంతరం ఆయా వర్గాల ప్రతినిధుల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగసభలో విజయసాయి రెడ్డి పాల్గొన్నారు.

# విజయనగరం జిల్లాలో ఒక్క కరువు మండలం లేదా?

- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు
- విజయనగరం రైతు గర్జనలో పాల్గొన్న సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరా



విజయనగరం, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో అన్నదాతలు దీన స్థితిలో ఉన్నారని ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర రైతు భరోసా పర్యటనలో భాగంగా గురువారం ఆయన విజయనగరంలోని ఎత్తు బ్రిడ్జి నుంచి కలెక్టరేట్ వరకు సీడ్ల్యుసీ సభ్యులు డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డితో కలిసి అన్నదాతకు సంఘీభావంగా రైతు గర్జన ర్యాలీ నిర్వహించారు. అన్నదాతలకు న్యాయం చేయాలని సీఎం జగన్ కు వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ద్వారా అందించారు. భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో రైతులకు సంబంధించిన పలు సమస్యలను పీసీసీ అధ్యక్షులు గిడుగు రుదర్రాజు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతంలో కీలకమైన విజయనగరం జిల్లాలో మొత్తం 27 మండలాలు ఉన్నాయని, ఇందులో ఒక్క మండలం కూడా కరువు మండలం లేదా అంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇప్పటికైనా తాడేపల్లి ప్యాలెస్ వదిలి రైతాంగ సమస్యలను తెలుసు కోవడానికి, అన్నదాత కష్టాలను చూడటానికి పొలం బాట పట్టాలని హితవు పలికారు. పంట నష్టంతో ఎటూ పాలుపోని అన్నదాతలు ఆత్మహత్యలే శరణ్యమని భావిస్తున్నారని పీసీసీ అధ్యక్షులు గిడుగు రుదర్రాజు ఆవేదన వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలానికి చెందిన యువరైతు శ్రీకాంత్ పది రోజుల క్రితం అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తు చేశారు. 7 ఎకరాల సాగుతో రూ.15 లక్షలు నష్టపోవడంతో తనకు చావే శరణ్యం అని భావించాడని, ఒక బాధ్యత కలిగిన పౌరుడిగా అతని కుటుంబాన్ని పరామర్శించినప్పుడు ఇద్దరి చిన్న కొడుకులు భవిష్యత్తుపై ఎంతో ఆందోళన కలిగిందని తెలిపారు. అదే విధంగా కర్నూలు, నంద్యాల ప్రాంత రైతులు కూడా వేరు శనగ పంట వేయడంతో ఎకరానికి సుమారు రూ.50 వేల వరకు నష్టం కలిగిందని దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. మొత్తం 685 మండలాల్లో కేవలం 103 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడం రైతులను మోసం చేయడమేనని పీసీసీ అధ్యక్షులు గిడుగు రుదర్రాజు స్పష్టం చేశారు. ఇప్పటికైనా పూర్తి స్థాయి కరువు మండలాలను వెంటనే ప్రకటించి అన్నదాతను ఆదుకోవాలని కోరారు. రైతాంగ సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందన్నారు. దేశానికి, రాష్ట్రానికి రైతే వెన్నుముక అని, రైతు రాజ్యమే రామరాజ్యం అని ఆయన పేర్కొన్నారు. పంట నష్ట పరిహారం వెంటనే విడుదల చేయడంతో పాటు వ్యవసాయానికి 9 గంటలు నిరంతరాయ విద్యుత్ ఇవ్వాలని, ఉపాధి హామీ పనులను వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని, అదే విధంగా పశుగ్రాసం కొరత లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇప్పటికైనా కష్టాల వలయంలో చిక్కుకున్న రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ తరువున డిమాండ్ చేస్తున్నామని పీసీసీ అధ్యక్షులు గిడుగు రుదర్రాజు తెలిపారు. సీఎం ప్రజా క్షేత్రంలోకి, వ్యవసాయ క్షేత్రంలోకి వస్తేనే రైతుల కష్టాలు, సామాన్యుల బాధలు తెలుస్తాయని ఆయన పేర్కొన్నారు. రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సమస్యలను సత్వరమే పరిష్కరించకపోతే రాష్ట్రంలో మరిన్ని ఆత్మహత్యలు చోటు చేసుకునే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సత్వరమే రైతులకు ఉపయుక్తంగా ఉండే చర్యలు ప్రారంభించే విధంగా.., అధికారులకు సీఎం ఆదేశాలు ఇవ్వాలని పీసీసీ అధ్యక్షులు గిడుగు రుదర్రాజు కోరారు. కార్యక్రమంలో పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు రాకేష్ రెడ్డి, విజయనగరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్. రమేష్ కుమార్, విజయనగరం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి సతీష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి విజయనగరం కాంగ్రెస్ నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## తప్పుడు లేఖతో ప్రచారం చేస్తున్న
# సజ్జల భాస్కర్ రెడ్డిని అరెస్టు చేయాలి



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : సోషల్ మీడియాలో చంద్రబాబు పేరు మీద వైసీపీ వాళ్ళు ప్రచారం చేస్తున్న లేఖ ఫేక్ అని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య స్పష్టం చేసారు. ఫేక్ లేఖతో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై ఫిర్యాదు చేసేందుకు సీఐడి అడిషనల్ డీజి సంజయ్ అందుబాటులో ఉండటం లేదని ఆయన మండిపడ్డారు. గురువారం టీడీపీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డికి తన ప్రభుత్వం త్వరలో అంతం కాబోతుందని తలకెక్కింది. అందుకే వికృత చేష్టలతో సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని తెలుగుదేశం పార్టీ నాయకులను ఆత్మోన్యతకు గురిచేసి లబ్ధి పొందాలని చూస్తున్నాడు. అందులో భాగమే నిన్న చంద్రబాబు పేరుతో సజ్జల రామకృష్ణ రెడ్డి కుమార రత్నం సజ్జల భార్గవ్ రెడ్డి విడుదల చేసిన లేఖ. అందులో అంతా చెత్త రాసి చివరన చంద్రబాబు గారి సంతకం పెట్టారు. తెలుగుదేశం పార్టీపై విషం కక్కటానికి తెలుగుదేశం శ్రేణులను పక్కద్రోవ పట్టించడానికి జగుత్సాకరంగా లేఖను రాసి ప్రచారం చేస్తున్నారు. ప్రజలు ఎవ్వరు కూడా ఈ లేఖను నమ్మలేదు. ప్రజల్లో కులమత, వర్గం భేదాలు లేకుండా అభివృద్ధే లక్ష్యంగా చంద్రబాబు పని చేయటమే అందుకు కారణం. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడుతున్న వారిపై దృష్టి పెట్టాము. సీఎం ఫ్యామిలీ, మంత్రులు, ఆకరికి ప్రతిపక్షాలు మీద అయినా తప్పుడు పోస్టులు పెడితే ఊరుకోము అని పవరుఫుల్ పోలీస్ లాగా మాట్లాడిన సీఐడి చీఫ్ సంజయ్ సెలవివ్వటంతో నాకు ధైర్యం వచ్చింది. అందుకే మేము ఈ లేఖపై కంప్లైంట్ ఇద్దామని అపాయింట్ మెంట్ కోసం సంజయ్ గారికి వాట్సాప్ మెసేజ్ చేసాను, వారి కార్యాలయానికి మెసేజ్ చేసాను కానీ ఎటువంటి స్పందనా లేదు. దాంతో ఆయన పెట్టిన ప్రెస్ మీట్ అంతా అబద్ధాల పుట్ట అని తేలిపోయింది. ఇక కంప్లైంట్ ను మెయిల్ చేసాను కాబట్టి భార్గవ్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోండి. ఇవే కాకుండా మా నాయకుడు అచ్చెన్నాయుడి పేరు మీద కూడా లేఖలు విడుదల చేసారు. మా మహిళా నాయకురాలు వంగలపూడి అనిత, ఎమ్మెల్సీ అనురాధ మీద అనుచిత పోస్టులు పెట్టారు. నిజంగా మీరు నిన్న పెట్టిన ప్రెస్ మీట్ చిత్తసుద్ధితో పెట్టిందే అయితే మీకు ధైర్యం ఉంటే అరెస్టులు చేయండి. టీడీపీ మీదే కాకుండా హైకోర్ట్ మీద కూడ అనుచిత పోస్టులు పెట్టిన పంచ్ ప్రభాకర్ ను ఏం చేసారు? అధికార పార్టీకే మేము దాసోహం చేస్తాము అనుకోకుండా ఫేక్ లేఖను విడుదల చేసిన భార్గవ్ రెడ్డిని అరెస్ట్ చేయాలని సీఐడి అడిషనల్ డీజి సంజయ్ కు తెలియజేసారు.

# పేదవాడు ఆనందంగా ఉండాలంటే మళ్లీ జగన్ సీఎం కావాలి

- డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు
- రాష్ట్రంలో రూ. 4 లక్షల 5వేల కోట్లతో 12 కోట్ల 66 లక్షలమందికి సంక్షేమ లబ్ధి : ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర
- రెండోసారి జగన్‌ను సీఎం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది : మంత్రి అమర్‌నాథ్
- వైయస్సార్ సిపికి మహిళల ఆదరణ వెనుక జగన్ ఆలోచన విధానం ఉంది : మంత్రి ధర్మాన
- అనకాపల్లి నియోజకవర్గంలో మారేడుపూడి నుంచి సామాజిక సాధకార బస్సుయాత్రకు బ్రహ్మరథం



అనకాపల్లి , సూర్య బ్యూరో ప్రతినిధి : ఉత్తరాంధ్ర జిల్లాల్లో వైయస్సార్ సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర విజయయాత్రగా కొనసాగుతోంది. అనకాపల్లి జిల్లాలోని అనకాపల్లి నియోజకవర్గం మారేడువూడి వద్ద ప్రజలు మంగళ హారతులు, హర్షధ్వానాల మధ్య బస్సుయాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా బస్సుయాత్ర ద్వారా చేరుకున్న నేతలు పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం భారీ ర్యాలీగా ఎన్టీఆర్ స్టేడియంకు చేరుకుంది. ఉప ముఖ్య మంత్రులు బూడి ముత్యాల నాయుడు, పీడిక రాజన్నదొర, రెవిన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్, వైయస్సార్ సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ వై వీ సుబ్బారెడ్డి, ఎంపీ సత్యవతి, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. నియోజకవర్గం నలు మూలలు నుంచి భారీగా తరలివచ్చిన జనంతో ఎన్టీఆర్ స్టేడియం కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నేతలంతా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసీలకు ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చి అణగారిన వర్గాలకు జగన్ అధికారం కల్పించారని, దేశంలో ఎక్కడా లేని విధంగా సాధికారతకు ప్రాధాన్యతను ఇచ్చారని గుర్తు చేసారు. అధికారంలో ఉన్నవుడు చంద్రబాబు దోపిడీలు చేసి ప్రజలను మోసం చేసాడని, అందుకే చివరకు జైల్లో చిప్పకూడు తిన్నాడని విమర్శించారు. టీడీపీ వాళ్లు రెండు వేళ్లు చూపిస్తుంటారని, వచ్చే జనవరి నుంచి జగన్ పెన్షన్ రూ. 3 వేలు ఇవ్వనున్న నేపథ్యంలో ఇకపై తెలుగుదేశం నేతలకు మూడు వేళ్లు చూపించాలని పిలువునిచ్చారు. మహిళలకు డ్వాక్రా రుణాల విషయంలో చంద్రబాబు మోసం చేసారని, జగన్ మాత్రం ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే మాఫీ చేయగా, త్వరలోనే మరో విడత మహిళల ఖాతాల్లో జమ చేయనున్నారన్నారు. నాడు- నేడు ద్వారా విలువలతో కూడిన విద్యను అందించడంతో పాటుగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇంగ్లీషు మీడియంలో కూడా పాఠాలు చెప్పిస్తూ, తల్లితండ్రులకు భారం కాకూడదని అమ్మఒడి పథకం ద్వారా నిధులు కూడా వారి వారి ఖాతాల్లో జమ చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో ప్రతీ పేద వాడు ఆనందంగా ఉండాలంటే మళ్లీ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని పిలువునిచ్చారు.

ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో ముఖ్యమంత్రిగా జగన్ పాలనలో, సంక్షేమంలో సమూలమార్పులు తీసుకురాగా, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు ఏమి చేసాడో ప్రజలు ఆలోచన చేసి గుర్తించాలన్నారు. రాష్ట్రంలో రూ. 4 లక్షల 5వేల కోట్లరూపాయలను 12 కోట్ల 66 లక్షల మంది బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం ఖర్చు చేసిన ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనని వెల్లడించారు. కులాలకు,మతాలకు,రాజకీయాలకు అతీతంగా పాలన సాగిస్తూ సంక్షేమ లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారన్నారు. గిరిజనుల కోసం సీఎం జగన్ రూ. 20వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసారన్నారు. అణగారిన వర్గాలకు ఎల్లవేళలా మంచి జరగాలంటే మళ్లీ మళ్లీ జగన్ సీఎం కావాలని రాజన్నదొర పిలువునిచ్చారు.

అవినీతి లేకుండా పారదర్శకంగా అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తూ సామాజిక సంక్షేమం సాగిస్తున్నారని వివరించారు. అనకాపల్లి ఎంపీ సత్యవతి మాట్లాడుతూ ప్రతీ పౌరునికి సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న దేశంలోని ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని గుర్తు చేసారు. కరోనా వంటి విపత్కర సమయంలో దేశంలోని అన్ని రాష్ట్రాలు విలవిలలాడగా, జగన్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ఎటువంటి అడ్డంకులు లేకుండా ప్రజలకు జగన్ ఆరోగ్యసేవలు, సంక్షేమం అందించారన్నారు. ఈరోజు ప్రజలంతా క్షేమంగా ఉన్నారంటే ఆరోజు జగన్ ప్రజల పట్ల చూపిన సంరక్షణ, సంక్షేమమే కారణమని వివరించారు. సామాజిక సాధికారత అంటే ఏంటో తన పాలనలో చేతల్లో చూపిన సీఎం జగన్ అని సత్యవతి వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో వై ఏపీ నీడ్స్ జగన్, వై నాట్ 175 అన్న ముఖ్యమంత్రి లక్ష్యాలను నెరవేర్చాలని పిలువునిచ్చారు.

# హిందీ, తెలుగు భాషలు రెండు కళ్ళు

## డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్



విశాఖపట్నం సూర్య బ్యూరో ప్రతినిధి : హిందీ, మాతృభాష తెలుగు ప్రాశస్త్యాన్ని నలుదిశలా చాటిచెప్పేందుకు తన వంతుగా నిరంతరం కృషి చేస్తానని పార్లమెంట్ మాజీ సభ్యులు, సాహితీవేత్త డాక్టర్. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అన్నారు. గురువారం విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ హిందీ భవన్ లో జర్నలిస్ట్ సంఘ నాయకులు, సీనియర్ పాత్రికేయులు నిమ్మరాజు చలపతి రావు యార్లగడ్డ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

ఈ సందర్భంగా యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ హిందీ, తెలుగు భాషలు తనకు రెండు కళ్ళు లాంటివని, వాటి గొప్పతనాన్ని తెలియజెప్పే సాహితీ ప్రక్రియను కొనసాగిస్తానన్నారు. యార్లగడ్డ ఈ నెల 24న జరగనున్న తన 70 వసంతాల ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆహ్వానపత్రికను చలపతిరావుకు, జర్నలిస్ట్ డి. హరనాథ్ కు అందజేశారు. అనంతరం ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ను సత్కరించారు.

# కాంగ్రెస్, బిజెపి దొందూ దొందే

- కాంగ్రెస్ తెలంగాణ ద్రోహుల పార్టీ
- ఢిల్లీ పార్టీలు మనకొద్దు
- గట్టిగా బుద్ధి చెప్పాలంటూ పిలుపు
- ఎవడైతే 50 లక్షల నగదుతో దొరికిండో, వాడు నాపై పోటీ చేస్తాడట
- చిత్తు చిత్తుగా ఓడించండి
- ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు గర్జన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ , నవంబర్ 9: అధికారం కోసం అర్రులు చేస్తున్న కాంగ్రెస్ , బిజెపి పార్టీలు దొందూ దొందేనని రాష్ట్ర ముఖ్యమంత్రి, బి. ఆర్ .ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు ధ్వజమెత్తారు. ఆ పార్టీలకు ఓటు వేస్తే వృధానే అని స్పష్టం చేశారు. గురువారం కామారెడ్డి లో నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఏర్పాటైన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ రెండు పార్టీల పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇలాంటి దగుల్బాజీ పార్టీలకు అధికారం తప్ప ప్రజలకు మేలు చేసే ఉద్దేశం లేదని ఆరోపించారు. ఆ రెండు ఢిల్లీ పార్టీలని , వాళ్ళతోటి ఒరిగేది ఏముంటుందని వ్యాఖ్యానించారు. మనది అసలు సిసలైన తెలంగాణ పార్టీ అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఓటర్లకు కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. కారు గుర్తుపై ఓటు వేసి తమ పార్టీ అభ్యర్థులను బ్రహ్మాండమైన మెజార్టీతో విజయం సాధించే విధంగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అలివి కాని, పొంతన లేని, ప్రజలను తికమక పెట్టే హామీలు ఇస్తున్నదని మండిపడ్డారు. ఆ పార్టీ కర్ణాటక రాష్ట్రంలో ఏమి వెలగబెట్టిందో అందరికీ తెలిసినదే అని వ్యాఖ్యానించారు. ఓటు వేసే ముందు బిజెపి, కాంగ్రెస్ పార్టీల నిర్వాకాలను పరిశీలించి బి.ఆర్.ఎస్ కు ఓటు వేసి అధికారంలోకి తేవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. బీజేపీ నాయకులేమో మోటార్లకు మీటర్లు పెట్టాలని అంటుంటే,కాంగ్రెస్ నాయకులేమో కరెంటు వద్దు, రైతుబంధు వద్దు అంటున్నారని మండిపడ్డారు. రాహుల్గాంధీకి ఎవుసం, ఎద్దు ఏమైనా తెలుసా? నాగలి పట్టిండా? అని ప్రశ్నించారు. నేను కాపోణ్ని, ఇప్పుడు కూడా వ్యవసాయం చేస్తా కాబట్టి రైతు బాధ తెలుసని అన్నారు. కాంగ్రెస్ , బిజెపి లను బంగాళాఖాతంలో పడేయాలని ముఖ్యమంత్రి పిలువునిచ్చారు.

ధరణి రాకముందు రైతులకు ఎంతమంది భర్తలు ఉండేటోళ్లు. వీఆర్వో ఒక భర్త. గిరిదవారీ ఒక భర్త. తాసీల్దార్, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్, కలెక్టర్, ఆయనమీద రెవెన్యూ సెక్రటరీ.. సీసీఎల్ఏ, రెవెన్యూ మంత్రి ఉండేటోళ్లు. ఇండ్ల ఎవరికి కోపం వచ్చినా.. కైలాసం ఆటల పెద్దపాము మింగినట్టే. భూమికి గోవిందా. ఎల్లయ్య భూమి వుల్లయ్యకు రాసి, వుల్లయ్యది మల్లయ్యకు రాసి.. జుట్లు ముడేసి.. వాళ్లకు తాకట్లు పెట్టి. ఆఫీసుల చుట్టు తింపి. వేలు, లక్షలు గుంజిండ్రు. వాళ్లను నాశనం పట్టిచ్చిండ్రు. అని సీఎం కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ధరణి పోర్టల్ తెచ్చినమని స్పష్టం చేశారు. ధరణి ద్వారా భూ యాజమాన్యం మార్చేందుకు తన దగ్గర ఉన్న అధికారాన్ని ప్రభుత్వం రైతులకే అప్పగించిందని వివరించారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వమని , స్వయంగా రైతును కావడంతో పాజిటివ్ నిర్ణయాలు తీసుకుంటున్నామని, ఫలితంగా ఇప్పుడు అన్నదాత సుఖ సంతోషాలతో ఉన్నారని ముఖ్యమంత్రి చెప్పారు. మీరు బొటనవేలు పెడితేనే భూ యాజమాన్యం మారుతుంది తప్ప, దాన్ని మార్చే అధికారం రాష్ట్ర ముఖ్యమంత్రికి కూడా లేదని స్పష్టం చేశారు. అలాంటి ధరణిని తీసేస్తే రైతుబంధు ఎట్ల వస్తది? రైతుబీమా ఎట్ల వస్తది? వడ్లు కొన్న పైసలు ఎట్ల వస్తయని సీఎం ప్రశ్నించారు. ధరణి తీసేస్తే పాత గిరిద్వారీలు,వీఆర్వోలు వస్తరు,అప్పుడు మల్ల ఆఫీసుల చుట్టుతిరిగే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తామని అనేటోళ్లను బంగాళాఖాతంలో వేయాలని ప్రజలకు సూచించారు. ఓటేసే ముందు పార్టీల చరిత్ర చూడాలని, వారి ఘనకార్యాలను ఆకలింపు చేసుకోవాలని, ఓటు హక్కు ద్వారా వారికి బుద్ధి చెప్పాలని, ఎన్నికల సమయంలో పనికిరాని వాగ్దానాలను ఇచ్చే కాంగ్రెస్ ,బిజెపి ల భరతం పట్టాలని పిలువునిచ్చారు. తెలంగాణ ఉద్యమం అప్పుడు గిట్లనే నన్ను అర్రతిప్పులు పెట్టింరు.. కాలికి పెడితే మెడకు.. మెడకు పెడితే కాలికి. ఎడ్డం అంటే తెడ్డం అని, అవునంటే కాదని,ఎన్ని రకాల గోసలు పెట్టాలో అన్ని పెట్టింరు. చివరకు నాకు తిక్కరేగి కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ శవయాత్రనా? తెలంగాణ జైత్రయాత్రనా అని బయల్దేరినట్టు ఆయన వివరించారు.ఎక్కడికక్కడ మీరు నరసింహులై లేస్తే,ఊర్లన్ని ఉద్యమాలైతే, సకల జనుల సమ్మె జరిగితే అప్పుడు దిగొచ్చి



తెలంగాణ ప్రకటన చేసింరు,వెంటనే ఇచ్చింరా అంటే మల్ల ఏడాదిన్నర ఎగవెట్టింరు, సకల జనుల సమ్మె అని యావన్మంది ఉద్యోగులు, ప్రజలు, రైతులు మొత్తం రోడ్ల మీదకు వచ్చి కొట్లాడితే,చివరకు తెలంగాణల నూకలు వుట్టకుండా అయితయని అప్పుడు ముందుకొచ్చింరు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ పరిస్థితి, ఆ తర్వాత వచ్చిన తెలంగాణను కూడా బతకనీయొద్దు,దీన్ని ముందల పడనీయద్దు,రాజకీయ అస్థిరత తేవాలని ఎమ్మెల్యేలను కొనే ప్రయత్నం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎవడైతే కొనడానికి వచ్చి 50 లక్షల నగదుతో పట్టుబడ్డడో,ఇప్పుడు ఆ మహాత్ముడే కామారెడ్డిల నామీద పోటికొస్తడంట. ఎవరికి ఏం బుద్ధి చెప్పాల్నో మీరే నిర్ణయం చేయాలని
ప్రజలను కోరారు.

ఓటు వేసే ముందు బిజెపి, కాంగ్రెస్ పార్టీల నిర్వాకాలను పరిశీలించి బి.ఆర్.ఎస్ కు ఓటు వేసి అధికారంలోకి తేవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.
బీజేపీ నాయకులేమో మోటార్లకు మీటర్లు పెట్టాలని అంటుంటే,కాంగ్రెస్ నాయకులేమో కరెంటు వద్దు, రైతుబంధు వద్దు అంటున్నారని మండిపడ్డారు. రాహుల్గాంధీకి ఎవుసం, ఎద్దు ఏమైనా తెలుసా? నాగలి పట్టిండా? అని ప్రశ్నించారు. నేను కాపోణ్ని, ఇప్పుడు కూడా వ్యవసాయం చేస్తా కాబట్టి రైతు బాధ తెలుసని అన్నారు. కాంగ్రెస్ , బిజెపి లను బంగాళాఖాతంలో పడేయాలని ముఖ్యమంత్రి పిలువునిచ్చారు. ధరణి రాకముందు రైతులకు ఎంతమంది భర్తలు ఉండేటోళ్లు. వీఆర్వో ఒక భర్త. గిరిదవారీ ఒక భర్త. తాసీల్దార్, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్, కలెక్టర్, ఆయనమీద రెవెన్యూ సెక్రటరీ.. సీసీఎల్ఏ, రెవెన్యూ మంత్రి ఉండేటోళ్లు. ఇండ్ల ఎవరికి కోపం వచ్చినా.. కైలాసం ఆటల పెద్దపాము మింగినట్టే. భూమికి గోవిందా. ఎల్లయ్య భూమి వుల్లయ్యకు రాసి, వుల్లయ్యది మల్లయ్యకు రాసి.. జుట్లు ముడేసి.. వాళ్లకు తాకట్లు పెట్టి. ఆఫీసుల చుట్టు తింపి. వేలు, లక్షలు గుంజింరు. వాళ్లను నాశనం పట్టిచ్చింరు. అని సీఎం కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ధరణి పోర్టల్ తెచ్చినమని స్పష్టం చేశారు. ధరణి ద్వారా భూ యాజమాన్యం మార్చేందుకు తన దగ్గర ఉన్న అధికారాన్ని ప్రభుత్వం రైతులకే అప్పగించిందని వివరించారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వమని , స్వయంగా రైతును కావడంతో పాజిటివ్ నిర్ణయాలు తీసుకుంటున్నామని, ఫలితంగా ఇప్పుడు అన్నదాత సుఖ సంతోషాలతో ఉన్నారని ముఖ్యమంత్రి చెప్పారు.మీరు బొటనవేలు పెడితేనే భూ యాజమాన్యం మారుతుంది తప్ప, దాన్ని మార్చే అధికారం రాష్ట్ర ముఖ్యమంత్రికి కూడా లేదని స్పష్టం చేశారు. అలాంటి ధరణిని తీసేస్తే రైతుబంధు ఎట్ల వస్తది? రైతుబీమా ఎట్ల వస్తది? వడ్లు కొన్న పైసలు ఎట్ల వస్తయని సీఎం ప్రశ్నించారు. ధరణి తీసేస్తే పాత గిరిద్వారీలు,వీఆర్వోలు వస్తరు,అప్పుడు మల్ల ఆఫీసుల చుట్టుతిరిగే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తామని అనేటోళ్లను బంగాళాఖాతంలో వేయాలని ప్రజలకు సూచించారు. ఓటేసే ముందు పార్టీల

చరిత్ర చూడాలని, వారి ఘనకార్యాలను ఆకలింపు చేసుకోవాలని, ఓటు హక్కు ద్వారా వారికి బుద్ధి చెప్పాలని, ఎన్నికల సమయంలో పనికిరాని వాగ్దానాలను ఇచ్చే కాంగ్రెస్ ,బిజెపి ల భరతం పట్టాలని పిలువునిచ్చారు. తెలంగాణ ఉద్యమం అప్పుడు గిట్లనే నన్ను అర్రతిప్పులు పెట్టింరు.. కాలికి పెడితే మెడకు.. మెడకు పెడితే కాలికి. ఎడ్డం అంటే తెడ్డం అని, అవునంటే కాదని,ఎన్ని రకాల గోసలు పెట్టాలో అన్ని పెట్టింరు. చివరకు నాకు తిక్కరేగి కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ శవయాత్రనా? తెలంగాణ జైత్రయాత్రనా అని బయల్దేరినట్టు ఆయన వివరించారు.ఎక్కడికక్కడ మీరు నరసింహులై లేస్తే,ఊర్లన్ని ఉద్యమాలైతే, సకల జనుల సమ్మె జరిగితే అప్పుడు దిగొచ్చి తెలంగాణ ప్రకటన చేసింరు,వెంటనే ఇచ్చింరా అంటే మల్ల ఏడాదిన్నర ఎగవెట్టింరు, సకల జనుల సమ్మె అని యావన్మంది ఉద్యోగులు, ప్రజలు, రైతులు మొత్తం రోడ్ల మీదకు వచ్చి కొట్లాడితే,చివరకు తెలంగాణల నూకలు వుట్టకుండా అయితయని అప్పుడు ముందుకొచ్చింరు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ పరిస్థితి, ఆ తర్వాత వచ్చిన తెలంగాణను కూడా బతకనీయొద్దు,దీన్ని ముందల పడనీయద్దు,రాజకీయ అస్థిరత తేవాలని ఎమ్మెల్యేలను కొనే ప్రయత్నం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎవడైతే కొనడానికి వచ్చి 50 లక్షల నగదుతో పట్టుబడ్డడో,ఇప్పుడు ఆ మహాత్ముడే కామారెడ్డిల నామీద పోటికొస్తడంట. ఎవరికి ఏం బుద్ధి చెప్పాల్నో మీరే నిర్ణయం చేయాలని ప్రజలను కోరారు.

# చియాన్ విక్రమ్ ధృవ నక్షత్రం ట్రైలర్



వర్సెటైల్ యాక్టర్ చియాన్ విక్రమ్ నటిస్తున్న పాన్ ఇండియా మూవీ ధృవ నక్షత్రం. రితూ వర్మ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమాను టాలెంటెడ్ డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఓంద్రగ ఎంటర్‌టైన్‌మెంట్, ఒరు వూరిలియోరు ఫిల్మ్ బ్యానర్స్ పై నిర్మిస్తూ.. రూపొందిస్తున్నారు. రెండు భాగాలుగా తెరపైకి రానున్న ఈ సినిమా ఫస్ట్ పార్ట్ ధృవ నక్షత్రం, ఛాప్టర్ 1 యుద్ధకాండం ఈ నెల 24న థియేటర్స్ లో గ్రాండ్ గా విడుదలయ్యేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమా ట్రైలర్ ను ఇవాళ రిలీజ్ చేశారు. ధృవ నక్షత్రం, ఛాప్టర్ 1 యుద్ధ కాండం ట్రైలర్ ఎలా ఉందో చూస్తే...ముంబై పై టెర్రరిస్ట్ దాడి జరిగినప్పుడు అప్పటి ఎన్ఎస్ జీ టీమ్ లో ఉన్న ఓ సీనియర్ ఆఫీసర్ తమ వృత్తిలోని సవాళ్లను గురించి మరో వ్యక్తికి చెబుతుంటాడు. చట్టంలోని రూల్స్ రెగ్యులేషన్స్ ఉగ్రవాదులను ఎదుర్కోవడంలో తమకు అడ్డుగా మారుతున్నాయని, అందుకే చట్టంతో పనిలేని బేస్ మెంట్ అనే ఓ కోవర్ట్ టీమ్ ను తయారు చేసినట్లు ఆ సీనియర్ ఆఫీసర్ వెల్లడిస్తాడు. క్రికెట్ టీమ్ లా 11 మంది ఉండే బేస్ మెంట్ కోవర్ట్ టీమ్ లోకి స్పెషలిస్ట్ ఆఫీసర్ గా వస్తాడు జాన్. ఈ కోవర్ట్ టీమ్ తరువున టెర్రరిస్టులతో జాన్ చేసే పోరాటాన్ని ట్రైలర్ లో ఆసక్తికరంగా చూపించారు. గ్రాండ్ మేకింగ్ వ్యాల్యూస్, హై ఎండ్ యాక్షన్ సీక్వెన్సులు ఆకట్టుకున్నాయి. జాన్ క్యారెక్టర్ లో చియాన్ విక్రమ్ కూల్ అండ్ స్టైలిష్ గా కనిపించారు. ఈ సినిమాలో డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఓ కీ రోల్ లో నటించారు.

# కన్నప్పలో పెదరాయుడు



ప్రస్తుతం మన దేశంలో తెరకెక్కుతున్న చిత్రాలన్నింటిలోకెల్లా కన్నప్ప చిత్రానికి ప్రత్యేక స్థానం ఉంది. డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్గా తెరకెక్కుతున్న కన్నప్ప మీద జాతీయ స్థాయిలో అంచనాలున్నాయి. ప్రభాస్, మోహన్ లాల్, శివ రాజ్ కుమార్ వంటి వారు కన్నప్ప ప్రాజెక్ట్‌కి రావడంతో ఈ మూవీ స్థాయి పెరిగింది. ఇప్పుడు ఈ భారీ తారాగణంలోకి విలక్షణ నటుడు శరత్ కుమార్, కలెక్షన్ కింగ్ డా.మోహన్ బాబు కూడా వచ్చారు. దక్షిణాదిలో శరత్ కుమార్కు హీరోగా, నటుడిగా ఉన్న క్రేజ్ అందరికీ తెలిసిందే. హీరోగా, ప్రముఖ పాత్రల్లో ఎంతో విలక్షణంగా నటించి ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న శరత్ కుమార్ ఇప్పుడు కన్నప్ప చిత్రంలో నటించేందుకు సిద్ధమయ్యారు. కొన్ని దశాబ్దాలుగా ప్రేక్షకులను తన నటనతో మెప్పిస్తూ వస్తున్న శరత్ కుమార్ ఈ సారి అందరినీ ఆశ్చర్యపర్చబోతున్నారు. బన్నీ, భరత్ అనే నేను, జయ జానకీ నాయకా, భగవంత్ కేసరి వంటి సినిమాల్లో అద్భుతమైన పాత్రలు పోషించారు. ఇక మోహన్ బాబు తన అద్భుతమైన నటనతో తెలుగు ప్రేక్షకులపై చెరగని ముద్ర వేశారు. ఈ ఇద్దరూ కన్నప్ప సెట్స్ మీదకు రావడంతో సినిమాపై మరింతగా అంచనాలు పెరిగాయి.

# హృతిక్ శౌర్య అశ్వధామ ఫస్ట్‌లుక్



హృతిక్ శౌర్య, వరలక్ష్మి శరతకుమార్ కీలక పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'అశ్వధామ. 'హతః అక్షర అనేది ఉపశీర్షిక. చంద్ర శేఖర్ ఆజాద్ పాటిబండ్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఫ్లిక్నైన్ స్టూడియో సంస్థ నిర్మిస్తోంది. హీరో పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ చిత్రం బృందం ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేసింది. హృతిక్ శౌర్య 'ఓటు చిత్రంతో హీరోగా కెరీర్ ప్రారంభించారు. అందులో సాఫ్ట్ కుర్రాడిగా కనిపించిన ఆయన ఈ చిత్రంలో ప్రాపర్ కమర్షియల్ హీరోగా కనిపించనున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ రూరల్ బ్యాక్‌డ్రాప్‌ల్లో సాగే లవ్, క్రైమ్ థ్రిల్లర్ ఇది. పక్కా కమర్షియల్ అంశాలతో తెరకెక్కుతోంది. వరలక్ష్మి శరతకుమార్ పాత్ర గత చిత్రాలకు భిన్నంగా కొత్తగా ఉంటుంది. నెగటివ్ షేడున్న పాత్రలో ఒక సర్‌ప్రైజ్ ఆర్టిస్ట్ కనిపిస్తారు. హీరోకి మంచి చిత్రం అవుతుంది. కమర్షియల్ హీరోగా ఎలివేట్ అవుతాడు అని అన్నారు.

# మైనేమ్ ఈజ్ శృతి కమర్షియల్ ఎలిమెంట్స్‌తో సోషల్ ఇష్యూ



మైనేమ్ ఈజ్ శృతి. వైష్ణవి ఆర్ట్స్ పతాకంపై బురుగు రమ్య ప్రభాకర్ నిర్మిస్తున్నారు. నవంబర్ 17న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా దర్శకుడు ఓంకార్ శ్రీనివాస్ ఈ సినిమా గురించి చెప్పిన విశేషాలు.. పలు చిత్రాలకు రైటర్గా వర్క్ చేసిన నేను.. ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నాను. కమర్షియల్ ఎలిమెంట్స్ తో ఒక సోషల్ ఇష్యూ ని ప్రేక్షకులకు తెలియజేసే ప్రయత్నమే మై నేమ్ ఇస్ శృతి చిత్రం ఉద్దేశం. కంప్లీట్ స్క్రీన్ ప్లే బేస్డ్ సినిమా ఇది. ప్రతి ఒక్కరి జీవితం ఆడవాళ్ళతో ముడిపడి ఉంటుంది. అలాంటి ఆడవారికి సమాజంలో జరుగుతున్న పరిస్థితు లను కళ్ళకు కట్టినట్టు చూపించాం. ఆర్గాన్ మాఫియా బ్యాక్ డ్రాప్ లో ఈ చిత్రాన్ని రూపొందించాం. ఓ అమ్మాయి విషయంలో రియల్‌గా చూసిన ఘటనను స్ఫూ ర్తిగా తీసుకొని కథను రాశాను. మెడికల్ మాఫియా, కిడ్నీ మాఫియా లాంటివి చూసుంటాం కానీ ఇందులో స్కిన్ కు సంబంధించిన అంశాన్ని తీసుకున్నాం. దీని కోసం నాలుగు సంవత్సరాలు చాలా రీసెర్చ్ చేశా. బ్లడ్ బ్యాంకు లు ఎలా ఉన్నాయో స్కిన్ కి సంబంధించిన బెంగుళూరు కూడా దేశంలో ఉన్నాయి. అందులో నేపాల్ లో చాలా పెద్దది. స్కిన్ మాఫియా ట్రాప్ లో పడకుండా తనను తాను కాపాడుకునే పాత్రలో హన్సిక కనిపిస్తారు. హన్సిక వాళ్ళ అమ్మ రియల్ గా స్కిన్ డాక్టర్ కావడంతో హన్సిక ఈ స్టోరీ కి బాగా కనెక్ట్ అయ్యారు. హన్సిక స్కిన్ టోన్ కూడా ఈ సినిమాకి ప్లస్ అయింది. విలేజ్ నుంచి తన డ్రీమ్ ని నెరవేర్చుకోవడానికి సిటీకి వచ్చే అమ్మాయిగా ఆమె కనిపిస్తుంది. హ్యాపీగా గడుస్తున్న జీవితంలోకి అనుకొని సంఘటన జరుగుతుంది ఆ ఘటనకు హన్సిక ఎలా రియాక్ట్ అయ్యారు అనేది సినిమాలో చూడాల్సిందే. ఆడవాళ్లు మగవారి కంటే స్ట్రాంగ్ గా ఉంటారనేది ఈ సినిమా సారాంశం. పెప్పర్ స్ప్రే లు లేకపోయినా తలలో ఉండే సేఫ్టీ పిన్ తో కూడా హ్యాండిల్ చేయగలరని ఇందులో చూపించాం. సినిమా చివరి వరకు ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. చాలా ఎంగేజింగ్ గా ఉంటుంది. స్కిన్ డోనర్స్ కూడా ఉంటారని మనం ఎక్కడ విని ఉండం. కానీ ఇందులో చూపించాం. ఇది చాలా పెద్ద సబ్జెక్ట్ కానీ సీక్వెల్ ఏమీ ప్లాన్ చేయలేదు. రిజల్ట్ ను బట్టి చూస్తాం. అలాగే స్క్రిప్ట్ తో పాటు నన్ను అర్థం చేసుకున్న టెక్నీషియన్స్ దొరకడం నా అదృష్టం.

# మంగళవారం ప్రీ రిలీజ్‌కు ఐకన్ స్టార్ అతిథి



ఆర్ఎక్స్ 100', 'మహాసముద్రం' చిత్రాల తర్వాత అజయ్ భూపతి దర్శకత్వం వహించిన సినిమా 'మంగళవారం'. పాయల్ రాజ్‌పుత్, 'రంగం' ఫేమ్ అజ్మల్ అమీర్ జంటగా నటించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, రవీంద్ర విజయ్, అజయ్ ఘోష్, శ్రీ తేజ్, శ్రవణ్ రెడ్డి ఇతర ప్రధాన తారాగణం. ఈ చిత్రానికి అజయ్ భూపతి ఎ క్రియేటివ్ వర్క్స్ నిర్మాణ భాగస్వామి. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతి రెడ్డి గునుపాటి, సురేష్ వర్మ. ఎంతో కలిసి చిత్రాన్ని నిర్మిస్తోంది. నవంబర్ 17న ప్రపంచవ్యాప్తంగా తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో 'మంగళవారం' సినిమా విడుదల కానుంది. ఈ నెల 11న... శనివారం హైదరాబాద్ జె.ఆర్.సి. కన్వెషన్ సెంటర్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. ఆ ఫంక్షన్కు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా రానున్నారు. అల్లు ఆర్మీ, అభిమానుల సమక్షంలో ఈ వేడుక జరగనుంది. మంగళవారం ట్రైలర్ ఇప్పటికే విడుదలైంది. సినిమాలో మూడు పాటలను కూడా విడుదల చేశారు. వాటికి మంచి స్పందన లభిస్తోంది.

# సప్త సాగరాలు దాటి సైడ్ బి ప్రేక్షకులను మరింత మెప్పిస్తుంది



ఈ ఏడాది సెప్టెంబర్ లో విడుదలైన 'సప్త సాగరాలు దాటి సైడ్ ఎ' విశేష ఆదరణ పొందింది. దీంతో 'సప్త సాగరాలు దాటి సైడ్ బి' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కన్నడలో రూపొందిన ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టి.జి. విశ్వ ప్రసాద్, వివేక్ కూచిభొట్ల తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. హేమంత్ రావు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రక్షిత్ శెట్టి, రుక్మిణీ వసంత్ మరియు చైత్ర జె. ఆచార్ ప్రధాన పాత్రలలో నటించారు. ఈ సినిమా నవంబర్ 17న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్ర బృందం ప్రెస్ మీట్ నిర్వహించి చిత్ర విశేషాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర బృందంతో పాటు తెలుగు సినీ పరిశ్రమకు చెందిన దర్శకులు కేవీ అనుదీప్, శ్రీనివాస్ అవసరాల పాల్గొన్నారు. చిత్ర కథానాయకుడు రక్షిత్ శెట్టి మాట్లాడుతూ, నా సినిమాల నేను ఇక్కడికి రావడం ఇది నాలుగోసారి. గతంలో 'అతడే శ్రీమన్నారాయణ', '777 చార్లీ', 'సప్త సాగరాలు దాటి సైడ్ ఎ' చిత్రాల కోసం వచ్చాను. ఇప్పుడు సైడ్ బి కోసం వచ్చాను. తెలుగు ప్రేక్షకులు ఎంతో ప్రేమ చూపిస్తున్నారు. మీడియా కూడా ఎంతో సపోర్ట్ గా ఉంది. తెలుగులో ఇంత ఘనంగా విడుదల చేస్తున్న పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి, వివేక్ గారికి కృతజ్ఞతలు అన్నారు.

# అథర్వ నుంచి చాంగు చాంగురే పాట



కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం అథర్వ. ఈ సినిమాకు మహేష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. పెగ్గో ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై సుభాష్ నూతలపాటి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన టీజర్, సాంగ్స్, పోస్టర్స్ ఆడియన్సును ఆకట్టుకోవడంతో మూవీపై బజ్ క్రియేట్ అయింది. ప్రొడక్షన్స్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రం రిలీజ్కు సిద్ధమైంది. డిసెంబర్ 1న గ్రాండ్గా ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నట్లు మూవీ టీమ్ ప్రకటించింది. తెలుగుతోపాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించింది. ఈ మూవీకి సంబంధించిన 'చాంగు చాంగురే' పాటను టాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రీలీల విడుదల చేశారు. శ్రీ చరణ్ పాకాల బాణీ.. కాసర్లశ్యామ్ సాహిత్యం.. యామినీ ఘంటసాల గాత్రం.. భాను మాస్టర్ కొరియోగ్రఫీ పాటకు అందాన్ని తీసుకొచ్చాయి. చూడటానికి, వినడానికి ఈ పాట ఎంతో ఆహ్లాదకరంగా ఉంది.

# పిండం పాట విడుదల



ప్రముఖ హీరో శ్రీకాంత్ శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటిస్తున్న చిత్రం పిండం. 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనేది ఉప శీర్షిక. ఈ సినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్పై యశ్వంత్ దగ్గుమాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది. ఇటీవల విడుదలైన 'పిండం' ఫస్ట్ లుక్ కి, టీజర్ కి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. ఇప్పుడు ఈ చిత్రం నుండి 'జీవ పిండం' అనే పాటను విడుదల చేశారు మేకర్స్. నవంబర్ 9వ తేదీన ఉదయం 11 గంటలకు ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి చేతుల మీదుగా జీవ పిండం గీతం విడుదలైంది. పాటను ఆవిష్కరించిన అనంతరం ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ, పిండం చిత్ర టీజర్ చూశాను, అద్భుతంగా ఉంది. ది స్కేరియస్ట్ ఫిల్మ్ అనే క్యాప్షన్ కి తగ్గట్టుగానే ఉంది. మంచి ఆర్టిస్ట్ లు, మంచి టెక్నీషియన్స్ కలిసి పని చేసిన చిత్రమిది. శ్రీరామ్ గారు చాలారోజుల తర్వాత మళ్ళీ కథానాయకుడిగా చేస్తున్నారు. శ్రీరామ్ గారు, అవసరాల శ్రీనివాస్ గారు, ఖుషి మరియు మిగతా ఆర్టిస్ట్ లు అందరూ చాలా బాగా చేశారు. ఈ చిత్రంలోని జీవ పిండం సాంగ్ లాంచ్ చేయడం సంతోషంగా ఉంది. సాంగ్ కూడా చాలా బాగుంది. పాటలోనే కథ ప్రయాణం ఎలా ఉండబోతుందో చెప్పారు. ఎంతో ఆసక్తికరంగా అనిపించింది. ఈ సినిమాని చూసి మీరు ఆదరించాలని కోరుకుంటున్నాను. చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలుపుతున్నాను. అన్నారు.

# జపాన్ యూనిక్ క్యారెక్టర్ బేస్డ్ మూవీ



హీరో కార్తి తన 25వ చిత్రం జపాన్ తో ప్రేక్షకులని అలరించేందుకు సిద్ధంగా వున్నారు. జోకర్ ఫేమ్ రాజు మురుగన్ దర్శకత్వం వహించిన ఈ పాన్ ఇండియా హీస్ట్ థ్రిల్లర్‌ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మించారు. అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర టీజర్, ట్రైలర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తోంది. జపాన్ 'దీపావళి' కానుకగా నవంబర్ 10న గ్రాండ్ గా థియేటర్స్‌లో విడుదలవుతుంది. ఈ సందర్భంగా దర్శకుడు రాజు మురుగన్ విలేకరుల సమావేశంలో జపాన్ చిత్ర విశేషాలని పంచుకున్నారు. నేను సినిమాల్లోకి రావడానికి చార్లీ చాప్లిన్ గొప్ప స్ఫూర్తి. నేను జర్నలిస్ట్ గా రచయితగా సోషల్ వర్కర్ గా పని చేశాను. చార్లీ చాప్లిన్ సినిమాలు చూసిన తరువాత ఒక మూకీ చిత్రం ఇన్ని ఆలోచనలు, భావోద్వేగాలను రేకెత్తించినవుడు.. ఇప్పుడున్న సాంకేతికతను వాడుకొని సినిమా ద్వారా ప్రజలకు ఇంకా అద్భుతంగా కనెక్ట్ కావచ్చనిపించింది. ఆ స్ఫూర్తితోనే సినీ పరిశ్రమలోకి వచ్చాను. అవార్డులు కోసం చిత్రాలు తీయాలనే ఆలోచన వుండదు. ప్రేక్షకులు ఇచ్చే గుర్తింపే ముఖ్యం. అవార్డులని అదనవు బోనస్‌గా భావిస్తాను. ప్రేక్షకుల ప్రేమ, అభిమానం, ఆప్యాయత నాకు చాలా ముఖ్యం. ప్రేక్షకుల ప్రేమ, అభిమానంతో 'జోకర్' చిత్రానికి అవార్డ్ తీసుకోవడం గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. కార్తి గారు సినిమా మేకింగ్ సమయంలో సలహాలు, కొన్ని ఆలోచనలు పంచుకున్నారు. కార్తి గారితో పని చేయడం వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్.

# మంచి చిత్రాన్ని చూశామనే ఫీలింగ్‌తో బయటకు వస్తారు



దినేష్ తేజ్, హెబ్బా పటేల్, పాయల్ రాధాకృష్ణలు హీరో హీరోయిన్లుగా రాబోతున్న ఓ మంచి ఫీల్ గుడ్ మూవీ అలా నిన్ను చేరి. ఈ మూవీని విజన్ మూవీ మేకర్స్ బ్యానర్పై కొమ్మాల పాటి శ్రీధర్ సమర్పిస్తున్నారు. అన్ని రకాల అంశాలను జోడించి ఈ మూవీని మారేష్ శివన్ తెరకెక్కించగా కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మించారు. ఆస్కార్ గ్రహీత చంద్రబోస్ పాటలు రాయగా.. సుభాష్ ఆనంద్ సంగీతాన్ని అందించారు. చిత్రం నవంబర్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ క్రమంలో హీరో దినేష్ తేజ్ మీడి యాతో ముచ్చటించారు. అలా నిన్ను చేరి అంటూ కొత్తగా ప్రయత్నించాను. కమర్షియల్ రోల్స్ పోషించాను. అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను. ప్రతీ ఒక్క మిడిల్ క్లాస్ అబ్బాయికి ఎదురయ్యే సంఘర్షణే ఇందులో ఉంటుంది. ప్రేమ ముఖ్యమా? లక్ష్యం ముఖ్యమా? అన్నది చూపిస్తాం. ఆ పాయింటే నాకు ఈ సినిమా చేయడానికి స్ఫూర్తిని ఇచ్చింది. కరోనా టైంలో వచ్చిన ప్లే బ్యాక్ వల్ల మంచి పేరు వచ్చింది. మంచి రివ్యూలు వచ్చాయి. నాకు మంచి ప్రశంసలు దక్కాయి. ఆ తరువాత ఓ చిత్రం థియేటర్లోకి వచ్చింది కానీ అంతగా మెప్పించలేకపోయింది. ఇప్పుడు ఈ చిత్రంతో ఎలాంటి ప్రశంసలు వస్తాయో చూడాలి. ఇండస్ట్రీలో అందరికీ కష్టాలుంటాయి.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.